PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 357 | విజయవాడ, సోమవారం 29 జులై 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 29 July 2024 | Rs

మార్చికల్లా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

3

వేరుశనగ విత్తనాల్లో చేతివాటం

రైతుల నుంచి వసూలు చేసిన నాన్-సబ్సిడీ సొమ్ము పక్కదారి

- ఎరువుల అమ్మకాల అమౌంట్ కూడా...
- రికవరీ కోసం పాట్లు
- పోలీస్ కేసులు, సస్పెన్షన్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఈ ఖరీఫ్‌లో ప్రభుత్వం వేరుశనగ రైతులకు రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలకు సంబంధించి రైతుల నుంచి వసూలు చేసిన నాన్-సబ్సిడీ సొమ్ము రూ.కోట్లల్లో పక్కదారి పట్టినట్లు సమాచారం. వేరుశనగ పండించే రాయలసీమ జిల్లాల్లో నాన్-సబ్సిడీ అమౌంట్‌ను కొంత మంది సిబ్బంది తమ స్వంతానికి వాడుకున్నట్లు గుర్తించారు. డబ్బు వాడుకున్న వారి నుంచి రికవరీ కోసం వ్యవసాయశాఖ నానా పాట్లూ పడుతోంది. కొన్ని చోట్ల అయితే అధికారులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి కేసులు కూడా పెట్టినట్లు తెలుస్తోంది. సబ్సిడీ విత్తనాల పంపిణీపై ఎపి సీడ్స్, వ్యవసాయశాఖ పర్యవేక్షణ సరిగ్గా లేనందున పెద్ద మొత్తంలో సొమ్ము కొందరి జేబుల్లోకి వెళ్లినట్లు ఆరోపణలొస్తున్నాయి. ఇదిలా ఉండగా రైతు సేవా కేంద్రాల (ఆర్‌బికె)లో ఎరువుల అమ్మకాల సొమ్ము సైతం ఇలాగే సిబ్బంది కాజేశారని కనుగొన్నారు. ఎరువుల అమ్మకాలకు సంబంధించి నోడల్ ఏజెన్సీగా ఉన్న ఎపి మార్క్‌ఫెడ్, వ్యవసాయశాఖ పెద్దగా పట్టించుకోలేదు. తీరా ఎరువులు అమ్మిన పూర్తి పైకం పైకి రాకపోయేసరికి నష్ట నివారణా చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు.

ఇదీ సంగతి

ఖరీఫ్‌లో వేరుశనగ రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసింది. మేలోనే పంపిణీ ప్రారంభమైంది. ప్రస్తు తం అమ్మిన విత్తనాలకు సంబంధించి లెక్కలు తీసే పనిలో అధికారులు ఉన్నారు. రేపో మాపో గణన ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. రైతులకు డి-కృషి యాప్‌లో ముందస్తుగా రైతుల పేర్లు నమోదు చేసుకొని విత్తనాలిచ్చారు. అక్కడక్కడ ఆఫ్‌లైన్‌లో కూడా విత్తనాలిచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన సేల్ ప్రైస్‌లో సబ్సిడీ భాగం (40 శాతం) తీసేసి మిగతా నాన్- సబ్సిడీ అమౌంట్‌ను (60 శాతం) రైతు సేవా కేంద్రాల సిబ్బంది లబ్ధిదారుల నుంచి వసూలు చేశారు. విత్తనాల పంపిణీ జరిగిపోయింది. ఇప్పటికీ రైతుల నుంచి వసూలు చేసిన నాన్-సబ్సిడీ సొమ్ము ఎపి సీడ్స్‌కు చేరలేదు. స్వంత అవసరాలకు సిబ్బంది వాడుకున్నారు. సిబ్బంది స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయాలని ఎడిలు, ఎఓలను పై అధికారులు ఆదేశించారు. దాంతో అధికారులు కింది స్థాయి సిబ్బంది వెంట పడుతున్నారు. రికవరీ చేయాలని నిలదీస్తున్నారు. ఎదురు తిరిగిన, పరారీలో ఉన్న వారిపై పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. నాన్ సబ్సిడీ అమౌంట్ వాడుకున్న ఒక వివిఎపై సంబంధిత జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు కూడా వేశారు. దాంతో వ్యవసాయశాఖ, ఎపి సీడ్స్‌లో కలకలం బయలుదేరింది.

బిజినెస్ మాత్రమే చూశారు

సబ్సిడీ సీడ్ పంపిణీపై వ్యవసాయశాఖ, ఎపి సీడ్స్‌లో పై నుంచి సరైన పర్యవేక్షణ లేకనే సొమ్ము అన్యాక్రాంతమైందని కొందరు చెబుతుండగా, ఈ వ్యవహారంలో ఉన్నత స్థాయి అధికారుల పాత్ర కూడా ఉండి తీరుతుందని, లేకపోతే కింది స్థాయి సిబ్బంది అంత పెద్ద మొత్తంలో సొమ్ము దారి మళ్లించడం సాధ్యం కాదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కొన్నేళ్లుగా ఎరువుల అమ్మకాల విషయం లోనూ ఇటువంటి ఉదంతాలే జరిగాయంటున్నారు. ఉన్నతాధికారులు కేవలం వ్యాపారం ఎంత జరిగింది, బిజినెస్‌ను ఎలా పెంచాలనే దానిపై తప్ప అమ్మకం జరగ్గా రావాల్సిన సొమ్ము వస్తోందా లేదా అనే దానిపై శ్రద్ధ పెట్టట్లేదన్న విమర్శలూ ఉన్నాయి.

పథకాల పేర్ల మార్పు

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యారంగంలో విశేష సేవలందించిన భరతమాత ముద్దుబిడ్డల పేర్లను ఆయా పథకాలకు నామకరణం చేసి సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో నూతన పథకాల పేర్లను ప్రకటిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఐదేళ్లపాటు గత ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని సిఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దాలన్నది తమ సంకల్పమని తెలిపారు. ఇందులో భాగంగా తొలుత గత ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి పేరుతో ఏర్పాటు చేసిన పథకాల పేర్లకు స్వస్తి చెబుతున్నామని పేర్కొన్నారు.

పాత పథకం పేరు	కొత్త పథకం పేరు
జగనన్న అమ్మఒడి	తల్లికి వందనం
జగనన్న విద్యాకానుక	సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర
జగనన్న గోరుముద్ద	డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం
మనబడి నాడు-నేడు	మనబడి -మన భవిష్యత్తు
స్వేచ్ఛ	బాలికా రక్ష
జగనన్న ఆణిముత్యాలు	అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం

భారత్ బోణి

పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్‌కు కాంస్యం

పారిస్ ఒలింపిక్స్‌లో రెండో రోజున భారత్ బోణి చేసింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో హర్యానాకు చెందిన షూటర్ మను భాకర్ అద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శించి కాంస్య పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ విభాగంలో ఒలింపిక్ పతకం సాధించిన తొలి మహిళగా భాకర్ నిలిచింది. టోక్యో ఒలింపిక్స్‌లో నెరవేరని కల పారిస్‌లో సాకారమైంది.

పారిస్ : పారిస్ 2024 ఒలింపిక్స్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం గెలుచుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్లో మను భాకర్ 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సొంతం చేసుకుంది. దక్షిణ కొరియాకు చెందిన షూటర్లు యే జిన్, కిమ్ యెజి 243.2, 241.3 పాయింట్లతో స్వర్ణం, రజత పతకాలు గెలుచుకున్నారు. ఈ ఒలింపిక్స్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్, 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో ఆమె ఇంకా తలపడాల్సి ఉంది.

ప్రధాని, సిఎం అభినందనలు

భారత్‌కు తొలి పతకం అందించిన మను భాకర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ సందర్భంగా ఆమెకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేసి అభినందించారు. విజయం పట్ల దేశమంతటా ఆనందం వెల్లివెరుస్తోందని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మను భాకర్‌కు ఎక్స్‌లో అభినందనలు తెలియజేశారు. రాష్ట ఐటి, వ్యవసాయశాఖ మంత్రులు నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడు శుభాభినందనలు తెలిపారు.

ఏచూరి ప్రశంసలు

పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధించిన మను భాకర్‌కు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అభినందనలు తెలిపారు. పారిస్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ విభాగంలో పతకం సాధించడంతో ఒలిపింక్స్‌లో షూటింగ్ విభాగంలో పతకం సాధించిన మొదటి భారత మహిళగా మను భాకర్ నిలిచిందని ఏచూరి ప్రశంసించారు. అలాగే సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ఆమెకు అభినందనలు తెలియజేశారు.

3

రైతుల నోట్లో మట్టికొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్

- కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు

పసికందు అదృశ్యం

- 3 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి- అనంతపురం క్రైం

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పసికందు అదృశ్యమైంది. ఈ కేసును పోలీసులు మూడు గంటల్లోనే ఛేదించి తల్లిదండ్రులకు చిన్నారిని అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం... శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం నాగలూరు గ్రామానికి చెందిన అమృత ఈ నెల 23న సర్వజన ఆస్పత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చారు. అప్పటి నుండి ఆస్పత్రిలోనే తల్లి, చిన్నారి వైద్య సేవలందుకుంటున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పసికందు అదృశ్యమైనట్లు అమృత, ఆమె కుటుంబసభ్యులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్‌పి కెవి మురళీకృష్ణ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. అనంతపురంలోని ఎ నారాయణపురానికి చెందిన ఆమని అనే మహిళ పసికందును అపహరించినట్లు గుర్తించాయి. ఆమె నుండి చిన్నారిని స్వాధీనం చేసుకొని తల్లిదండ్రులకు డిఎస్‌పి టివివి ప్రతాప్ నేతృత్వంలో పోలీసులు అప్పగించారు.

ప్రజా సంఘాల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దొప్పలపూడి ప్రమీల, పక్కన ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు

బిజెపితో స్నేహం చేసిన ప్రాంతీయ పార్టీలకు

భవిష్యత్తు శూన్యం

ప్రజాసంఘాల భవనం ప్రారంభోత్సవం సభలో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- బాపట్ల

బిజెపితో స్నేహం చేసిన ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తు శూన్యమని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు అన్నారు. బాపట్లలో నూతనంగా నిర్మించిన పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల భవనం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. నూతన భవనాన్ని ప్రజావైద్యులు, కీర్తిశేషులు దొప్పలపూడి మల్లికార్జునరావు సతీమణి దొప్పలపూడి ప్రమీల ప్రారంభించారు. ఈ భవనంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కెవిపిఎస్ కార్యాలయాలు ఉన్నాయి. నూతన భవన మిగతా 5లో

కృష్ణా, తుంగభద్రకు పోటెత్తిన వరద

ప్రజాశక్తి-యంత్రాంగం

గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదులకు వస్తున్న వరద రోజురోజుకూ పెరుగుతోంది. కృష్ణాతో పాటు తుంగభద్ర నదుల్లో వరద పోటెత్తడంతో శ్రీశైలం డ్యామ్‌కు భారీగా వరద ప్రవాహం చేరుతోంది. శ్రీశైలంలోకి 4.5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల నుంచి దాదాపు 3.04 లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర నుండి 1.56 లక్షల క్యూసెక్కులు వస్తున్నాయి. శ్రీశైలం డ్యామ్ పూర్తిస్థాయి సామర్థ్యం 885 అడుగులు కాగా ప్రస్తుతం 872 అడుగులకు చేరుకుంది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో 14.145 ఎంయు ఉత్పత్తితో 25,768 కూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 17.939 ఎంయు ఉత్పత్తితో 35,597 క్యూసెక్కులు కలిపి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో 62 వేల క్యూసెక్కుల నీటిని దిగువన నాగార్జున సాగర్‌లోకి వదులుతున్నారు. అలాగే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 15 వేల క్యూసెక్కులను వదులుతున్నారు. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటిమట్టం ఉండటంతో ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. మరోవైపు తుంగభద్ర డ్యామ్ కూడా నిండిపోయింది. ఎగువ నుండి వచ్చే వరద భారీగా వుండటంతో మంగళవారం ఉదయం శ్రీశైలం గేట్లను తెరిచేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి

శాంతించని 'గోదావరి'

ధవళేశ్వరం వద్ద గోదావరి ఇంకా శాంతించలేదు. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు, రాష్ట్రంలోనూ కురుస్తున్న వర్షాలు తోడవడంతోపాటు కొండవాగులు పొంగి పొర్లడంతో గోదావరికి వరద తాకిడి మరింత పెరిగింది. భద్రాచలం వద్ద క్రమక్రమంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద పోటెత్తుతోంది. భద్రాచలం వద్ద ఆదివారం నాటికి 48.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. అక్కడ వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో 3వ ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద 15.80 అడుగుల నీటిమట్టం నమోదైంది.

దీంతో, అక్కడి 175 గేట్ల ద్వారా 16,14,844 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెడుతున్నారు. రెండు రోజులుగా ఇక్కడ రెండో ప్రమాద హెచ్చరిక అమల్లోనే ఉంది. ఉధృతి నేపథ్యంలో ఇక్కడ మూడో ప్రమాద హెచ్చరిక ప్రకటించే అవకాశం ఉంది.

బాపట్ల జిల్లా యాజలి గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తాతో ఘటనా స్థలంలో మృతదేహాలు

రోడ్లు రక్తసిక్తం

- వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం
- మృతుల్లో ముగ్గురు అన్నదమ్ములు

ప్రజాశక్తి- గండేపల్లి(కాకినాడ జిల్లా), కర్లపాలెం (బాపట్ల)

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. ఆదివారం చోటు చేసుకున్న ఈ ఘటనలకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం తాడేరు గ్రామానికి చెందిన నంగలం దుర్గ తన ముగ్గురు కుమారులు రాజు (20), యేసు (18), అఖిల్ (10)తో కలిసి బైక్‌పై వెళ్తున్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి శివారులో వారి బైకు అదుపుతప్పి కింద పడిపోయారు. ఈ సమయంలో గుర్తు తెలియని వాహనం వారిపైనుంచి వెళ్లిపోయింది. దుర్గ కుమారులు ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. దుర్గ తీవ్రంగా గాయపడ్డారు. ఆమె కుటుంబం వ్యవసాయ పనుల కోసం నెల రోజుల క్రితం వలస వెళ్లింది. అక్కడి పనుల అనంతరం తిరిగి వస్తుండగా ఈ ప్రమాదానికి గురైంది. బాపట్ల జిల్లా నగరం మండలం గట్టువారిపాలెం గ్రామానికి 14 మంది ట్రాక్టర్‌పై కొండపాటూరు దైవదర్శనానికి వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా యాజలి గ్రామ సమీపంలో మలుపు వద్ద బస్సును తప్పించే క్రమంలో చెట్టు కొమ్మలు తగలడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో, గట్టు కోటేశ్వరరావు (65), గడ్డం శివ నాగులు (60), గడ్డం లక్ష్మీ (40) అక్కడికక్కడే మృతి చెందారు. 11 మందికి గాయాలయ్యాయి.

కోచింగ్ సెంటర్‌లో వరద

- తెలంగాణ విద్యార్థినితో సహా ముగ్గురు మృతి
- విద్యార్థుల ఆందోళన
- సిపిఎం ఎంపీల సంఘీభావం
- దోషులను శిక్షించాలి: ఎస్ఎఫ్ఐ

రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారీ వర్షాలకు రావూస్ ఐఎఎస్ కోచింగ్ సెంటర్‌లోకి వరద వచ్చి ముగ్గురు విద్యార్థులు చనిపోయిన ఘటన ఢిల్లీని కుదిపేసింది. శనివారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటనలో నిర్వాహకులు భద్రతాపరమైన కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఈ ఉపద్రవానికి కారణమని విమర్శిస్తూ విద్యార్థులు కోచింగ్ సెంటర్ ఎదుట ఆందోళనకు దిగారు. వీరికి ఎస్ఎఫ్ఐ బాసటగా నిలిచింది. సిపిఎం బృందం ఆ కోచింగ్‌సెంటర్‌ను సందర్శించి ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను పరిశీలించింది. భద్రతాపరమైన నిబంధనలను నిర్వాహకులు తుంగలో తొక్కిన నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ విషాదకర ఘటనలో చనిపోయిన ముగ్గురు విద్యార్థుల్లో తెలంగాణ విద్యార్థిని తాన్యా సోని ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఓల్డ్ రాజేందర్ నగర్‌లోని మూడంతస్థుల భవనంలోని బేస్‌మెంట్‌లో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్న లైబ్రరీలో విద్యార్థులు చదువుకుంటుండగా ఒక్కసారిగా వరద ముంచెత్తింది. విషయం తెలియగానే అక్కడకు చేరుకున్న పోలీసు, అగ్ని మాపక సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే ముగ్గురు విద్యార్థుల మృతదేహాలను గుర్తించి, వెలికి తీశారు. మృతులను తెలంగాణకు చెందిన తాన్యా సోని, కేరళలోని ఎర్నాకులంకు చెందిన నవీన్ డాల్విన్, ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శ్రేయాయాదవ్‌లుగా మిగతా 5లో

ఓటు హక్కు వినియోగించుకుంటున్న అధ్యక్షుడు మదురో

ప్రశాంతంగా వెనిజులా ఎన్నికలు

- ముందు రోజు రాత్రి నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద నిరీక్షణ
- వెయ్యి మందికిపైగా పరిశీలకులు హాజరు

5

'ఉక్కు'పై ద్వంద్వ వైఖరి వీడాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారంపై రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడి ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిఐటియు స్టీల్‌ప్లాంట్ విభాగం నాయకులు గణపతిరెడ్డి డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 1263వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో హెచ్‌ఎంఎస్ కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి గణపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఎంపీలంతా విశాఖ ఉక్కు కోసం ఢిల్లీలో పోరాడాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను తగ్గించాలని విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం దుర్మార్గమైందని అన్నారు. ప్లాంట్ అభివృద్ధికి భుజం భుజం కలిపి ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులూ పనిచేశారని తెలిపారు. వారికి ఆకలిరి వేతనం ఇవ్వకుండా తగ్గించాలనుకోవడం దారుణమన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, దాసరి సురేష్, రమణారెడ్డి, దాసు, గోవింద్, ముత్యాలరావు, చిట్టిబాబు, సత్తిబాబు, రామచంద్రరావు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాలు హర్షణీయం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్ఫూర్తి ప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాల అమలు హర్షణీయమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సిఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లకు అభినందనలు తెలిపారు.

పవన్‌కు అభినందనలు : నారా లోకేష్

భావి తరాలకు స్ఫూర్తి అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పథకాలకు స్ఫూర్తి ప్రదాతల పేర్లు పెట్టడాన్ని డిప్యూటీ సిఎం పవన్ ఆహ్వానించడం కూడా ప్రేరణగా నిలిచిందని తెలిపారు.

పవన్ స్వాగతించడంపై చంద్రబాబు హర్షం

విద్యాశాఖ అమలు చేసే పథకాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తి దాతల పేర్లు పెట్టడాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్వాగతించడంపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఆ పేర్లు ప్రతిపాదించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందనలు తెలిపారు.

నిడదవోలులో ముంపునకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న మంత్రులు

రైతులకు అండగా ఉంటాం

- ముంపు ప్రాంతాల్లో మంత్రుల బృందం పర్యటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి వరదలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో గోదావరి, ఏలేరువాగు వరదలతో ముంపునకు గురైన ప్రాంతాల్లో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో కూడిన మంత్రుల బృందం ఆదివారం పర్యటించింది. తొలుత తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఎర్రకాలువ ముంపునకు గురైన పొలాలను పరిశీలించి పంటల నష్టంపై ఆరా తీసింది. ఈ సందర్భంగా బాధితులు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ పర్యటన సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఎర్రకాలువ ముంపునకు సంబంధించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంటల నష్టంపై సర్వే చేసి నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా తాళ్లపాలెంలో నిర్వాసితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లా కలెక్టర్లు పి.ప్రశాంతి, ఆర్.మహేష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఫైళ్ల దహనం కేసులో... మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డుల దహనం కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. తాజాగా వైసిపి మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా ఇంట్లో సోదాలు చేపట్టేందుకు ఆదివారం ఉదయం ఆయన ఇంటికి మదనపల్లె రూరల్ సిఐ సత్యనారాయణ, పోలీసులు, రెవెన్యూ అధికారులు వెళ్లారు. నవాజ్ బాషా అందుబాటులో లేకపోవడంతో ఆయన ఇంట్లో నోటీసులు అందజేశారు. విచారణకు హాజరుకావాలని సూచించారు. బెంగళూరులో ఉన్న ఆయనకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సాయంత్రానికి నవాజ్‌బాషా మదనపల్లెకు చేరుకున్నారని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు ఆయన ఇంటికి వెళ్లి పలు రికార్డులను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషాపై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్లలోనే విలువైన భూములపై కన్నేసి, కొన్ని భూములను హస్తగతం చేసుకున్నారని, ముఖ్యంగా వక్ఫ్ భూములను సైతం కొల్లగొట్టిన పేర్లు మార్చి తన బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. 22-ఎ భూములపైన కన్నేసి ప్రభుత్వ భూములు, నిషేధిత, డికెటి భూములను సైతం ఆక్రమించుకుని తన అనుయాయులతో భారీ వెంచర్లు వేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వలసపల్లె పంచాయతీలో లారీ అసోసియేషన్ పేరుతో సుమారు 8 ఎకరాలకుపైగా రూ.200 కోట్ల విలువ చేసే భూములను కాజేసేందుకు ప్రయత్నించారని, తనకు అనుకూలమైన రెవెన్యూ అధికారుల సాయంతో ఇప్పటికే ఆ భూములను హస్తగతం చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయాలి

- ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి హాజరవుతానని చెప్పడం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనమన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందని అన్నారు. నిండు సభలో అధికారపక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని మీడియా సమావేశాలు పెట్టడానికి కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మీ పాలనపై విమర్శలకు, ఆరోపణలకు సభలో ఆన్ రికార్డు సమాధానం ఇవ్వడంలేని బాధ్యత మీది కాదా? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అని ఆమె ప్రశ్నించారు.

వైసిపి ప్రభుత్వంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం

- ఎపి జెఎసి అమరావతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేసే లక్షలాది మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ పేర్కొన్నారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఏపీ జెఎసి అమరావతి అనుబంధంగా ఉన్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఒకే శాఖలో పనిచేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా జీతాలు ఇస్తున్నారన్నారు. 2019 నుంచి 2024 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉద్యోగుల కోసం ఏ విధమైన జీవో విడుదల చేయలేదని, దీంతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏ విధంగా జీతాల పెంపు అడగలేకపోయారని ఆన్నారు. ప్రభుత్వ శాఖల్లో తక్కువ జీతానికి పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన ప్రతి ఏడాది ఇంక్రిమెంటు ఇవ్వాల్సి వేతన వ్యత్యాసాలను అమలు చేయాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK

జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటి ప్లాజా, డోర్ నెం.59ఏ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవా, ఆం.ప్ర-520007, టెలి: 0866-2431225

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (అనుబంధం-4 ఏ)

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్, సెక్యూర్డు క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా/లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, దిగువ పట్టికలో పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **06.09.2024** (అమ్మకం/వేలం తేది)న "ఎక్కడ ఏలా వున్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన" విక్రయించబడును. రుణగ్రహీతలు/ హామీదారులు, మొత్తం బకాయి, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనతారకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తాలను కూడా దిగువ పేర్కొనబడినది.

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: గుంటూరు, ఫోన్: 8555072007/9704691763

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు & సంబంధిత బ్రాంచ్ పేరు	మొత్తం బకాయిలు 30.09.2024 నాటికి	ఆస్తి వివరాలు
1.	**1) శ్రీ అన్న రామచంద్రరావు (రుణగ్రహీత, మరణించారు)** చిరునామా: ఇ.నెం. 22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003, **2) శ్రీమతి అన్న అనురాధ (రుణగ్రహీత)** చిరునామా: నెం. 22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003, **3) శ్రీ. అన్న నితీష్ కుమార్ (లీగల్ హెయిర్)** చిరునామా: ఇ.నెం. 22-5-167, మేదార్‌బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003, **4) శ్రీ. అన్న గిరి వెంకట దేవేష్ (లీగల్ హెయిర్)**, చిరునామా: ఇ.నెం. 22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	బకాయిలు: రూ. 39,27,281/- (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల ఇరవైఏడు వేల రెండువందల ఎనబై ఒకటి మాత్రమే) ప్లస్ 30.09.2023 నుండి లెక్కించని వడ్డీ, 30.09.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	డోర్ నెం.6-1-45 వద్ద నివాస ఇల్లు, మున్సిపల్ పాత వార్డు నం.3, బ్లాక్ నెం.9, టి.ఎస్.నెం.491, 1వ లైన్ 2/3 లైన్లు, అరుండల్‌పేట, గుంటూరు, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో కలిపారు, టౌన్ సర్వేడ్ అరండల్‌పేట్ 1, 2/3 లైన్ ఏరియాకు చెందిన మున్సిపల్ పాత వార్డు నెం.3, బ్లాక్ నెం.9, టి.ఎస్.నెం.491, ఆస్తి యొక్క 165.5/9 చ.గ.ల విస్తీర్ణం, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.11840, డోర్.నెం.6-1-45తో ఆస్తి వీటిలో ఉత్తరం వైపు 65.5/9 చ.గ.ల విస్తీర్ణంతో పాత అసెస్‌మెంట్ నెం.11840/డి.ఎస్, కొత్త అసెస్‌మెంట్ నెం.44334. ఆస్తి సరిహద్దులుగా : ఉత్తరం వైపు: 2వ లేట్ అరుండల్‌పేట్, 10'-0", తూరువైపు: వున్నవా మహా లక్ష్మికి చెందిన ఆస్తి 29'-0", పడమర వైపు: మాజేటి గోడ గురువయ్య హైస్కూల్: 43'-0", దక్షిణం వైపు: ప్రేమ్‌చంద్ గౌతమ్ జైన్‌కి చెందినఆస్తి: 15'-0", మళ్లీ తూర్పు: శ్రీ సాయిబాబా మందిర్‌కు చెందిన ఆస్తి: 14'-0", మళ్లీ ఉత్తరం: శ్రీ సాయిబాబా మందిర్‌కు చెందిన ఆస్తి 6'-9", ఈ సరిహద్దుల్లో ఆర్‌సిసి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు దాబాతోపాటుగా 65.5/9 చ.గ.లు లేదా 54.76 చ.మీ.ల నివాస స్థలం.

రిజర్వు ధర: రూ.50,13,600/- (రూపాయలు యాబైలక్షల పదమూడువేల ఆరువందలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.5,01,360/- (రూపాయలు ఐదులక్షల ఒకవెయ్యి మూడువందల అరవై మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు
2.	**1) మెసర్స్ విశిష్ట షణ్ముకేశ్వర బ్రైట్స్ కాకతీయ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత),** రిజిస్టర్డు ఆఫీసు: డోర్‌నెం. 11-37/1ఏ, జానపాడు, రెవెన్యూ వార్డ్-11, పిడుగురాళ్ల, ఆంధ్రప్రదేశ్-522413, **2) శ్రీ వున్నం శ్రీనివాసరావు** (రుణగ్రహీత, హామీదారు& డైరెక్టర్), ఎల్ఐజి 152, హౌసింగ్ బోర్డ్ కాలనీ, 5/1 లేన్, సాయిబాబా ఆలయం, నల్లపాడురోడ్డు, అంకిరెడ్డిపాలెం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522004, **3) శ్రీ. వున్నం మహేష్ కుమార్** (రుణగ్రహీత, హామీదారు& డైరెక్టర్), ఎల్ఐజి-152, హౌసింగ్ బోర్డ్ కాలనీ, 5/1 లేన్, సాయి బాబాగుడి, నల్లపాడు రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522004, **4) శ్రీ వున్నం సత్యనారాయణ** (హామీదారు), డోర్ నెం.5-21 జండా చెట్టు బజార్ జానపాడు, ఆంధ్రప్రదేశ్ 522413, **5) శ్రీ.వున్నం సతీష్ (హామీదారు)**, శివాలయం వీధి, పిడుగురాళ్ల, జానపాడు, ఆంధ్రప్రదేశ్-522413, **6) శ్రీ.వున్నంవిజయ్ కుమార్ (హామీదారు)**, ఇ.నెం.5-21, జండా చెట్టు బజార్ జానపాడు, ఆంధ్రప్రదేశ్-522413. స్వాధీన స్వభావం-/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	02.03.2024 నాటికి బకాయిలు: రూ.2,56,00,782/- (రూపాయలు రెండుకోట్ల యాబైఆరు లక్షల ఏడువందల ఎనబై రెండు మాత్రమే) ప్లస్ 03.03.2024 నుండి లెక్కించని వడ్డీ, 02.03.2024 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు

పిడుగురాళ్ల డి.నెం.272& 273, డోర్ నెం.19-36 దగ్గర, పిడబ్ల్యుడి కాలనీ ఎక్స్‌టెన్షన్ రోడ్ దగ్గర & పిడుగురాళ్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల ఉప జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లాలోని 2710.40 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం, ఉత్తరం వైపు: మహేశ్ కుమార్ ఆస్తి, తూర్పు వైపు: కంపా సూర్య ప్రకాశరావు ఆస్తి, పడమర వైపు: రోడ్డు & గూడే కృష్ణ, కక్కర భాస్కర్ రెడ్డి మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం వైపు: వున్నం సత్యనారాయణ ఆస్తి, డాక్యుమెంట్ నెం.8972/2021 ప్రకారం రోడ్డు విస్తరణ 151.80 రోడ్డు విస్తీర్ణ, రోడ్డు నిర్మాణ ఏరియా తీసివేసిన తర్వాత 2710.40 చ.గ.లు-151.80చ.గ.లు= 2558.60చ.గ.లు.

రిజర్వు ధర: రూ.1,02,34,400/- (రూపాయలు ఒకకోటి రెండు లక్షల ముప్పైనాలుగువేల నాలుగు వందల మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.10,23,440/- (రూపాయలు పదిలక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలబై మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

పిడుగురాళ్ల డి.నెం.272& 273, డోర్ నెం.19-36 దగ్గర, పిడబ్ల్యుడి కాలనీఎక్స్‌టెన్షన్ రోడ్ దగ్గర &పిడుగురాళ్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల ఉప జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లాలోని 1167.65 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం, ఉత్తరం వైపు: వున్నం శ్రీనివాస రావు ఆస్తి, తూర్పు వైపు: కంపా సూర్య ప్రకాశరావు ఆస్తి, పడమర వైపు: కాలువ & రోడ్డు దక్షిణం వైపు: వున్నం అప్పారావు ఆస్తి, డాక్యుమెంట్ నెం.8974/2021 ప్రకారం రోడ్డు విస్తరణ 71.25 రోడ్డు విస్తీర్ణ, రోడ్డు నిర్మాణ ఏరియా తీసివేసిన తర్వాత 1167.65 చ.గ.లు-71.25చ.గ.లు= 1096.40 చ.గ.లు.

రిజర్వు ధర: రూ.43,85,600/- (రూపాయలు నలబైమూడులక్షల ఎనబైఐదువేల ఆరు వందలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.4,38,560/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పైఎనిమిది వేల ఐదువందల అరవై మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

పిడుగురాళ్ల డి.నెం.272& 273, డోర్ నెం.19-36 దగ్గర, పిడబ్ల్యుడి కాలనీ ఎక్స్‌టెన్షన్‌రోడ్ దగ్గర &పిడుగురాళ్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల ఉప జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లాలోని 2710.40 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం, ఉత్తరం వైపు: చంద్రశేఖర్ రెడ్డిబ ఆస్తి, తూర్పు వైపు: కంపా సూర్య ప్రకాశరావు ఆస్తి, పడమర వైపు: కాలువ & గూడే క్రిష్ణ, కక్కర భాస్కర్‌రెడ్డి & ఇతరుల ఆస్తి, దక్షిణం వైపు: వున్నం శ్రీనివాస రావు ఆస్తి, డాక్యుమెంట్ నెం.8973/2021 ప్రకారం రోడ్డు విస్తరణ 146.25 రోడ్డు విస్తీర్ణ, రోడ్డు నిర్మాణ ఏరియా తీసివేసిన తర్వాత 2710.40చ.గ.లు-146.25 చ.గ.లు= 2564.15 చ.గ.లు.

రిజర్వు ధర: రూ.1,02,34,400/- (రూపాయలు ఒకకోటి రెండు లక్షల ముప్పైనాలుగువేల నాలుగు వందల మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.10,23,440/- (రూపాయలు పదిలక్షల ఇరవైమూడువేల నాలుగువందల నలబై మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

చార్జ్ యొక్క స్వభావం: ఎ) అనుషంగిక:-డోర్ నెం.348-సి & 349-ఏ, జూలకల్లు ప్రక్కనే ఉన్న జూలకల్లు నుండి పిడుగురాళ్ల రోడ్ & జూలకల్లు గ్రామం, పిడుగురాళ్ల మండలం, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు జిల్లాలోని ఎక 1.00 సెంట్లు లేదా 4840.00చ.గ.ల విస్తీర్ణపు భూమి మొత్తం, ఉత్తరం వైపు: మాదినేడి పేరమ్మ స్థలం, తూర్పు వైపు: నెలూరి సుబ్బారావు భూమి, తూర్పు: జూలకల్లు-పిడుగురాళ్ల బిటి రోడ్డు, దక్షిణం వైపు: చీమలమర్రి శేషిరెడ్డి (విక్రేత) భూమి.

రిజర్వు ధర: రూ.32,00,000/- (రూపాయలు ముప్పైరెండు లక్షలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.3,20,000/- (రూపాయలు మూడులక్షల ఇరవైవేలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
3	**1) శ్రీ గుర్రం రాజేష్ బాబు (రుణగ్రహీత),** చిరునామా: ఫ్లాట్ నెం.401, ఎన్.ఆర్.అవెన్యూ, సప్తగిరి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ, **2) గుర్రం శ్రీనివాసరావు (హామీదారు)** చిరునామా: ఫ్లాట్ నెం.501, ఉప్పల్స్ రావలి ఆర్కేడ్, అనుపమ హాస్పిటల్ దగ్గర, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ,తెలంగాణ-500072. స్వాధీన స్వభావం/ స్వాధీన తా రకం: భౌతికంగా	14.09.2023 నాటికి బకాయిలు: రూ.77,50,202/- (రూపాయలు డెబ్బైఏడు లక్షల యాబైవేల రెండువందల రెండు మాత్రమే) ప్లస్ 14.09.2023 నుండి లెక్కించని వడ్డీ, 14.09.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	నివాసిత ఇల్లు, ఇ.నెం.21/3బి, ఫ్లాట్ నెం.16, డోర్ నెం.5-58-30 (పాతది), న్యూ 27-3-162, పాత అసెస్‌మెంట్ నెం.5742, న్యూ అసెస్‌మెంట్ నెం.1021017763, 3వ లేన్, క్రిష్ణనగర్, హోలీ కెరోల్ చర్చ్ దగ్గర, కోబల్‌పేట్, గుంటూరు, ఉత్తరం వైపు: కె. డెనియల్ ఆస్తి, తూర్పు వైపు: ఎన్.రామస్వామికి చెందినాస్తి, పడమర వైపు: కె. విజయేంద్ర రావు ఆస్తి, దక్షిణం వైపు: మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర: రూ.56,85,650/- (రూపాయలు యాబైఆరు లక్షల ఎనబైఐదు వేల ఆరువందల యాబై మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.5,68,565/- (రూపాయలు ఐదులక్షల అరవైఎనిమిది వేల ఐదువందల ఆరవైఐదు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: రావులపాలెం, ఫోన్ నెం.8971040006/7032166961

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
4	**1) మెసర్స్ కాశీవి బ్రిక్స్ (రుణగ్రహీత),** యజమాని: వీధి వెంకట రెడ్డి, తండ్రి శ్రీరామ మూర్తి, డోర్ నెం.2-135/2, వీధి వారి లంక, కపిలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్-533309, **2) వీధి వెంకట రెడ్డి (రుణగ్రహీత)**, తండ్రి శ్రీరామ మూర్తి, డి.నెం: 2-135/2, వీధి వారి లంక, కపిలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆంధ్ర ప్రదేశ్-533309, **3) వీధి గంగాధరరావు**, (హామీదారు) తండ్రి వీధి రామారావు, డోర్ నెం.2-59/5, వీధి వారి లంక, కపిలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్-533309. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	07.03.2023 నాటికి బకాయిలు: రూ.9,11,994/- (రూపాయలు తొమ్మిది లక్షల పదకొండువేల తొమ్మిది వందల తొంబై నాలుగు మాత్రమే) ప్లస్ 07.03.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం లెక్కించని/ తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	గ్రామం కేదార్‌లంక, రిజిస్ట్రేషన్ జిల్లా తూర్పు గోదావరి, ఉప జిల్లా కపిలేశ్వరం మండలం పరిధిలోగల స్థలం మొత్తం భాగం, విస్తీర్ణం 187.74 చ.మీ.లు మరియు సిటిఎస్/ సర్వే నెం.475 కలిగిన డోర్ నెం.2-235/2 మొత్తం భాగం, దిగువ సరిహద్దులు: తూర్పు: కొడమంచిలీ వీరన్న ఇంటి గుండా వెళ్లున్న దారి, తూర్పు: పుంత, పడమర: వీధి శ్రీరామమూర్తికు చెందిన సైటు, దక్షిణం: వీధి శ్రీరామమూర్తికు చెందిన సైటు.

రిజర్వు ధర: రూ.11,28,100/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవైఎనిమివేల ఒకవంద మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.1,12,810/- (రూపాయలు ఒకలక్షా పన్నెండువేల ఎనిమిది వందల పది మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
5	**1) మెసర్స్ వనువులమ్మ బ్రిక్స్ (రుణగ్రహీత)**, యజమాని: వీధి లోవ సత్యనారాయణ, తండ్రి వీధి రామారావు, డోర్ నెం.2-59/5, వీధివారి లంక, కపిలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆంధ్ర ప్రదేశ్-533309, **2) వీధి ఈశ్వర వెంకటేశ్వరరావు** (హామీదారు), తండ్రివీధి రామారావు, డోర్ నెం.2-124, వీధి వారి లంక, కపిలేశ్వరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, (ప్రస్తుతం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆంధ్రప్రదేశ్-533309. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	04.08.2023 నాటికి బకాయిలు: రూ.11,69,247/- (రూపాయలు పదకొండులక్షల అరవైతొమ్మిదివేల రెండువందల నలబైఏడు మాత్రమే) ప్లస్ 04.08.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం లెక్కించని/ తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	రిజిస్ట్రేషన్ జిల్లా తూర్పు గోదావరి ఉప జిల్లాలో కపిలేశ్వరం గ్రామం: కపిలేశ్వరం మండలం పరిధిలోని 139.50చదరపు గజాల విస్తీర్ణం మరియు సిటిఎస్/సర్వే నెం.495 బ్లాక్ నెం.2, డోర్ నెం.2-124/2 కలిగిన 625 చ.అ.లతో ఆర్‌సిసి బిల్డింగ్‌తో కవరుచేసిన సైటు కలిగిన స్థలం మొత్తం భాగం, కింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: వీధి వీరవెంకట సత్యనారాయణ & గంటా వీర స్వామికి చెందిన 33'88' స్థలం, తూర్పు :37'3" ఉమ్మడి రోడ్, పడమర: గంటా వెంకటేశ్వరరావు చెందిన 37' 3" స్థలం, దక్షిణం: వీధి ఈశ్వర వెంకటేశ్వరరావుకు చెందిన 33'8" ఇల్లు మరియు స్థలం.

రిజర్వు ధర: రూ.10,19,870/- (రూపాయలు పదిలక్షల పందొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.1,01,987/- (రూపాయలు ఒకలక్షా ఒకవెయ్యి తొమ్మిదివందల ఎనబైఏడు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: సర్పవరం, ఫోన్: 7972654970/6309710089

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
6	**1) జోకా వీరబద్రరావు (రుణగ్రహీత),** తండ్రి లేట్ చక్రయ్య, డోర్ నెం.3-177, జెడ్‌పి హై స్కూల్ రోడ్, సర్పవరం, కాకినాడ రూరల్, రాష్ట్రగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **2) జోకా గంగాధర్** (హామీదారు), తండ్రి సూరన్న, డోర్ నెం.3-86, గాంధీనగర్, సర్పవరం గ్రామం, కాకినాడ.	11.01.2023నాటికి బకాయిలు: రూ.5,23,309/- (రూపాయలు ఐదులక్షల ఇరవైమూడువేల ముడువందల తొమ్మిది మాత్రమే) ప్లస్ వర్తించు రేటు ప్రకారం లెక్కించని వడ్డీ/ తదుపరి వడ్డీప్లస్ 11.01.2023 నాటి నుండి పెనాల్ డ్డీ ప్లస్ దానిపై వ్యయాలు& ఇతర చార్జీలు.	సర్పవరం గ్రామం, కాకినాడ పరిధిలోని 242 చదరపు గజాల స్థలంతో పాటు నివాస భవనం, సర్వే నెం.33/2 మరియు డి.నెం.3-177, దిగువ విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: ఉత్తరం: గర్భపు జయరాజుకు చెందిన 34.6 అ.లు లేదా 10.51 మీ.ల స్థలం, దక్షిణం: 31.0 అ.లు లేదా 9.44 మీ.ల రోడ్డు, తూర్పు: 66 1/2 అ.లు లేదా 20.26చ.మీ.ల మా సైటు, పడమర: సవరం గద్దయ్యకు చెందిన 66 1/2అ.లు లేదా 20.26 చ.మీ.ల స్థలం.
	1) శ్రీ జోకా చక్రయ్య (రుణగ్రహీత), తండ్రి వీరభద్రరావు, డోర్ నెం.3-177, జెడ్‌పి హైస్కూల్ రోడ్, సర్పవరం, కాకినాడ రూరల్, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, **2) శ్రీ.జోకా వీరభద్రరావు** (తాకట్టుదారు& హామీదారు), తండ్రి చక్రయ్య, డోర్ నెం.3-177, జెడ్‌పి హై స్కూల్ రోడ్, సర్పవరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **3) శ్రీ పుల్లా చక్రధరరావు** (హామీదారు), తండ్రి మంగరాజు, డోర్ నెం.3-123, ఫిష్ మార్కెట్ సెంటర్, సర్పవరం, కాకినాడ. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	13.04.2023 నాటికి బకాయిలు: రూ.5,41,666/- (రూపాయలు ఐదులక్షల నలబైఒకవేల ఆరువందల ఆరవైఆరు మాత్రమే) ప్లస్ వర్తించు రేటు ప్రకారం లెక్కించని వడ్డీ/ తదుపరి వడ్డీప్లస్ 11.01.2023 నాటి నుండి పెనాల్ డ్డీ ప్లస్ దానిపై వ్యయాలు& ఇతర చార్జీలు, సదరునోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు.	

రిజర్వు ధర: రూ.56,32,440/- (రూపాయలు యాబైఆరు లక్షల ముప్పైరెండు వేల నాలుగువందల నలబై మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.5,63,244/- (రూపాయలు ఐదులక్షల అరవైమూడువేల రెండువందల నలబైనాలుగు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: విజయవాడ, ఫోన్: 9502418098/9763002535

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు
7	**1) మెసర్స్ ఉషా ఆక్వా ట్రేడర్స్,** ప్రొప్రైటర్: శ్రీమతి గొట్టుముక్కల ఉషారాణి, డోర్ నెం.40-5/3-1బి-1ఎఫ్, ఇస్రాయిల్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520010 & ఇక్కడ కుడా: డోర్ నెం.ఏ2, ల్యాండ్ మార్క్ ప్రైడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ, 2) శ్రీమతి గొట్టుముక్కల ఉషారాణి, డోర్ నెం.40-5/3-1బి-1ఎఫ్, ఇస్రాయిల్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520010& ఇక్కడ కుడా: డోర్ నెం.17-1-376/393, న్యూ సంతోష్ నగర్, సైదాబాద్, హైదరాబాద్-500059 & ఇక్కడ కుడా: డోర్ నెం.72-2-1, పాల్కేన్‌రామ్ బజార్, బాస్కర్ స్టూడియో రోడ్ ప్రక్కన, పటమట, విజయవాడ. **3) హామీదారు: శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు**,తండ్రి సుబ్బరాజు, 27-3-85, నేతాజీ వీధి, శ్రీ రామ్‌పురం, భీమవరం, ఆం.ప్ర-534202 & ఇక్కడ కుడా: సిల్వర్ స్ప్రింగ్స్ విల్లాస్, కాళ్ల దగ్గర, పెదమిరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	29.01.2023 నాటికి బకాయిలు: రూ.3.90,07,091.16/- (రూపాయలు మూడుకోట్లతొంబై లక్షల ఏడువేల తొంబైఒకటి & పదహారుపైసలు మాత్రమే), 29.09.2023 వరకు లెక్కించని వడ్డీ రూ.12,16,691.68 (రూపాయలు పన్నెండు లక్షల పదహారువేల ఆరువందల తొంబైఒకటి &అరవైఎనిమిది పైసలు మాత్రమే) మరియు 30.01.2023 నండి దానిపైవడ్డీ 14.30% (2% పెనాల్ వడ్డీతోసహా) ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.

1) శ్రీమతి గొట్టుముక్కల ఉషరాణి భర్త క్రిష్ణం రాజు పేరునగల ప.గో.జిల్లా, కల్లా మండలం, పెదమిరం గ్రామంలోగల భీమవరం మున్సిపాలిటీ సమీపంలోని డోర్ నెం.2-62 వద్దగల ఆర్.ఎస్ నెం.473/3, ఆర్.ఎస్.నెం.474/2లోగల నివాసిత సైటుగల 484.00చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి తాకట్టు. సరిహద్దులు: తూర్పు: మల్లుల రాధక్రిష్ణ గోడ 77 1/2 లింకులు, దక్షిణం: వెగెప్న గోపాలరాజు సైటు 125 1/2 లింకులు, పడమర: ఉమ్మడి దారి యొక్క 30అ.ల వెడల్పు-77 1/2 లింకులు, ఉత్తరం: జువ్వలపాలెం రోడ్డు 133 1/2 లింకలు.

రిజర్వు ధర: రూ.1,93,29,430/- (రూపాయలు ఒకకోటి తొంబైమూడు లక్షల అరవైతొమ్మిదివేల నాలుగువందల ముప్పైమాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.19,32,943/- (రూపాయలు పందొమ్మిది లక్షల ముప్పైరెండువేల తొమ్మిది వందల నలబైమూడు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

2) శ్రీమతి గొట్టుముక్కల ఉషరాణి భర్త క్రిష్ణం రాజు పేరునగల ప.గో.జిల్లా, పాలకోడేరు మండలం, గొల్లల కోడేరు గ్రామంలోగల డోర్ నెం.1-56 దగ్గరలోని ఆర్ఎస్ నెం.308/6, ఆర్ఎస్ నెం.305లోగల నివాసిత సైటుగల 259.42 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి తాకట్టు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6లోని చెకూరి సాంబమూర్తికు చెందిన సైటు 51.2 అ.లు, దక్షిణం: 16అ.ల వెడల్పు లేఔట్ రోడ్-42.3అ.లు, పడమర: వత్సవాయి లక్ష్మి సురేఖకు చెందినసైటు, ఉత్తరం: గడిరాజు వెంకటరాజు సైటు-42.6అ.లు.

రిజర్వు ధర: రూ.70,04,340/- (రూపాయలు డెబ్బై లక్షల నాలుగువేల మూడువందల నలబై మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.7,00,434/- (రూపాయలు ఏడు లక్షల నాలుగు వందల ముప్పై నాలుగు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
8	**1) శ్రీ మద్ది మల్లికార్జున రావు (రుణగ్రహీత),** తండ్రి కామయ్య, ఆర్.ఎస్.నెం: 354/1, డోర్ నెం:7- 337, గౌతం ఇ.ఎం.స్కూల్ ఆవరణ, రాజీవ్ గృహకల్ప రోడ్, కాళికా దేవి టెంపుల్ దగ్గర, పాత జిఎన్‌టి రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, **2) శ్రీమతి మద్ది ఝాన్సీ లక్ష్మి (సహ-రుణగ్రహీత)**, భర్త మద్ది మల్లికార్జున రావు, ఆర్ఎస్ నెం.354/1, డోర్ నెం:7-337 దగ్గర, గౌతం ఇఎం స్కూల్ ఆవరణ, రాజీవ్ గృహకల్ప రోడ్, కాళికా దేవి టెంపుల్ దగ్గర, పాత జిఎన్‌టి రోడ్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. స్వాధీన స్వభావం/ స్వాధీనతారకం: లాంఛనప్రాయం	06.03.2024 నాటికి బకాయిలు: రూ.47,68,303.39/- (రూపాయలు నలబైఏడు లక్షల అరవైఎనిమిది వేల మూడువందల మూడు, ముప్పైతొమ్మిదిపైసలు మాత్రమే) ప్లస్ 06.03.2024 నుండి గృహ రుణం కొరకు లెక్కించని 10.70% మరియు హౌసింగ్ టాప్‌అప్ రుణం కొరకు 11.60% (2% పెనాల్ వడ్డీతోకలిపి) ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.	సైట్ & బిల్డింగ్‌గల ఆర్ఎస్ నెం.254/1, డోర్ నెం:7-337 దగ్గర, మంగళగిరి, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, గుంటూరు జిల్లా-522503, సైట్ యొక్క మొత్తం విస్తీర్ణం 366.23 చ.గ.లు లేదా 306.20చ.మీ.లు. సరిహద్దులు: తూర్పు వైపు: 4 చ.గ.ల వెడల్పు రోడ్డు(బజార్) 44.10, దక్షిణం వైపు: బజార్ -73.80, పడమర వైపు :మన్నెం అయ్యరు @ ముసలయ్య ఆస్తి 46.40, ఉత్తరం వైపు: అవ్వారు గిరి మోహనరావు ఆస్తి-71.02.

రిజర్వు ధర: రూ.1,10,00,000/- (రూపాయలు ఒకకోటి పదిలక్షలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.11,00,000/- (రూపాయలు పదకొండు లక్షలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: విశాఖపట్నం, ఫోన్: 8806216633/8985574483

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు
9	**మెసర్స్ అంజనాగ కన్స్ట్రక్షన్స్**, భాగస్వాములు 1) శ్రీ బిల్లా కనక రాజు, 2) శ్రీమతి బిల్లా కవిత, నివాస చిరునామా: డోర్ నెం.30-13-16, ఫ్లాట్ నెం.102, ఏఎన్ఆర్ రెసిడెన్సీ, మాధవ స్ట్రీట్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020. హామీదారు: 1) శ్రీ బిల్లా కనక రాజు, హామీదారు 2) శ్రీమతి బిల్లా కవిత, నివాస చిరునామా: డోర్ నెం.30-13-16, ఫ్లాట్ నెం.102, ఏఎన్ఆర్ రెసిడెన్సీ, మాధవ స్ట్రీట్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	31.04.2024 నాటికి బకాయిలు: రూ.57,61,145/- (రూపాయలు యాబైఏడు లక్షల అరవైఒకవేల ఒకవందనలబైఐదు మాత్రమే) ప్లస్ 31.01.2024 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం లెక్కించని/ తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు

1) మాధవ రోడ్డు, దాబా గార్డెన్స్, వార్డు నెం.13 బ్లాక్ నెం.41చే కవరుచేసినది అల్లిపురం వార్డు యొక్క టౌన్ సర్వే నెం.1452, గ్రేటర్ విశాఖపట్నం మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నెం.లు43& 44 పార్ట్‌పై నిర్మించిన ఏ ఎన్ఆర్ రెసిడెన్సీ యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100చ.అ.ల విస్తీర్ణపు కార్‌పార్కింగ్ మరియ గ్రౌండ్ ఫ్లోర్‌లోని 970చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.102తోసహా 597చ.గ.లు లేదా 499.16చ.మీ.లకుగాను 32చ.గ.లు లేదా 26.75చ.మీ.ల విడదీయలేని మరియు పేర్కొనబడిన విస్తీర్ణపు సైటు మొత్తం, పూర్తి సైటుకు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.43లో కొంత భాగం, శ్రీమతి బి.జయలక్ష్మికి చెందినది, దక్షిణం: 33 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.44 పార్ట్, ఉత్తరం: ప్లాట్ నెం.53 &54లో హోటల్ ప్రిన్స్. షెడ్యూలు-బి: గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.102 యొక్క సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: మెట్లు, లిఫ్ట్ మరియు ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ఫ్లాట్ నెం.103.

రిజర్వు ధర: రూ.51,50,150/- (రూపాయలు యాబైలక్షల యాబైవేల ఒకవంద యాబై మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.5,15,015/- (రూపాయలు ఐదులక్షల పదిహేను వేల పదిహేను మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

2) గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు పెందుర్తి సబ్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు విశాఖపట్నం జిల్లాలోని రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని చినముషిడివాడ గ్రామంలోని సర్వే నెం.165/ఎఫ్3, ఎఫ్5, ప్రశాంతి నగర్, రెవెన్యూ వార్డ్ నెం.72, పెందుర్తి మండలం, విశాఖపట్నం పరిధిలోగల ప్లాట్ నెం.22 తూర్పు భాగం కలిగిన 174.22 చ.గ.లు (145.670చ.మీ.లకు సమానమైన) విస్తీర్ణపు ఖాళీ ఇంటి ప్లాట్. పేర్కొన్న స్థలం కోసం ప్రస్తుతం ఉన్న సరిహద్దులు మరియు కొలతలు క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: గెడ్డ, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.22లో మిగిలిన భాగం ఇతరులకు చెందినది, ఉత్తరం: ప్రస్తుతం ఉన్న రోడ్డు (గతంలో విశాఖపట్నం కో-ఆపరేటివ్ సొసైటీ లేఅవుట్).

రిజర్వు ధర: రూ.27,87,200/- (రూపాయలు ఇరవైఏడు లక్షల ఎనబైఏడు వేల రెండువందలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.2,78,720/- (రూపాయలు రెండులక్షల డెబ్బైఎనిమిదివేల ఏడువందల ఇరవై మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
10	**1) మెసర్స్ ఎస్.వి.ఆర్ ట్రేడర్స్ (రుణగ్రహీత),** యజమాని: ఆళ్ల వీణా మాధవి, షాప్ నెం:25, కొత్త హోల్‌సేల్ మార్కెట్, పెట్రోల్ బంక్ దగ్గర, కాన్వెంట్ జంక్షన్, విశాఖపట్నం, ఆం.ప్ర- 530004. **2) శ్రీ ఆళ్ల రాజారావు (హామీదారు),** డోర్ నెం.45-2-60/27, రామచంద్ర నగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆం.ప్ర-530016. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	18.07.2021 నాటికి బకాయిలు: రూ.66,37,389/- (రూపాయలు అరవైఆరు లక్షల ముప్పైఏడువేల మూడువందల ఎనబైతొమ్మిది మాత్రమే) ప్లస్ ప్రివెలింగ్ రేటుతో దానిపై లెక్కించని వడ్డీ	**ఐటం నెం.1):** అక్కయ్యపాలెం ఏరియా, జివిఎంసి మరియు ద్వారకానగర్ ఎస్ఆర్ఓ పరిధిలోని దొండపర్తి గ్రామం, విశాఖపట్నం జిల్లా మరియు (డోర్ నెం.45-2-60/2/7) పరిధిలోని సర్వే నెం.40/6 సి పార్ట్‌చే కవరుచేసిన ప్లాట్ నెం.21 పార్ట్‌లోని 720చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో దానిపైగల ఆర్‌సిసి ఇంటితోసహా 87చ.గ.లు లేదా 72.74చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం. సరిహద్దులు: ఉత్తరం:ఎ రాజారావుకి చెందిన మిగిలిన ఆస్తి, దక్షిణం: ఆళ్ల సరస్వతి ఆస్తి, తూర్పు:30 అ.ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.22. **ఐటం నెం.2:** పాత సర్వే నెం.40 పార్ట్ చేకవరుచేసిన, కొత్త సర్వే నెం.40/6బి1/ఏ పార్ట్, అక్కయ్యపాలెం ఏరియా, దొండపర్తి గ్రామం, జివిఎంసి మరియు ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, విశాఖపట్నం జిల్లా పరిధిలోని ప్లాట్ నెం.21 పార్ట్‌లోని 850చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో దానిపైగల ఆర్‌సిసి ఇంటితోసహా 100చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం మరియు డోర్ నెం.45-2-60/2/7 సరిహద్దులు: ఉత్తరం: 24 అ.ల రోడ్డు, దక్షిణం: ఆళ్ల సరస్వతి ఆస్తి, తూర్పు: 30అ.ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.22 పార్ట్.

రిజర్వు ధర: రూ.1,23,67,000/- (రూపాయలు ఒకకోటి ఇరవైమూడు లక్షల అరవైఏడు వేలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.12,36,700/- (రూపాయలు పన్నెండులక్షల ముప్పైఆరువేల ఏడువందలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: సూర్యరావుపేట, ఫోన్: 7010231775/9047314485

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
11	**1) మెసర్స్ వీరమ్మ తల్లి ఫుడ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత),** 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.301, బ్లాక్ ఏ, అభ్యాస్ లేక్ వ్యూ రెసిడెన్సీ, నిజాంపేట్ విలేజ్, హైదరాబాద్-500090, తెలంగాణ. **2) శ్రీ గుజుల గణేష్ విష్ణు కుమార్ (డైరెక్టర్)** (రుణగ్రహీత & హామీదారు), 301, ఫ్లాట్ నెం.353, స్ట్రీట్ నెం.08, కాకతీయ హిల్స్, మాదాపూర్, హైదరాబాద్-500081 మరియు ఇక్కడ కుడా: డోర్ నెం.40-3/1-54, సత్యనారాయణ వీధి, ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్ ఎదురుగా, విజయవాడ-520010. **3) శ్రీ కొక్కిరాల సత్య ప్రసాద్ (డైరెక్టర్)** (రుణగ్రహీత & హామీదారు), 301, ఫ్లాట్ నెం.353, వీధి నెం.08, కాకతీయ హిల్స్ మాదాపూర్, హైదరాబాద్-500081 మరియు ఇక్కడ కుడా: ఫ్లాట్ నెం.301, ఏ-బ్లాక్, అబ్యాస్ లేక్ వ్యూ రెసిడెన్సీ, నిజాంపేట్-500090, **4) శ్రీ సుబ్బారావు గాజుల (హామీదారు),** డోర్ నెం.40-3/1-54, సత్యనారాయణ వీధి, ఫార్చ్యూన్ మురళీ పార్క్ హోటల్ ఎదురుగా, విజయవాడ-520010. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	29.01.2023 నాటికి బకాయిలు: రూ.65454722.51/- (రూపాయలు ఆరుకోట్ల యాబైనాలుగు లక్షల యాబైనాగువేల ఏడువందల ఇరవైరెండు &యాబైఒక పైసలు మాత్రమే), 26.09.2023 వరకు లెక్కించని వడ్డీ రూ.1474668.00 (రూపాయలు పద్నాలుగులక్షల డెబ్బైనాలుగువేల ఆరువందల అరవై ఎనిమిది మాత్రమే) మరియు 27.09.2023 నుండి దానిపైవడ్డీ 11.80% (2% పెనాల్ వడ్డీతోసహా) ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.	ఎన్‌టిఎస్ నెం.100, డోర్ నెం.40-3/1-54, అసిస్ట్ నెం.1073109544, సత్యనారాయణ వీధి, క్రిష్ణ నగర్, బ్లాక్ నెం.4, వార్డ్ నెం.29, ఆర్ వార్డ్ నం.11, ఎస్ఆర్ఓ పటమట విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా అధికార పరిధిలో 591.50 చ.గ.ల స్థలం, 591 1/2 చ.గ.లు లేదా 494.674చ.మీ.లకు సమానమైన స్థలంతో ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనంతో గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు అందులో రెవెన్యూ వార్డ్ నం.11, బ్లాక్ నెం.4, ఎన్‌టిఎస్ 100, మునిసిపల్ వార్డు నెం.29, పాత అసెస్‌మెంట్ నెం.13191, 9172, 6840, తదుపరి అసెస్‌మెంట్ నెం.26122ఎం, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073109544, కృష్ణా నగర్, లబ్బీపేట, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో కలదు. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ డి ఎల్ కృష్ణమూర్తి ఆస్తి, తూర్పు వైపు: శ్రీ ఎ.సీతారామయ్య మరియు ఇతరుల ఆస్తి, పడమర వైపు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం వైపు: మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర: రూ.8,500,0,000/- (రూపాయలు ఎనిమిది కోట్ల యాబై లక్షలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.85,00,000/- (రూపాయలు ఎనబైఐదు లక్షలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
12	**1) దేవి శ్రీ వేంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత),** యజమాని: అడపా శివప్రసాద రావు, ఆర్ అగ్రహారం, డోర్ నెం.24-8-14, కోనేరు రోడ్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522003. **2) అడపా శివప్రసాద రావు (రుణగ్రహీత)**, సాయి మల్లికార్జున అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం:404, 4వ అంతస్తు, 1వ లేన్, చుట్టుగుంట సెంటర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522004. **3) మానిడి వెంకట కోటేశ్వర రావు (హామీదారు)**, తండ్రి మామిడి ప్రభాకర రావు, డి.నెం:13-2-42, 1వ లైన్, గుంటూరు వారితోట, గౌడి మఠం దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. **4) జొన్నలగడ్డ మల్లేశ్వరి (హామీదారు),** భర్త రామ్మోహన్ రావు, డి.నెం:2-28-ఎ, తక్కెళ్ల పాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: లాంఛనప్రాయం	05.12.2023 నాటికి బకాయిలు: రూ.11426427/- (రూపాయలు ఒకకోటి పద్నాలుగులక్షల ఇరవైఆరువేల నాలుగువందల ఇరవైఏడు మాత్రమే) ప్లస్ 05.12.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం లెక్కించని/ తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	ఎస్ఆర్ గుంటూరు జిల్లా సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని గుంటూరు జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, రామచంద్రపురం అగ్రహారం, కోనేరు రోడ్డు, బండారువారి వీధి, లోని టిఎస్ నెం.518 గుంటూరు, పాత డోర్ నం.24-9-21,24-9-22 & 24-8-20, ప్రస్తుత డోర్ నం.24-8-14, పాత వార్డ్ నం.16, కొత్త వార్డ్ నం.28, బ్లాక్ నెం.8, పాత అసెస్‌మెంట్ నం.32152, కొత్త అసెస్‌మెంట్ నెం.1021098710 కలిగిన201చ.గ.లు లేదా 168.07చ.మీ.ల రోడ్డు విస్తారణ కోసం 26చ.గ.లు తీసిన తర్వాత నికరవిస్తీర్ణం 175చ.గ.ల విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసిరూఫ్ కలిగిన కమర్షియల్ బిల్డింగ్ ఈక్విటబుల్ తాకట్టు. మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: తూర్పు: ఆలపాటి సుబ్బారావు ఆస్తి, 50 అ.ల 9 అంగుళాలు, దక్షిణం: మున్సిపల్ రోడ్, 31 -0 అడుగులు, పడమర: అడపా వెంకట రమణ ఆస్తి, 24-0 అడుగులు, మళ్లీ దక్షిణం: డిటోవారి ఆస్తి, 12 అ.ల 3 అంగుళాలు, మళ్లీ పడమర: మున్సిపల్ రోడ్డు, 5అ.ల 10 అంగుళాలు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, 6 అ.ల 8 అంగుళాలు, మళ్లీ పడమర: మున్సిపల్ రోడ్డు, 24-0 అ.లు, మళ్లీ ఉత్తరం: ఆస్తి అడపా శ్రీనివాసరావు, 36 అ.ల 9 అంగుళాలు.

రిజర్వు ధర: రూ.8,500,0,000/- (రూపాయలు ఎనిమిది కోట్ల యాబై లక్షలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.85,00,000/- (రూపాయలు ఎనబైఐదు లక్షలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: మురళీనగర్, ఫోన్: 9583091214/7498776201

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
13	**1) శ్రీ లక్ష్మి ట్రేడర్స్ (రుణగ్రహీత),** యజమాని: శ్రీమతి కనక మహాలక్ష్మి వుప్పాల, నివాస చిరునామా: ఫ్లాట్ నెం.204, 2వ అంతస్తు, ఎస్ఆర్ ఎన్‌క్లేవ్, బాసర కాలేజీ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్, పిన్ 531162, షాప్ చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.5-48-7, మార్కెట్ స్ట్రీట్, తగరపు వలస, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్, పిన్ 531162, **2) శ్రీ. మంగరాజు వుప్పల (హామీదారు),** చిరునామా: నివాసచిరునామా: ఫ్లాట్ నెం.204, 2వ అంతస్తు, బాసర కళాశాల దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-పిన్531162, షాప్ చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.5-48-7, మార్కెట్ స్ట్రీట్, తగరపు వలస, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్, పిన్ 531162. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: భౌతికంగా	15.12.2023 నాటికి బకాయిలు: రూ.24,73,816/- (రూపాయలు ఇరవైనాలుగు లక్షల డెబ్బైమూడువేల ఎనిమిది వందల పదహారు మాత్రమే) ప్లస్ 05.12.2023 నాటి నుండి వర్తించు రేటు ప్రకారం లెక్కించని/ తదుపరి వడ్డీ ప్లస్ దానిపై ఖర్చులు & ఇతర వ్యయాలు	సంగివలస గ్రామం, భీమునిపట్నం మండలం, జివిఎంసి, ఎస్ఆర్ఓ భీమునిపట్నం పరిధి, విశాఖపట్నం జిల్లాలోని సర్వే నెం.48/1 నుండి 7 చే కవరుచేసిన అనిట్స్‌కాలేజ్ ఏరియా, బ్లాక్ నెం.42, వార్డు నెం.9, డోర్ నెం.7-42-22 దగ్గరలోని 256.213చ.గ.లు లేదా 213.444 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు మొత్తం. కొలతలు మరియుసరిహద్దుల కొలతలు: తూర్పు నుండి పడమర: 154 అ.లు లేదా 46.97 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 15 అ.లు లేదా 4.575 మీటర్లు, సరిహద్దులు: ఉత్తరం: ఉప్పల సత్యనారాయణకు చెందిన ఆస్తి, దక్షిణం: అక్రమణై అప్పలనాయుడు మరియు ఇతరులకు చెందిన స్థలం, తూర్పు: అక్రమణై అప్పలనాయుడు మరియు ఇతరులకు చెందిన స్థలం, పడమర: ఎన్‌హెచ్-5 రోడ్డు.

రిజర్వు ధర: రూ.80,50,000/- (రూపాయలు ఎనబై లక్షల యాబైవేలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.8,05,800/- (రూపాయలు ఎనిమిది లక్షల ఐదువేల ఎనిమిది వందలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: విజయవాడ, ఫోన్: 9502418098/9763002535

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు
14	**1) మెసర్స్ శ్రీ రామ ఆక్వా ట్రేడర్స్ (రుణగ్రహీత),** యజమాని. శ్రీ.కనుమూరి అచ్యుతసాయి ప్రసాద్ రామరాజు, తండ్రి తమ్మి రాజు, డోర్ నెం.5-85, బ్లాక్-బి, కురుమద్దాలి, పామర్రు కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521157. **2) శ్రీ కనుమూరి అచ్యుత సాయి ప్రసాద్ రామరాజు** తండ్రి తమ్మి రాజు, డోర్ నెం.26-14-3, సాయి శ్రీ అపార్ట్‌మెంట్-ఏ4, ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, బలుసుమూడి, శివరావుపేట, భీమవరం, ఆం.ప్ర-534202. **3) శ్రీ వాత్సవాయి శ్రీనివాస రాజు (హామీదారు),** తండ్రి సుబ్బరాజు, 27-3-85, నేతాజీ వీధి, శ్రీ రామ్‌పురం, భీమవరం, ఆం.ప్ర-534202& ఇక్కడ కుడా: సిల్వర్ స్ప్రింగ్స్ విల్లాస్ వద్ద, కాళ్ల దగ్గర, పెదమిరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: భౌతికంగా	02.03.2023 నాటికి బకాయిలు: రూ.3,93,53,052.35/- (రూపాయలు మూడుకోట్ల తొంబైమూడు లక్షల యాబైమూడువేల యాబైరెండు & ముప్పైఐదు పైసలు మాత్రమే), 01.03.2023 వరకు లెక్కించని వడ్డీ రూ.9,58,251.65/- (రూపాయలు తొమ్మిది లక్షల యాబైఎనిమిదివేల రెండువందల యాబైఒకటి& అరవైఐదు మాత్రమే) మరియు 02.03.2023 నుండి దానిపైవడ్డీ 14.55% (2% పెనాల్ వడ్డీతోసహా) ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.

ఐటెం నెం.1: టైటిల్ ఓనర్ పేరు: శ్రీ కనుమూరి అచ్యుత సాయి ప్రసాద రామరాజు తండ్రి తమ్మి రాజు. 1వ ఐటం: భీమవరం, మునిసిపల్ లిమిట్స్, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర లోని ఆర్.సర్వే నెం.92/4లోని ఎక 1.00 సెంట్ల పశ్చిమ వైపులోని 0.14 సెంట్ల విస్తీర్ణంలోని 535.13చ.గ.ల విస్తీర్ణం మొత్తం. సరిహద్దులు: డోర్ నెం.27-4-4, తూర్పు: కురిశెట్టి నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన స్థలం 108-8 అ.లు, దక్షిణం: రాజావీధి సైటు 41-6 అ.లు, పడమర: వేగేశ్న వెంకట సోమ రాజు 109 అ.ల ప్రహరి గోడ, ఉత్తరం: 47అ.ల దిగువన ఐటమ్ నెం.2లో సైట్.
ఐటెం నెం.2: భీమవరం, మున్సిపాలిటీ పరిమితులు, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్రలోని సర్వే నెం.లోని ఎక 1.00 సెంట్ల పశ్చిమవైపులోని 0.14 సెంట్ల విస్తీర్ణంలోని 55.87చ.గ.ల విస్తీర్ణం మొత్తం. సరిహద్దులు: డోర్ నెం.27-4-4, తూర్పు:కురిశెట్టి నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన స్థలం 24 అ.లు, దక్షిణం: 21-4 పైన ఐటమ్ నంబర్ 1లోని సైట్, పడమర: కవికొండల అన్నపూర్ణమ్మకు చెందిన సైటు 23-6 అ.లు, ఉత్తరం:మున్సిపల్ రోడ్ 20-8 అ.లు. ఐటెమ్ నెం.1 మరియు ఐటెమ్ నెం.2 యొక్క మొత్తం విస్తీర్ణం 591చ.గ.ల స్థలం, ఇందులో అవిభక్త 1/22 వాటా 26.86 చ.గ.లకు రెండు పడక గదుల ఫ్లాట్‌గల ఫ్లాట్ నెం.ఏ5తో కూడిన మొదటి అంతస్తులో ఫ్లింత్ ఏరియా 1000 చ.అ.లుగల ఎస్.వి.ఎస్.వి.వర్మహోమ్స్ అపార్ట్‌మెంట్ పేరుతోకలదు, తూర్పు:4అ.ల వెడల్పు ఉమ్మడి కారిడార్, ఫ్లాట్ నెం.ఏ4 వెస్ట్‌లోని సైటు, దక్షిణం: కవికొండల అన్నపూర్ణమ్మకు చెందిన సైటు, ఉత్తరం: రోడ్డు.

రిజర్వు ధర: రూ.13,00,000/- (రూపాయలు పదమూడు లక్షలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.1,30,000/- (రూపాయలు ఒకలక్షా ముప్పై వేలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

ఐటెం నెం.2: టైటిల్ ఓనర్ పేరు: శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు తండ్రి సుబ్బ రాజు: వెలివర్రు గ్రామం, ఉండి మండలం, ప.గో.జిల్లా లోని 4840చ.గ.లు లేదా ఎక 10.00 సెంట్ల పూర్తి విస్తీర్ణంలోని ఆర్ఎస్.నెం.135/3లోని 0.63 సెంట్ల విస్తీర్ణంనకుగాను 2274.80చ.గ.లు లేదా ఎక 0.47 సెంట్ల దక్షిణ వైపున విస్తీర్ణంతో, ఆర్ఎస్ నెం.135/2లోని ఎక 1.86 సెంట్ల విస్తీర్ణంనకుగాను ఎక 1.35 1/2 సెంట్ల దక్షిణ వైపునగల విస్తీర్ణంలోని 2562.2చ.గ.లు లేదా 0.53సెంట్ల తూర్పువైపుగల విస్తీర్ణం మొత్తం, సరిహద్దులుగా వున్నాయి: తూర్పు: ముదుండి సుందర రామరాజు భూమి కొంత విస్తీర్ణం మరియు ముదుండి రమావతి భూమి కొంత విస్తీర్ణం, దక్షిణం: కెనాల్ పోరం బోకుకు ఆనుకునిఉన్న మెయిన్ రోడ్, పడమర: దరఖాస్తుదారు ఆర్ఎస్ నెం.135/2 భూమి, ఉత్తరం: పాతపాటి సర్రాజు భూమి.

రిజర్వు ధర: రూ.1,12,50,000/- (రూపాయలు ఒకకోటి పన్నెండు లక్షల యాబైవేలు మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.11,25,000/- (రూపాయలు పదకొండు లక్షల ఇరవైఐదు వేలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

ఐటెం నెం.3: టైటిల్ ఓనర్ పేరు: శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు తండ్రి సుబ్బరాజు: గొల్లలకోడేరు గ్రామం, పాలకోడేరు గ్రామం, ప.గో.జిల్లాలోని సబ్ డివిజన్ ఆర్.ఎస్ నెం.118/1లోని ఆర్ఎస్ నెం.118 వద్దగల భీమవరం మున్సిపాలిటీ లిమిట్స్ సమీపంలోని పూర్తి విస్తీర్ణం 4.03సెంట్ల విస్తీర్ణంలోని ఎక1.88 సెంట్ల విస్తీర్ణంనకుగాను 6195.2 చ.గ.ల దక్షిణం వైపునగల విస్తీర్ణంలోని 726చ.గ.ల మిడిల్ స్థలవిస్తీర్ణం మొత్తం, సరిహద్దులుగా వున్నాయి:డోర్ నెం.4-19 దగ్గర: తూర్పు: జాయింట్ పాసేజ్, దక్షిణం: విఎస్‌విఎస్ వర్మ, పడమర: వత్సవాయి సుబ్బరాజు కమల ఎడ్యుకేషనల్ సొసైటీ స్థలం, ఉత్తరం: కట్టా జయలక్ష్మి స్థలం.

రిజర్వు ధర: రూ.98,01,000/- (రూపాయలు తొంబైఎనిమిది లక్షల ఒకవెయ్యి మాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.9,80,100/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనబైవేల ఒకవంద మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

బ్రాంచ్ & సంప్రదించు వివరాలు: గుంటూరు, ఫోన్: 855072007/9704691763

క్ర సం.	రుణగ్రహీత(లు), హామీదారులు	మొత్తం బకాయిలు	ఆస్తి వివరాలు
15	**1) మెసర్స్ విఎస్ఎస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్,** డోర్ నెం.145/1సి, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు 522619, ఇమెయిల్: **venku.vssoil@gmail.com**, **2) శ్రీ.మాదాల వెంకటేశ్వర్లు, (మేనేజింగ్ పార్ట్నర్),** ఇ.నెం.4-263, 3వ లైను, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522616. **3) శ్రీ. కాతినేని సుభాష్ చంద్రబోస్, (మేనేజింగ్ పార్ట్నర్)** తండ్రి వీర ప్రసాదరావు, ఇ.నెం.3-164, 6వ లేన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -522616, మరియు ఇక్కడ కూడా :ఫ్లాట్ నెం.201, అనంత లక్ష్మీ నిలయం, 2వ లేన్, సిఆర్ పురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522616. **4) శ్రీ చందల్లూరి సుబ్బ రావు (భాగస్వామి),** ఇ.నెం.8-34, జిటి రోడ్ దగ్గర, గణపవరం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616, **5) శ్రీమతి మందాల కృష్ణవేణి (పార్ట్నర్),** ఇ.నెం.4-263, 3వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **6) శ్రీమతి అడుసుమల్లి సంపూర్ణ (పార్ట్నర్),** ఇ.నెం.-263, 3వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **7) పర్చూరి సుబ్బా రావు (పార్ట్నర్),** తండ్రి నర్సయ్య, ఫ్లాట్ నెం.201, అనంత లక్ష్మీ నిలయం, 2వ లేన్, సి ఆర్ పురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-522616. అలాగే ఇక్కడ: ఇ.నెం.1060, నాదెండ్ల గ్రామం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర, **8) శ్రీమతి మాదాల వెంకటమ్మ (హామీదారు),** ఇ.నెం.4- 263, 3వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522616, **9) శ్రీమతి అడుసుమల్లి లక్ష్మీ నారాయణమ్మ,** (హామీదారు), ఇ.నెం.4-263, 3వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522616. స్వాధీన స్వభావం/ స్వాధీనతా రకం: భౌతికంగా	రూ.1,66,71,448.66 (రూపాయలు ఒకకోటి అరవైఆరులక్షల డెబ్బైఒకవేల నాలుగు వందలనలబై ఎనిమిది &ఆరవైఆరు పైసలుమాత్రమే), 15.04.2021 వరకు లెక్కించని వడ్డీ రూ.499577/- (రూపాయలు నాలుగులక్షల తొంబైతొమ్మిదివేల ఐదువందల డెబ్బైఏడు మాత్రమే) మరియు 16.04.2021 నుండి దానిపైవడ్డీ 14.75% (2% పెనాల్ వడ్డీతో సహా) ప్లస్ వ్యయాలు & ఇతర చార్జీలు.	1) గణపవరం గ్రామం & పంచాయితీ, నాదెండ్ల మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో, ఉప జిల్లా చిలకలూరిపేట పరిధిలోని ఎక 1.39 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భూమి మరియు డోర్ నెం.145-1సి మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: వెండీస్ ల్యాండ్, తూర్పు: పర్చూరి సుబ్బారావు ఉమ్మడి మార్గంగా వదిలివేసిన స్థలం, దక్షిణం: చెరుకూరి సుబ్బారావు భూమి, పడమర: కాట్రు రోశయ్య భూమి. 2) గణపవరం గ్రామం & పంచాయితీ, నాదెండ్ల మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో, ఉప జిల్లా చిలకలూరిపేట పరిధిలోని ఎక 0.86 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భూమి మరియు డోర్ నెం.145-1ఏ మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: కాటా సుబ్బారావు భూమి, తూర్పు: పర్చూరి సుబ్బారావు ఉమ్మడి మార్గంగా వదిలివేసిన భూమి, దక్షిణం:వెండి భూమి, పడమర: మాదాల వెంకటమ్మ భూమి. 3) గణపవరం గ్రామం & పంచాయితీ, నాదెండ్ల మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో, ఉప జిల్లా చిలకలూరిపేట పరిధిలోని ఎక 0.24 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భూమి మరియు డోర్ నెం.145-1ఏ ఆఫ్ 145-1 మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: కాటా సుబ్బారావు భూమి, తూర్పు: విఎస్ఎస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ భూమి, దక్షిణం: కాట రోశయ్య భూమి, పడమర: కాటా ఆదినారాయణ భూమి. 4) గణపవరం గ్రామం & పంచాయితీ, నాదెండ్ల మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో, ఉప జిల్లా చిలకలూరిపేట పరిధిలోని ఎక 016 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భూమి మరియు డోర్ నెం.145-1ఏ ఆఫ్ 145-1 మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: సర్కార్ డొంక, తూర్పు: కిదాంబి ప్రసన్న లక్ష్మి భూమి, దక్షిణం: వెండీస్ ల్యాండ్, పడమర: విఎస్ఎస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ భూమి. 5) గణపవరం గ్రామం & పంచాయితీ, నాదెండ్ల మండలం, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో, ఉప జిల్లా చిలకలూరిపేట పరిధిలోని ఎక 0.25 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భూమి మరియు డోర్ నెం.145-1సి ఆఫ్ 145-1 మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: వెండీ జాయింట్ పాత్, తూర్పు: విజయ శారద డెలింట్ సీడ్ మిల్స్ భూమి, దక్షిణం: చెరుకూరి సుబ్బారావు భూమి, పడమర: విఎస్ఎస్ ఆయిల్ ట్రేడింగ్ మిల్స్ భూమి. మొత్తం విస్తీర్ణం= ఎక 1.39 సెంట్లు + ఎక 0.86 సెంట్లు + ఎక 0.24 సెంట్లు + ఎక 0.16 సెంట్లు + ఎక 0.25 సెంట్లు = ఎక 2.90 సెంట్లు.

రిజర్వు ధర: రూ.1,29,24,259/- (రూపాయలు ఒకకోటి ఇరవైతొమ్మిది లక్షల ఇరవైనాలుగువేల రెండు వందల యాబైతొమ్మిదిమాత్రమే)
ధరావత్తు (ఈఎండి): రూ.12,92,426/- (రూపాయలు పన్నెండులక్షలతొంబైరెండువేల నాలుగువందల ఇరవైఆరు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/- (రూపాయలు ఇరవైఐదు వేలు మాత్రమే)

గోదావరిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి రూ.5 లక్షల సాయం

- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గోదావరిలో గల్లంతైన యువకుడి కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా గంటిపెదపూడి వద్ద గోదావరి నదిలో జరిగిన బోటు ప్రమాదంలో పి.గన్నవరానికి చెందిన విజయ్ అనే యువకుడు గల్లంతైన విషయం తెలిసిందే. నదిలో వరద ఉధృతి తగ్గేంత వరకు లంక గ్రామ ప్రజలు, గోదావరి పరివాహక ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు.

ఆ డ్రగ్స్ కంటైనర్ ఏమైంది ? : బొత్స

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

మాట్లాడుతున్న బొత్స

ఈ ఏడాది మార్చి 20న బ్రెజిల్ నుంచి సుమారు రూ.25 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌తో విశాఖ పోర్టుకు వచ్చి పట్టుబడిన కంటైనర్ ఏమైందని రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. విశాఖ ఎంవిపి కాలనీలోని వైసిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు కంటైనర్‌పై సిబిఐ, ఇంటర్‌పోల్ సంస్థలు ఆపరేషన్ గరుడ పేరుతో దాడులు నిర్వహించారని, కంటైనర్‌లోని డ్రగ్స్ అధికారంలో ఉన్న వైసిపి నేతలకు చెందినవని అప్పట్లో కొందరు తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. తదుపరి అది బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి బంధువులకు చెందిన సంధ్యా మెరైన్ ఎక్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీకి చెందినదిగా అధికారులు ప్రకటించారని గుర్తుచేశారు. ఎన్నికల అనంతరం టిడిపి కూటమి నాయకులు ఆ డ్రగ్స్ విషయంపై నోరు మెదపడంలేదని, అధికారులు ఆ కేసు ఏమైందో సమాచారం ఇవ్వడంలేదని తెలిపారు. దీనిపై శాసనసభలో ఉత్తరాంధ్రకు చెందిన సభ్యులు ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. విశాఖలో భూకబ్జాలు, దసపల్లా భూముల అన్యాక్రాంతంపై ప్రెస్‌మీట్ పెట్టి విమర్శిస్తున్నారని, వాస్తవానికి విశాఖపట్నంలో భూ కుంభకోణాలపై గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే సిట్ ఏర్పాటు చేశారని అన్నారు. ఆ నివేదికను బట్టబయలు చేయాలని కోరారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తాను పలుమార్లు సిట్ నివేదిక బయట పెట్టేందుకు ప్రయత్నించినా అది సాధ్యం కాలేదని తెలిపారు.

ప్రపంచీకరణ విధానాల వల్లే అప్పులు

- హామీల అమలు కోసం పోరాడాలి
- రాష్ట్ర విద్యా సదస్సులో ఆర్థిక విశ్లేషకులు వి.రాంభూపాల్

సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్థిక విశ్లేషకులు వి. రాంభూపాల్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచీకరణ విధానాల వల్లే అప్పులు పెరిగిపోతున్నాయని ఆర్థిక విశ్లేషకులు వి.రాంభూపాల్ అన్నారు. 'రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రం - వాస్తవాలు' అనే అంశంపై యుటిఎఫ్ ఆధ్వర్యాన రాష్ట్ర విద్యా సదస్సు ఆదివారం వైఎస్ఆర్ జిల్లా కడపలోని ఎస్.వి.ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా అధ్యక్షతన జరిగిన సదస్సులో రాంభూపాల్ మాట్లాడుతూ.. టిడిపి కూటమి విడుదల చేసిన ఆర్థిక శ్వేత పత్రం వాస్తవాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. విభజన సందర్భంగా ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం, రాజధానికి నిధులు ఇవ్వని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఈ శ్వేత పత్రంలో దోషిగా చూపించకపోవడం సిగ్గుచేటన్నారు. 2014-19లో అద్భుతమైన అభివృద్ధి జరిగినట్లు శ్వేత పత్రంలో పేర్కొన్నారని.. రాజధాని, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ ఇవ్వకుండా ఎలా అభివృద్ధి చెందిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రపంచీకరణ విధానాలు, విభజన హామీలు అమలు చేయని బిజెపి వైఖరి గురించి శ్వేతపత్రంలో ప్రస్తావించకపోవడం దారుణం అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాజధానికి రూ.15 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించలేదని, వివిధ సంస్థల ద్వారా ఇప్పిస్తామని మాత్రమే చెప్పారని ప్రజలు గమనించాలన్నారు. 'ప్రత్యామ్నాయ విద్యా విధానం'పై యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల విలీనం నష్టదాయకంగా మారాయని తెలిపారు. విద్యారంగ సంస్కరణలను తక్షణమే రద్దు చేసి ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ నిర్మించాలని కోరారు. జిఒ నంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. హక్కులు, బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని కోరారు. సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అకాడమిక్ కేలండర్ ప్రకటించాలి

రాష్ట్ర ప్రభుత్వం అకాడమిక్ కేలండర్‌ను ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్ కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. జిఒ నంబర్ 117 రద్దు చేసి ఉపాధ్యాయుల సంఖ్య పెంచాలని, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలని కోరారు. కో-ఆర్డినేషన్ కమిటీ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి, పర్యవేక్షణ పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు.

తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగేలా చూడాలని కోరారు. పాఠశాలల పరిరక్షణ వైపు ప్రభుత్వం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, తదితరులు పాల్గొన్నారు.

చేతిన కంచం, నెత్తిన తట్ట పెట్టుకుని నిరసన తెలుపుతున్న గిరిజనులు

'ఉపాధి' కల్పించాలని వినూత్న నిరసన

ప్రజాశక్తి - కొత్తకోట (అనకాపల్లి జిల్లా)

తమకు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా రావికమతం మండలం టి అర్జాపురం శివారు పాత కొట్నాబిల్లి గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన చేతిలో కంచం, నెత్తిన తట్ట పెట్టుకుని గిరిజన కార్మికులు వినూత్నరీతిలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కె గోవిందరావు, నాయకులు పాడి బెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలో సుమారు 130 మంది రెండు గ్రూపులుగా సీతమ్మ చెరువులో మూడు వారాలపాటు పనులు చేశారని, రెండు నెలలు కావొస్తున్నా వారికి ఉపాధి కూలి అందలేదని తెలిపారు. పనులను పర్యవేక్షిస్తున్న వారిని అడిగితే 'ఉపాధి' కార్డుల్లో పేర్లు లేనందున మస్తర్లు వేయలేదని చెబుతున్నారన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం ఫారెస్ట్ పట్టా కలిగిన భూముల్లో 150 రోజులు పని కల్పించాలని, కానీ ఆ విధంగా జరగడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి పనులు కల్పించాలని, వలసలను నివారించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ వలసయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు, జగన్ ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర అప్పులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. విజయవాడలోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్వేతపత్రంలో చంద్రబాబు రూ.9,74,000 కోట్లు రాష్ట్ర అప్పు అని చెప్పగా, జగన్ రూ.7,48,000 కోట్లు అని ప్రకటించారని తెలిపారు. టిడిపి నేత, ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు రూ.14 లక్షల కోట్లు అప్పు ఉందని చెబితే, వైసిపి నేత, ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మరో లెక్క చెప్పారని పేర్కొన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో దివాళా తీయించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని చంద్రబాబు పొగడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నీతి ఆయోగ్ సమావేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మోడీని చంద్రబాబు అభినందించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇచ్చిన రూ.15 వేల కోట్లు గ్రాంటా? రుణమా? అనేది స్పష్టత లేదన్నారు. గ్రాంట్‌గా ఇవ్వాలని మోడీని చంద్రబాబు అడగలేకపోతున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఏమిస్తారో కేంద్రం చెప్పలేదన్నారు.

మదనపల్లెలో వెయ్యి ఎకరాల పేదల భూములు ఆక్రమణకు గురయ్యాయని అన్నారు. బద్వేలులో 30 వేల ఎకరాల భూములను వైసిపి నాయకులు కబ్జా చేశారని తెలిపారు. భూ దందాలకు వ్యతిరేకంగా బద్వేలులో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన ధర్నా కూడా చేశామని అన్నారు. రాష్ట్రంలో భూ కబ్జాలు, అన్యాక్రాంతమైన భూములు, భూ దందాలపై సీనియర్ ఐఎఎస్ అధికారితో సమగ్ర విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

1న మడకశిరలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో పర్యటించనున్నారు. మడకశిర మండలంలోని గుండుమల గ్రామంలో ఎస్‌సి కాలనీలో జులై నెల సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అనంతరం అదే గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్‌కు సంబంధించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళగిరిలోని పెనుమాక గ్రామంలో నిర్వహించని సంగతి తెలిసిందే.

పెట్టుబడులకు అపార అవకాశాలు

- బిఇఇ కార్యదర్శి మిలింద్ దేవ్‌రా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంధన సామర్థ్య రంగంలో పెట్టుబడులు ఆహ్వానించేందుకు దక్షిణాది రాష్ట్రాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బిఇఇ) కార్యదర్శి మిలిందర్‌దేవ్‌రా తెలిపారు. బిఇఇలో అమలు చేస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమం దేశంలోని సహజ వనరుల సంరక్షణకు కీలకంగా వ్యవహరించనుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌లా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఎపి రాజధాని అమరావతిలో పెట్టుబడులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎపి సహా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అన్ని స్టేట్ డిజిగ్నేటెడ్ ఏజెన్సీలపై ఇంధన సామర్థ్యం, మిషన్‌లైఫ్ లక్ష్యాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక రంగంతో పాటు పట్టణాభివృద్ధి, నిర్మాణం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే అపారమైన సామర్థ్యాల్ని సొంతం చేసుకోవడంతో పాటు రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు పొందేందుకు అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఇంధన సామర్థ్యం, విద్యుదీకరణలో వార్షిక పెట్టుబడులను 2030 నాటికి 1.5 ట్రిలియన్లకు పెంచేందుకు ప్రపంచ మార్కెట్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బిఇఇ అవలంభించిన ఇంధన శక్తి సామర్థ్య చర్యల ద్వారా రూ.1,60,721 కోట్ల విలువైన ప్రయోజనాల్ని భారత్ పొందిందని పేర్కొన్నారు. ఇదే సమయంలో కర్బన ఉద్గారాలను కూడా గణనీయంగా తగ్గించడంతో పాటు దేశ స్థిరమైన ఆర్థికాభివృద్ధి లక్ష్యాలకు దోహదం చేశాయని తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లను ఆకర్షించేలా అద్భుత వనరులున్న రాష్ట్రంగా ఎపి గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాజధాని అమరావతితోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇంధన వనరుల పొదుపు సామర్థ్య నిర్వహణలో భాగంగా ఎపి ప్రభుత్వం బిఇఇకి అందిస్తున్న సహాయ సహకారాలు అద్భుతమని వెల్లడించారు.

బ్రాంచి & సంప్రదించాల్సిన వివరాలు: గుంటూరు 8555072007/ 9704691763			
16	**ఖాతా నం.1.1)** శ్రీ షేక్ మహ్మద్ ఫయాజ్ (రుణగ్రహీత), నివాస చిరునామా: 19-7-387, సంగడిగుంట, 5వ లైన్, గుంటూరు-522003. 2) శ్రీమతి షేక్ రహెమూన్ (రుణగ్రహీత), నివాస చిరునామా: 19-7-387, సంగడిగుంట, 5వ లైన్, గుంటూరు-522003.	1) రూ. 56,61,310/- (రూపాయలు యాభై ఆరు లక్షల అరవై ఒక వేల మూడు వందల పది మాత్రమే) ప్లస్ 01.10.2023 నుండి వర్తించు అమలుచేయని వడ్డీ, 01.10.2023 నుండి వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు& ఇతర వ్యయాలు.	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, పెరెచర్ల గ్రామ పంచాయతీ ఏరియా, కైలాస గిరి రోడ్, శ్రీకాంత్ స్టోన్ క్రషర్స్ దగ్గర, ఉద్యోగ్ నగర్, పెరిచెర్ల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు, డోర్ నం.564, 40అ.ల వెడల్పు రోడ్, విస్తీర్ణం 4840చ.గ.లను ప్లాట్లుగా విభజించి, ఐటెం నం.1- పడమర భాగం విస్తీర్ణం 217చ.గ.ల ఖాళీ నివాసిత సైటు, 502చ.గ.లకుగాను ప్లాట్ నం.15,లోగల భాగం మొత్తం. సరిహద్దులు: ఉత్తరం వైపు: తోటకూర రమాదేవికు చెందిన ఆస్తి-40.0అ.లు, తూర్పు వైపు: 2వ ఐటెం సైటు వైపు, పడమర: ప్లాట్ నం.13లో ప్లాన్‌సైటు ప్రకారం-45.9అ.లు, దక్షిణం వైపు: ప్లాట్ నం.14లో ప్లాన్ సైటు ప్రకారం-40.0అ.లు, ఈ సరిహద్దుల్లో 217.5సెంట్లు లేదా 181.85చ.మీ.ల ఖాళీ నివాస సైటు మాత్రమే. ఐటెం నం.2- ప్లాట్ నం.15/ఎస్ లో 502చ.గలకుగాను 284.5చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ నివాసిత స్థలము. సరిహద్దులు: ఉత్తరం వైపు: తోటకూర రమాదేవికు చెందిన ఆస్తి-49.0అ.లు, తూర్పు వైపు: డొంక రోడ్-59.6అ.లు, పడమర వైపు: 1వ సైటు-52.2అ.లు, దక్షిణం వైపు: ప్లాన్ సైటు ప్రకారం ప్లాట్ నం.14-42.9అ.లు, ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 284.5 సెంట్లు లేదా 237.87చ.మీ.ల ఖాళీ నివాస సైటు మాత్రమే. రెండు ఐటెంల మొత్తం 502చ.గ.లు మరియు 419.72చ.మీ.ల ఖాళీ నివాసిత సైటు.
	ఖాతా నం.2. 1) మెసర్స్ హుమైరా రైస్ ఆయిల్ ట్రేడర్స్ (రుణగ్రహీత), చిరునామా: 68-3-327, కబడి గూడెం, సంగడిగుంట, గుంటూరు-522003. యజమానురాలు: శ్రీమతి షేక్ రహెమూన్, నివాస చిరునామా: 19-7-387, సంగడిగుంట, 5వ లైన్, గుంటూరు-522003. శ్రీ షేక్ మహ్మద్ ఫయాజ్ (రుణగ్రహీత), నివాస చిరునామా: 19-7-387, సంగడిగుంట, 5వ లైన్, గుంటూరు-522003.	2) రూ. 9,72,920/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల ఇరువై మాత్రమే) ప్లస్ 07.09.2023 నుండి వర్తించు అమలుచేయని వడ్డీ, 07.09.2023 నుండి వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు& ఇతర వ్యయాలు.	
	స్వాధీనతా స్వభావం/ స్వాధీనతా రకం: భౌతికం		
రిజర్వు ధర: రూ.20,08,000/- (ఇరువై లక్షల ఎనిమిది వేలు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.2,00,800/- (రెండు లక్షల ఎనిమిది వందలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)			
బ్రాంచి& సంప్రదించు వివరాలు: తుల్లూర్ 8080278787			
17	**ఖాతా నం.1.** శ్రీ దామర్ల శివ కుమార్, తండ్రి సాంబశివ రావు, డోర్ నం.1-294, పెదపరిమి, తుల్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522236. సహ-రుణగ్రహీత: శ్రీమతి దామర్ల నిర్మల, భర్త శివ కుమార్, డోర్ నం.1-294, పెదపరిమి, తుల్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522236.	బకాయి మొత్తాలు 05.08.2021 నాటికి రూ.10,08,336/- (రూపాయలు పది లక్షల ఎనిమిది వేల మూడు వందల ముప్పై ఆరు మాత్రమే) ప్లస్ 05.08.2021 నుండి వర్తించు అమలుచేయని వడ్డీ/ వర్తిచబడు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు.	గుంటూరు జిల్లా, తాడికొండ సబ్-డిస్ట్రిక్ట్, తుల్లూరు రెవెన్యూ మండలం, పెదపరిమి గ్రామంలో, డోర్ నం.372/ఏ, పెదపరిమి గ్రామం, బ్లాక్ నం.3, డోర్ నం.32, విస్తీర్ణం 91చ.గ.ల ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: ఉత్తరం: అక్కల ఇందిర కు చెందిన గోడ-31'-6", దక్షిణం: నేరెళ్ల పుల్లయ్య ల్యాండ్ 24'-0", తూర్పు: పంచాయత్ బజారు 30'-0", పడమర: మున్నంగి కృష్ణా రెడ్డి ఇంటి గోడ-29'.3".
	ఖాతా నం.2. చంద్రిక క్లాత్ & ఫ్యాన్సీ స్టోర్స్, కేరాఫ్ దామర్ల శివ కుమార్, తండ్రి సాంబశివ రావు,నం.1-294, పెదపరిమి, తుల్లూరు మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522236.	బకాయి మొత్తాలు 26.03.2021 నాటికి రూ.7,81,162/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఒక వేల నూటా అరవై రెండు మాత్రమే) ప్లస్ 05.08.2021 నుండి వర్తించు అమలుచేయని వడ్డీ/ వర్తిచబడు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు.	
	స్వాధీనతా స్వభావం/స్వాధీనతా విధానం: భౌతికం		
రిజర్వు ధర: రూ.22,00,000/- (ఇరువై రెండు లక్షలు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.2,20,000/- (రెండు లక్షల ఇరువై వేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)			
బ్రాంచి& సంప్రదించు వివరాలు: విశాఖపట్నం 8806216633/ 8985574483			
18	1. శ్రీ భూపతి శ్రీనివాస్ (రుణగ్రహీత), నివాసం: ఫ్లాట్ నం.410, "వసంతస్ గ్యాలరీ సిట్యూవ్ట్" ప్లాట్ నం.47 నుండి 64, సర్వే నం.1/3, ఎల్‌పి నం.8-95, శక్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా, సిద్ధార్థ నగర్, వడ్లపూడి గ్రామం& మండలం, విశాఖపట్నం జిల్లా, ఆం.ప్ర.-530046. 2. శ్రీమతి భూపతి సింధు (సహ-రుణగ్రహీత), నివాసం: ఫ్లాట్ నం.410, "వసంతస్ గ్యాలరీ సిట్యూవ్ట్" ప్లాట్ నం.47 నుండి 64, సర్వే నం.1/3, ఎల్‌పి నం.8-95, శక్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా, సిద్ధార్థ నగర్, వడ్లపూడి గ్రామం& మండలం, విశాఖపట్నం జిల్లా, ఆం.ప్ర.-530046.	ఇంటి రుణం రూ.43,59,833/- (రూపాయలు నలభై మూడు లక్షల యాభై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై మూడు మాత్రమే) ప్లస్ 31.05.2023 నాటికి అమలుచేయని వడ్డీ రూ.2,79,046/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల నలభై ఆరు మాత్రమే) మరియు 01.06.2023 నుండి వర్తించు 2% పెనల్ వడ్డీతో 1 1.45%తో దానిపై వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు ఏవేని, ఖర్చులు మరియు ఏవేని వ్యయాలు. 2 టాప్ అప్‌లోడ్ రూ.17,58,804/- (రూపాయలు పదిహేడు లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల నాలుగు మాత్రమే) 31.05.2023 నాటికి రూ.58,426/- (రూపాయలు యాభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరువై ఆరు మాత్రమే) మరియు 01.06.2023 నుండి వర్తించు 12.70% (2% పెనల్ వడ్డీతోసహా)తో దానిపై వడ్డీ ప్లస్ వ్యయాలు మరియు ఇతర చార్జీలు ఏవేని ఖర్చులు& ఏవేని వ్యయాలు.	విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వడ్లపూడి గ్రామం, యొక్క ప్రస్తుతం వార్డు నం.58లో సిద్ధార్థ నగర్ వైపు సర్వే నం.1/3 ద్వారా కవరైన ఎల్.పి.నం.8/95 లో ఏ.పి.ఎస్.సి.సి. ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, విశాఖపట్నం వద్దగల ప్లాట్ నం.లు 47,48, 49,50,51,52,53,54,55,56,57,58,59,60,61,62,63&64 గా "వసంత ఆఫ్ గ్యాలెక్సి సిటీ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్ లో 100చ.అ.ల ఒక కార్ పార్కింగ్ స్పేస్ మరియు నాల్గవ అంతస్తులో డోర్ నం.31-32-43/5/1, అసెస్మెంట్ నం.1086554835 గా 1700చ.అ.లు (ఉమ్మడి ఏరియా & బాల్కనీలుతోసహా) ప్లింత్ ఏరియాతో ఫ్లాట్ నం.410తోపాటు 3583.55చ.గ.లు లేదా 2996.295 చ.మీ.ల విస్తీర్ణంలకుగాను 1801.43 చ.లకుగాను 60.68చ.గ.లు లేదా 50.73చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& సూచించజాలని ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: 33'అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: 33'అ.ల వెడల్పు రోడ్డు, పడమర: 33'అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 33'అ.ల వెడల్పు రోడ్డు, **షెడ్యూలు-బి:** సెల్లార్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్‌తో సదరు భవనం యొక్క సదుపాయాలు& ఉమ్మడి ఏరియాలో విడదీయలేని భాగంతో షెడ్యూలు -ఎ లో 60.68తోపాటు షెడ్యూలు-ఎ లో వివరించిన సూపర్ నిర్మాణ ఏరియా 1700చ.అ.లు. సరిహద్దులు: డీడ్ విస్తీర్ణం ప్రకారం నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నం.410, తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, లిఫ్టు, పడమర: ఫ్లాట్ నం.408, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, ఫ్లాట్ కు సరిహద్దులు: వాస్తవ విస్తీర్ణం ప్రకారం: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, లిఫ్టు, పడమర: ఫ్లాట్ నం.409 & ఒపెన్ టు స్కై, లిఫ్టు, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.
	స్వాధీనతా స్వభావం/స్వాధీనతా విధానం: భౌతికం		
రిజర్వు ధర: రూ.53,04,000/- (యాభై మూడు లక్షల నాలుగు వేలు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.5,30,400/- (ఐదు లక్షల ముప్పై వేల నాలుగు వందలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)			
బ్రాంచి& సంప్రదించు వివరాలు: ఒంగోలు, 8805078956			
19	1) మెసర్స్ అనిత ట్రేడర్స్ (రుణగ్రహీత), యజమానురాలు: శ్రీమతి నట్టల అనిత, కొత్త మార్కెట్ దగ్గర, ఒంగోలు-పిన్: 523001. 2) శ్రీ నట్టల శ్రీనివాస రావు (హామీదారు), గంగ చెరువు దగ్గర, గద్దలగుంట, ఒంగోలు-పిన్: 523001.	బకాయి మొత్తాలు 03.02.2024 నాటికి రూ.37,83,622/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఇరువై రెండు మాత్రమే) ప్లస్ 03.02.2024 నుండి వర్తించు అమలుచేయని వడ్డీ/ వర్తిచబడు రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు.	ప్రకాశం జిల్లా, ఒంగోలు, అగ్రహారం రోడ్, బి.సి. ఎంప్లాయిస్ లేఔట్ దగ్గర, సర్వే నం.101/5 (పాత) సర్వే నం.101/8(కొత్త), ప్లాట్ నం.58, అన్నవరప్పాడు గ్రామం, మున్సిపల్ వార్డు నం.6, 6వ బ్లాక్, ఒంగోలు, 2240చ.అ.లు లేదా 248.8/9 చ.గ.లు లేదా 31 గడీలు 8చ.అ.లు లేదా 208.992చ.మీ.ల విస్తీర్ణంతో శ్రీ నట్టల శ్రీనివాస రావు పేరున 248.88చ.గ.ల ఖాళీ సైటు యొక్క ఈక్విటేబుల్ తాకట్టు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.57-64అ.లు, తూర్పు వైపు: ప్లాట్ నం.77-35అ.లు, పడమర వైపు: 30అ.ల వెడల్పు రోడ్డు-35 అ.లు, దక్షిణం వైపు: ప్లాట్ నం.58ఎ సైటు-64అ.లు
	స్వాధీనతా స్వభావం/స్వాధీనతా విధానం: భౌతికం		
రిజర్వు ధర: రూ.14,90,000/- (యాభై పద్నాలుగు లక్షల తొంభై వేలు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.1,49,000/- (ఒక లక్ష నలభై తొమ్మిది వేలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)			
బ్రాంచి& సంప్రదించు వివరాలు: విజయనగరం, 7382282362			
20	1) శ్రీ బొంతలకోటిపూర్ణ చంద్ర రావు, డోర్ నం.7-69/1, శ్రీనివాస కాలనీ, శృంగవరపు కోట, విజయనగరం-535145. 2) శ్రీమతి నౌదాసరి లావణ్య, డోర్ నం.7-69/1, శ్రీనివాస కాలనీ, శృంగవరపు కోట, విజయనగరం-535145. 3) శ్రీ చిప్పడ గంగరాజు, డోర్ నం.6-52, చిప్పడ వీధి, వీరాభ్రపురం, ములగపాకవానిపాలెం, విజయనగరం-535183.	బకాయి మొత్తాలు 27.06.2023 నాటికి రూ.29,73,290.53పై.లు (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల తొంభై మరియు యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ అమలుచేయని వడ్డీ/ వర్తిచబడు రేటు ప్రకారం తదుపరి వడ్డీ.	ఎస్ఆర్ఓ శృంగవరపు కోట & విజయనగరం జిల్లా, శృంగవరపు కోట గ్రామం& మండలం,, సర్వే నం.450, బ్లాక్ నం.1, డోర్ నం.11-13/2, అసెస్మెంట్ నం.4929, కరెంట్ మీటర్ నం. 5432 ద్వారా కవరైన, 988చ.అ.ల పూర్తి ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి బిల్డింగ్‌తో 311.66చ.గ.లు లేదా 261.79చ.మీ.ల విస్తీర్ణంతో ల్యాండ్ యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు వైపు: గెద్దం పార్వతికు చెందిన ఇల్లు, పడమర వైపు: పంచాయతి సిసి రోడ్డు, దక్షిణం వైపు: పంచాయత్ సిసి రోడ్, ఉత్తరం వైపు: ప్రహారీగోడ.
	స్వాధీనతా స్వభావం/స్వాధీనతా విధానం: భౌతికం		
రిజర్వు ధర: రూ.42,85,657/- (నలభై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల యాభై ఏడు మాత్రమే) ధరావత్తు (ఇఎండి): రూ.4,28,566/- (నాలుగు లక్షల ఇరువై ఎనిమిది వేల ఐదు వందల అరవై ఆరు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)			
ఇ-వేలం తేది: 06.09.2024న మ॥ 1.00గం. నుండి సా॥ 5.00గం.లు మధ్య చివరి 5 నిమిషాలలో బిడ్ వేయబడిన విషయంలో 5 నిమిషాలు పొడిగింపు			
ఆస్తుల పరిశీలన: 05.08.2024 నుండి 09.08.2024న ఉ॥ 10.00గం.ల నుండి సా॥ 05.00గం.లు			
బిడ్ పత్రాలు/ కెవైసి పత్రాలు/ధరావత్తు రుజువు మొ॥నవి దాఖలుచేయుటకు చివరి తేది- బిక్రె ప్రమాణాల ప్రకారం			
సహాయం కొరకు: ఇమెయిల్ : support.ebkray@psballiance.com. ఫోన్ నం:8291220220.			
వివరణాత్మక అమ్మక విధి విధానాల కొరకు, దయచేసి "https://www.bankofmaharashtra.in/propsale.asp' & (https://ebkray.in/eauction-psb) లింకును పరిశీలించండి.			
తేది: 29.07.2024, ప్రదేశం: విజయవాడ,		సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, జోనల్ ఆఫీసు, విజయవాడ.	

మృతుడు
వీరవసంతరావు (ఫైల్)

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)

అప్పుల బాధలు తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిగాం గ్రామానికి చెందిన పోలినేని వీరవసంతరావు (38) కొంతకాలంగా పదెకరాల భూమిని కౌలుకు తీసుకుని ఐదెకరాల్లో పత్తి, ఐదెకరాల్లో మిర్చి పంటలను సాగు చేస్తున్నారు. పంటల సాగు నిమిత్తం సుమారు రూ.ఏడు లక్షల వరకు అప్పులు చేశారు. వర్షాభావం, చీడపీడలతో పంట చేతికందకపోవడంతో అప్పులు తీర్చడం కష్టమైంది. దీంతో, మనస్తాపం చెంది ఇంట్లో ఇంట్లోనే పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబీకులు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందారు. మృతుడు వీరవసంతరావుకు భార్య లక్ష్మి తిరుపతమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మార్చికల్లా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మీడియాతో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశవ్యాప్తంగా మార్చి 2025 నాటికి బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జియో, ఎయిర్‌టెల్ సంస్థలు నిర్వహణ ఖర్చులు పెరిగాయన్న కారణంగా ఛార్జీలను 20 శాతం మేరకు పెంచాయని దీంతో మధ్యతరగతి ప్రజలు దేశంలో మూడో పెద్ద నెట్ వర్క్‌గా ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన చెప్పారు. ఈ మేరకు మార్చి నాటికి పూర్తిస్థాయిలో 4జి సేవలు అందరికీ అందుబాటులో వస్తాయన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి రూ.80 వేల కోట్లు కేటాయింపులు జరిగాయన్నారు. అమరావతిలో కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రూ.2500 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, పోలవరం రూ. 30 వేల కోట్లు, వెనకబడిన జిల్లాలకు నిధులు, విశాఖపట్నం- చెన్నై, హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ క్యారిడార్లు ఏర్పాటుకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షలు వైద్య సదుపాయాలు, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం ద్వారానూ రాష్ట్రానికి సంబంధించి అధికంగా నిధులు వస్తాయన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతూరు నాగభూషణం, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నోట్లో మట్టికొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే బడ్జెట్

- కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దోచిపెట్టేలా బడ్జెను రూపొందించిందని ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు విమర్శించారు. ఆదివారం విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యాన కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదని అన్నారు. దేశ జనాభాలో 60 శాతం ఆధారపడ్డ వ్యవసాయ రంగాన్ని బడ్జెట్‌లో విస్మరించడం తగదని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతులకు, వ్యవసాయ కూలీలకు ఈ బడ్జెట్‌లో అతి తక్కువ నిధులు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రాయితీలు, రుణాల మాఫీ చేశారని విమర్శించారు. రైతులను బడ్జెట్‌లో విస్మరించడం తగదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని, రణ విమోచన చట్టం చేయలేదని ఆగ్రహించారు. ఉపాధి హామీ పథకానికి కూడా నిధులు తగ్గించడం వలన కార్మికులకు పని దినాలు తగ్గాయన్నారు. ఇరిగేషన్ సౌకర్యం కల్పించకపోవడం, ప్రాజెక్టు నిర్మాణం లేకపోవడం వల్ల రైతులకు, వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గాయన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలస పోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై సబ్సిడీలు ఎత్తివేశారని అన్నారు. ప్రభుత్వ ఎఫ్‌సిఐ గోడౌన్‌లను కూడా బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి అటకెక్కించారని అన్నారు. ఏడాది పాటు రైతాంగం ఉద్యమం చేస్తే కనీసం మద్దతు ధరలను కల్పించడం లేదన్నారు. రైతాంగ ఉద్యమంతో బిజెపికి సీట్లు తగ్గినా ఆ పార్టీ కార్పొరేట్ విధానాలను మానుకోకపోవడం దివాళాకోరుతనమని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు వై కేశవరావు, పి జమలయ్య, ఎం హరిబాబు, యలమందరావు, ఆంజనేయులు, మరీదు ప్రసాద్ బాబు, పి కృష్ణ, నాగేశ్వరరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి పోలీసులు వద్ద నుంచి 41(ఏ) నోటీసులు తీసుకుంటున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రభుత్వం కక్ష సాధింపు చర్య

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:

తమపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పులివర్తి నానిపై హత్యాయత్నానికి పాల్పడ్డారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై కేసు నమోదు అయింది. తిరుపతి పోలీసులు బెంగళూరు ఎయిర్ పోర్టులో మోహిత్ రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మోహిత్ రెడ్డిని ఆదివారం తిరుపతి తీసుకొచ్చి 41 (ఎ) నోటీస్ ఇచ్చి విచారించారు. జిల్లా వదిలి ఎక్కడికి వెళ్లరాదని పలు షరతులు ఇచ్చి విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో ఎస్‌వి యూనివర్సిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియాతో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఏదో ఒక చిన్న కేసులో 37 ఎ తనపై చేర్చి లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి అదుపులోకి తీసుకొని గంటల తరబడి విచారించారన్నారు. కరుడుగట్టిన నేరస్తులకిచ్చే లుక్ అవుట్ నోటీసులను తనకు ఇవ్వడం శోచనీయమన్నారు. 52 రోజులుగా తాను తిరుపతిలోనే ఉన్నానని, స్నేహితుడు పెళ్లి నిమిత్తం దుబాయ్‌కి బయలుదేరేందుకు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకోగా అన్యాయంగా పోలీసులు అదుపులో తీసుకున్నారని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అక్రమాలను తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రశ్నిస్తున్నందుకు తనపై ఈ కుట్ర జరిగిందన్నారు. తనపై 100 కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

మత్స్యకారుల వలకు చిక్కిన టన్నున్నర టేకు చేప

క్రేన్ సాయంతో చేపను బయటకు తీస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని గిలకలదిండి వద్ద సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు టన్నున్నర టేకు చేప చిక్కింది. మూడు రోజుల క్రితం వేటకు వెళ్ళిన మత్స్యకారుల వలకు చిక్కిన ఈ భారీ టేకు చేపను అతి కష్టం మీద ఆదివారం తీరానికి చేర్చారు. క్రేన్ సాయంతో దీన్ని బయటకు తీశారు. ఆయుర్వేద మందులు తయారీకి ఉపయోగపడే ఈ టేకు చేపను చెన్నైకు చెందిన వ్యాపారులు కొనుగోలు చేశారు. భారీ చేపను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు.

అక్షరం

ప్రజాశక్తి

www.prajasakti.com

facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ

సోమవారం 29 జులై 2024

ఎన్నెన్నో దారుల్లో చీలిన
మన ఉద్యమాలు
ఎన్నెన్నో తీరుల్లో చెమటోడ్చే శ్రమ జీవులు
ఐక్యంగా నిలవాలి కదనానికి కదలాలి
సామ్యవాద సాధనకై సమరం సాగించాలి

- అదృష్ట దీపక్

దమన నీతి

లిఖిత రాజ్యాంగంలో
లెక్కలేనన్ని అలిఖిత ఆంక్షల నడుమ
అణచివేత మాకు కొత్తేమీ కాదు
అహం బాహాటంగా వేటాడుతున్నా
వికృతి దాల్చని ప్రకృతులం
అణచివేత మాకు కొత్తేమీ కాదు
పితృస్వామ్య సమాజపు బరువు కింద
నలిగిపోతున్న పరువు గుండెలం
అణచివేత మాకు కొత్తేమీ కాదు

రేయీ పగలను వేరు చేసి
చీకట్లో చిందేసిన
అరాచక క్రీడలో నెత్తుటి మరకలం
అణచివేత మాకు కొత్తేమీ కాదు
కాలపు కౌగిలిలో కలలు కంటూ
వేల నిద్ర లేని క్షణాల్ని మింగేస్తున్న దాహార్తులం
అణచివేత మాకు కొత్తేమీ కాదు
జారుతున్న జలపాతం చెక్కిళ్ళపై రాలుతుంటే
కొవ్వొత్తులుగా కరిగిపోతున్న బధిరులం
అణచివేత మాకు కొత్తేమీ కాదు

ఏ మతగ్రంథం రాయని దాష్టీకానికి
నిలువెత్తు సాక్షీభూతపు విగ్రహాలం
అణచివేత మాకు కొత్తేమీ కాదు
అమ్మ గర్భాన మొదలై
అస్థికలుగా మారేవరకు
సమరగీతాన్ని పలుక లేని చరమగీతాలం
అణచివేత మాకు కొత్తేమీ కాదు!

- కష్ణవేణి పరాంకుశం
94404 96250

వెళ్లొద్దు సార్ ...

ఒరేయ్ పిల్లలూ! నేనేం చేశానర్రా?
నాలుగు అక్షరాలను
అన్నం మెతుకులుగా మార్చి
మీ భవిష్యత్తు ఆకలి తీర్చే పని చేశాను
మీ తరగతి గది కిటికీని తెరిచి
ఈ ప్రపంచాన్ని పరిచయం చేశాను
రాళ్లలాంటి మిమ్మల్ని
రత్నాలుగా మార్చే పరిశ్రమ చేశాను
ప్రతిదీ నా ఉద్యోగ ధర్మంలో
భాగంగానే కదా చేశాను

అప్పుడప్పుడూ
తెగిపడిన మీ కలల కాళ్లకు కట్టు కట్టాను
గాయపడిన మీ హృదయాలను
ప్రేమతో లాలించి సాంత్వన చేకూర్చాను
మీ అమ్మా నాన్నల తరువాత
అంతటి ప్రేమను నేనై అల్లుకుపోయాను

ఒరేయ్ ఇంతకన్నా నేనేం చేశానర్రా?
'సార్ వెళ్లొద్దు సార్' అంటూ
అంతమాత్రానికే అల్లుకుపోయి
అల్లాడిపోతున్నారు
'మిస్ వెళ్లొద్దు మిస్' అంటూ
కన్నీటితో తడిసిన పూలతీగలై
చుట్టుకు పోతున్నారు

ఒరేయ్ నేనెక్కడికెళుతున్నానని?
మీలాంటి మరికొన్ని పూల మొక్కల్ని
తయారు చేయటానికి వెళుతున్నానంతే
జీవితమంటేనే ప్రయాణమని
అందులో అనేక మజిలీలుంటాయని
మజిలీ మజిలీకి మధ్య
ఒక జీవితమూ వుంటుందనీ
మీకెన్నిసార్లు చెప్పలేదూ?

గుప్పెడు అక్షరాల గింజలు పట్టుకుని
ఒకచోటునుంచి మరో చోటుకు
మాలాంటివాళ్ల ప్రయాణముంటుందంతే
పూలమొక్కలు మీరు మహావృక్షాలవ్వాలి
ఈ సమాజానికి నీడనివ్వాలి
మేమెక్కడున్నా మా హృదయాల్లో
మీరెప్పుడూ పరిమళాలొలికే ప్రేమపూల పొదలే
మేమెప్పుడూ మిమ్మల్ని
పెంచి పెద్దచేసే తోటమాలులమే!

ఒరేయ్, మీరు కన్నీళ్లు పెట్టుకోకండిరా
నాకూ ఏడుపొస్తోంది
మీ కన్నీళ్లు కాలువలు కట్టి
నా కాళ్లకడ్డం పడుతోంది
దుఃఖంతో గొంతు పూడుకుపోతోంది

ఒరేయ్ పిల్లలూ,
ఒక్కటిమాత్రం నిజం
మేం బోధించిందంతా గుర్తుపెట్టుకుని
మీ మీ జీవితాల్లో మీరు
పచ్చని పూల వనాలుగా స్థిరపడితే చాలు
ఈ సమాజం గర్వించే పౌరులుగా
ఎదిగారని తెలిస్తే చాలు
ఈ కన్నీళ్లన్నీ ఆనందభాష్పాలుగా
మారిపోతాయి
మనం కలిసున్న క్షణాలు
మధురజ్ఞాపకాలై నిలిచిపోతాయి!

- చిత్తలూరి
9133832246

తిలక్ కవిత్వం ఒక తీరని దాహం!

తెలుగు కవితావరణంలో అమృతం కురిపించిన దేవరకొండ బాలగంగాధర తిలక్ ... ఎప్పటికీ గుర్తుండిపోతాడు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా మండపాక గ్రామంలో 1921 ఆగస్టు 1న పుట్టిన తిలక్ ... తన 11వ ఏటనే కథ రాయడం, 16వ ఏట నుంచే కవిత్వం అల్లడం ప్రారంభించారు. విశాఖపట్నం ఏవిఎన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసి, అనారోగ్య కారణాల చేత ఉన్నత విద్య అభ్యసించలేకపోయారు. తణుకులో 'సాహితీ సరోవరం' పేరిట విజ్ఞాన పరిషత్‌ను స్థాపించి, సాహిత్య సృజన సాగించారు.

తిలక్ అనారోగ్య సమస్య మానసికమైనది. లేనిపోని జబ్బులు తనకే ఉన్నాయనే భావం హైపో కాండ్రియాసిస్ వల్ల సైకోన్యూరోసిస్, గుండె సంబంధమైన వ్యాధులతో 1946 నుంచి 1954 వరకు ఎనిమిదేళ్లపాటు మంచానికే పరిమితమయ్యారు. ఆ దశలోనే 'బాధాగళము', 'మండోదరి' వంటి పద్య కవిత్వం రాశారు తిలక్. ఆరోగ్యం కుదుట పడ్డాక 1954 - 1966 మధ్య ఒక పుష్కర కాలం పాటు అన్ని సాహితీ ప్రక్రియల్లోనూ విస్తారంగా రచనలు చేశారు. ఇరుగు- పొరుగు, సుచిత్ర ప్రణయం, సుప్తశిల, పొగ, భరతుడు (ఏకపాత్రాభినయం) వంటి నాటికలు; సుశీల పెళ్ళి, సాలెగూడు వంటి నాటకాలు కూడా రాశారు. కావ్యసృష్టి, గాంధీ జీవితం ఒక మహాకావ్యం, హేమంత హసంతిక, కావ్యరసం, యుద్ధం వంటి వ్యాసాలు రాశారు. తన మిత్రులకు గొప్ప జీవిత స్పర్శ, సాహిత్య సౌరభం ఉన్న లేఖలు రాశారు. మాక్సిం గోర్కీ, రవీంద్రనాథ్ ఠాగూర్ స్ఫూర్తితో కథలు రాశారు. సుందరి సుబ్బారావు, ఊరి చివర ఇల్లు కథలు ఎంతో ప్రసిద్ధం. ఇవన్నీ ఒక ఎత్తయితే ఆయన సృజియించిన వచన కవిత్వం మరొక ఎత్తు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీల ప్రభావంతో ఆయన భావాభ్యుదయ కవిత్వాన్ని ఆవిష్కరించారు. శ్రీశ్రీ మహాప్రస్థానం, తిలక్ అమృతం కురిసిన రాత్రి సాహితీ ప్రపంచంలో విహరిద్దామనుకునే పాఠకులకు, వర్ధమాన కవులకు రెండు అద్భుత ద్వారాలుగా నిలుస్తాయి. ప్రాచీనాధునిక పాశ్చాత్య సాహిత్యంలో చాలా భాగం తిలక్‌కు కరతలామలకం. ఆధునిక జీవితాన్ని అభివర్ణించడానికి వృత్త పరిధి చాలక శ్రీశ్రీ లాగానే, వచన గేయాన్ని ఎంచుకున్నారు. అది తన చేతిలో ఒకనొక ప్రత్యేకతని సంతరించుకొని, సౌందర్యాన్ని సేకరించుకుంది.

సందర్భం

'అమతం కురిసిన రాత్రి'లో "అందరూ నిద్ర పోతున్నారు- నేను మాత్రం- తలుపు తెరచి ఇల్లు విడిచి- ఎక్కడికో దూరంగా- కొండ దాటి కోన దాటి- వెన్నెల మైదానంలోకి వెళ్లి నిలుచున్నాను" అంటూ పాఠకున్ని కూడా వెన్నెల మైదానంలోకి తీసుకుపోతారు. "నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు/ నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు/ నా అక్షరాలు వెన్నెలలో ఆడుకోనే అందమైన ఆడపిల్లలు" అని తిలక్ చెప్పుకున్నారు. ఇందులోని మొదటి రెండు వాక్యాలూ తిలక్ తన వస్తువుల గురించి, మూడవది తన శైలిని గురించి చెప్పుకున్నట్లు మనం అర్థం చేసుకోవచ్చు. "పాడువోయిన ఊరు"లో - అది అంతా యిసుక- చరిత్రలో ఒక మసక- ఇది నశించిన గ్రామం- విశ్వసించే ఒక శ్మశానం- కాలిపోయే ఇల్లులా జీవితం ఒరుగుతుంది- కాలం పాడు నుయ్యిలా నా కన్నులకు కనబడింది అంటూ భాష సరళతను భావగాంభీర్యాన్ని ప్రదర్శిస్తారు తిలక్. 'సైనికుడి ఉత్తరంలో' ఇక్కడ నేను క్షేమం- అక్కడ నువ్వు కూడా- ముసలి అమ్మ- పాత మంచం కోడు- మన చిన్నబ్బాయి- చెరువులో కొంగా" అంటూ ప్రారంభమైన ఉత్తరం- "నేనిది వరకటి నేను కాను - నాకు విలువల్లేవు - చంపడం, చావడం తప్ప- కనిపించే ఈ యూనిఫారం కింద- ఒక పెద్ద నిరాశ, ఒక అనాగరికత బ్రిడ్జి కింద నదిలా రహస్యంగా ఉంది" అని సైనికుడు భార్యకు రాసే ఉత్తరాన్ని వివరించారు తిలక్.

సంఘవంచితుల పట్ల ఎంత కారుణ్యాన్ని చూపిస్తారో సంఘ దురన్యాయాల పట్ల అంతే క్రోధాన్ని ప్రదర్శిస్తారు తిలక్. 'ఆర్తగీతం'లో "నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి మర్రి చెట్టు కింద మరణించిన ముసలి వాణ్ణి- నేను చూసాను నిజంగా నీరంధ్ర వర్షాన వంతెన కింద- నిండు చూలాలు ప్రసవించి మూర్చిల్లిన దృశ్యాన్ని- నేను చూశాను నిజంగా తల్లి లేక, తండ్రి లేక, తిండి లేక, ఏడుస్తూ ఏడుస్తూ- ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ మురికి కాల్వ పక్కనే నిద్రించిన మూడేళ్ళ పసి బాలుణ్ణి ..." ఇలా వంచితుల దీన గాథల్ని వివరిస్తూ- ఇది ఏ నాగరికతకు ఫలశృతి? ఏ విజ్ఞాన ప్రకర్షకు ప్రకృతి? ఏ బుద్ధ దేవుని జన్మభూమికి గర్వ స్మృతి" అనే ప్రశ్నలతో తన క్రోధాన్ని ప్రదర్శించారు. 'న్యూ సిలబస్' అనే కవితలో సౌత్ ఆఫ్రికా ప్రధాన మంత్రికి సామరస్యం ప్రధాన లక్ష్యం- రష్యా నేత కశ్చేవ్‌కి ప్రపంచ శాంతి ఒకటే గమ్యం- అమెరికన్ కెనడీకి పరోపకారం స్వానుతో పెట్టిన ఆహారం అయినా యుద్ధం ఎందుకంటే తమ్ముడు! అది మన ప్రారబ్ధం అంటూ అని ఆనాడే వాపోయారు. కష్ణశాస్త్రి, శ్రీశ్రీ ప్రభావంతో కవిత్వం రాసినా వచన కవితా ప్రక్రియను తన అసమాన ప్రతిభా సంపదతో ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళిన వాడు తిలక్.

'నవత కవిత'లో - "గంతలు కట్టినంత మాత్రాన గాడిద గుర్రం కాదు- ఖద్దరు ధరించిన ప్రతివాడు గాంధేయుడు కాడు- ఆధునికత ఉన్నంత మాత్రాన ప్రతీదీ శిరోధార్యం కాదు- ఆహార్యం మార్చినంత మాత్రాన సామాన్యుడు మహారాజవడు- అంత్యప్రాసలు వేసినంత మాత్రాన ప్రొసైక్ భావం పోయెట్రీ అవదు- కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును- కాళిదాసుకు తెలుసు- పెద్దన్నకి తెలుసూ - కృష్ణ శాస్త్రికి తెలుసు- శ్రీశ్రీకి తెలుసు" అంటూ కవిత్వానికి ప్రామాణికాలను నిర్దేశించారు తిలక్. 'నీడలు' కవితలో "చిన్నమ్మా - నేను వెళ్ళొస్తాను- చీకటి పడుతోంది- చిటారు కొమ్మలో నక్షత్రం చిక్కుకొంది- శిథిల సంధ్యాగగనం రుధిరాన్ని కక్కుతోంది- దారంతా గోతులు ఇల్లేమో దూరం- చేతిలో దీపం లేదు- ధైర్యమే ఒక కవచం" అంటూ ఆశావాహ దక్పథాన్ని పాఠకులకు కలిగిస్తారు.

తిలక్ రాసిన 'తపాలా బంట్రోతు' గేయం బాగా ప్రాచుర్యం పొందింది. "ఎండలో, వానలో - ఎండిన చివికిన- ఒక చిన్న సైజు జీతగాడు - చెవిలో పెన్సిల్- చేతిలో సంచి- ఖాకీ దుస్తులు- అరిగిన చెప్పులు- ఒక సాదా పేదవాడు- ఇంటింటికి- వీధి వీధికి ప్రతిరోజూ తిరిగేవాడు- ప్రైమినిష్టరా ఏం అని అంటూనే అదృష్టాద్వం మీద నీ గమనం- శుభా శుభాలకి నువ్వు వర్తమానం- నీ మ్యాజిక్ సంచిలో- ఏ క్షణంలో ఏది పైకి తీస్తావో ఆ క్షణాన నువ్వు రాజుతో సమానం!" అంటూ తన పోస్టుమేన్ స్నేహితున్ని రాజును చేశారు తిలక్. "ఉత్తరం ఇచ్చి నిర్లిప్తుడిలాగా వెళ్లిపోయే నిన్ను చూసినపుడు - తీరం వదిలి సముద్రంలోకి పోతున్న ఏకాకి నౌక చప్పుడు" అనే ముగింపు గుండెల్ని పిండేసినట్లుంటుంది.

కృష్ణశాస్త్రి 'కృష్ణపక్షం' లాగా, శ్రీశ్రీ మహాప్రస్థానం లాగా తిలక్ 'అమృతం కురిసిన రాత్రి' కూడా ఆధునికాంధ్ర కవిత్వ చరిత్రలో ఒక మైలురాయి. అనేక ముద్రణలు పొంది ప్రజల అభిమానాన్ని ఈనాటికీ చూరగొంటోంది. ఎందరో యువతీ యువకుల్ని కవులుగా తీర్చిదిద్దుతోంది. ఈ కవితా సంపుటికి 1969లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1971లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం తిలక్ మరణానంతరం లభించాయి, ూఎజు చీక్ష్మీ+ు ఉఖీ చీజుజూూక్ష్మ గా ఇంగ్లీష్ లో అనువాదమైంది.

"సంకుచితమైన జాతి మతాల హద్దుల్ని చెరిపేస్తున్నాను నేడు- అకుంఠితమైన మానవీయ పతాకను ఎగురవేస్తున్నాను చూడు- చరిత్ర రక్త జలధికి స్నేహ సేతువును నిర్మిస్తున్నాను రండి" అంటూ బలమైన కంఠంతో విశ్వ మానవ కళ్యాణానికి నిబద్ధుడై కరుణ కలికితురాయిగా తమ అపురూపమైన అనుభూతుల్ని అక్షరబద్ధం చేస్తూ అమృతం కురిసిన రాత్రులను, కవిత ఝురులను ప్రవహింపచేశారు దేవరకొండ బాలగంగాధర తిలక్. సృజనశక్తి సర్వతోముఖంగా విజృంభిస్తున్న సమయంలో - 45 ఏళ్ళ నడి వయసులో ఆయన 1966 జూన్ 30న అనారోగ్యంతో కన్నుమూయడం తెలుగు సాహితికి తీరని లోటు! "యువకవి- లోక ప్రతినిధి- నవ భావామృత రసధుని- కవితా సతినొసట నిత్య రస గంగాధర తిలకం - సమకాలిక సమస్యలకు స్వచ్ఛస్ఫటిక ఫలకం- నడి నింగి మాయమయాడా - మన మిత్రుడు కవితా పుత్రుడు- కదన క్షాత్రుడు- సకల జగన్మిత్రుడు" అంటూ శ్రీశ్రీ తిలక్‌కు నివాళులు అర్పించారు. మనమూ స్మరించుకుందాం.

(ఆగస్టు 1 : దేవరకొండ బాలగంగాధర తిలక్ 103వ జయంతి)

- ఎం.వి.రఘునాథ శర్మ
83740 47072

సామాజిక దృశ్యరూపమే 'కాలం ఒడి' ముఖచిత్రం

పోరుబాటలో ఉద్యమాన్ని పతాకస్థాయికి తీసుకెళ్ళి ప్రజా సమస్యల పరిష్కారానికి ఊపిరులూదిన సామాజిక రాజకీయ కార్యకర్త రెడ్డి శంకరరావు. నిత్యం సమస్యల మీద పోరాడుతూ కాలాన్ని చైతన్యవంతం చేసే అలుపెరగని కార్యసాధకుడు. గతంలో 'వెలుతురు వాకిట' పేరుతో ఓ కవితాసంపుటిని తీసుకొచ్చి సాహితీపాఠకుల్ని అలరించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో 'కాలంఒడిలో' సంపుటితో మళ్లీ మన ముందుకొచ్చారు. ఇందులో ఏ పేజీని తిరగేసినా అది ప్రజా సమస్య పోరుపతాకై రెపరెపలాడుతుంది. రాజీలేని పోరుకు పరితపిస్తుంది. 88 కవితలతో నిండిన ఈ సంపుటి పలు కోణాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ పార్శ్వాల్ని ఆవిష్కరిస్తూ ప్రతిఘటిస్తుంది.

"రైతే రణరంగానికి సిద్ధమైతే
ప్రతి మెతుకూ ఓ జవానవుతుంది
ఇప్పుడు దేశమే/ ఓ యుద్ధ క్షేత్రం' అంటూ తీవ్రధ్వనితో 'రైతు గర్జన' కవితలో ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు కవి. దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమించిన రైతుల కోసం ఓ శక్తివంతమైన అభివ్యక్తిని కవితాత్మకంగా అక్షరీకరించి తన మద్దతు ప్రకటించారు. ఆందోళన చేసిన రైతులపై రక్షకభటులు కర్కశంగా కాల్పులు జరిపి, టియర్ గ్యాస్‌ను ప్రయోగించిన సందర్భంలో ఓ రైతు ప్రాణాల్ని కోల్పోయాడు. అయినా ఆ పోరాటం చెక్కుచెదరకుండా చైతన్యపూరితంగా కొనసాగి, దేశాన్ని ఒక కుదుపు కుదిపింది. చివరికి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చెయ్యడాన్ని నిరసిస్తూ 'మరో చరిత్ర లిఖించేందుకు' శీర్షికలో కవి అంతర్జ్వలనంతో రగిలిపోయి తడినిప్పుల సెగను ఆర్ద్రతగా రాజేస్తారు.

"అదిగో నిర్వాసితుల కన్నీళ్లతో తడిసి
ముత్యపు ముద్దయి /మెరిసి పోతున్న
విశాఖ ఉక్కు కర్మాగారం" అంటూ ఆంధ్రుల హక్కును విదేశీ డేగల కనుసన్నల నీడల్లోంచి నిలువరించే ప్రయత్నం చేస్తారు. ఎర్రబడిన చెమట అగ్నిగోళంలా నీలిసముద్రం తీరాన మరో బతుకు సంగ్రామానికి తెరలేపే పతాక సన్నివేశం కోసం ఎదురు చూస్తారు. గతంలో ఈ పోరుబాట వెనుక అసువులు బాపిన అమరుల బలిదానాల్ని, వీరులు చేసిన ప్రాణత్యాగాల్ని గుర్తు చేసుకుంటూ నేటి శ్రమజీవుల ప్రతిఘటనా స్వరాలను ప్రతిధ్వనింపజేస్తారు. 'చెరగని చిరునామా' కవితలో క్యూబా విప్లవజ్యోతి, గెరిల్లా యుద్ధవీరుడు చేగువేరాను స్మరిస్తూ మననం చేసుకున్న తీరు భిన్నమైనది.

"మరణం ఆయన చిరునవ్వు
త్యాగం ఆయన మణిహారం
యుద్ధం వెన్నతో పెట్టిన విద్య
జన హృదయంపై చెరగని సంతకం చే" అంటారు.

కమ్యూనిస్టు సైనిక నాయకుడిగా, మార్క్సిస్ట్ విప్లవకారుడిగా, రచయితగా, వైద్యుడిగా, పరిశ్రమల మంత్రిగా, నేషనల్ బ్యాంక్ అధ్యక్షుడుగా, అమెరికా-ఆఫ్రికా దేశాల విప్లవ ప్రేరకుడిగా మారి, చివరికి బొలీవియాలో కిరాతక సైనిక దళాల చేతిలో 'చేగువేరా' కాల్చి చంపబడ్డాడు. విశ్వవ్యాప్తంగా యువ నాయకుల పోరాట గుండెచప్పుడుగా, స్ఫూర్తిమంత్రంగా మిగిలిపోయాడు. త్యాగం, యుద్ధం, మరణం అనే విలక్షణ లక్షణాలతో 'చే' స్మృతి చిహ్నాలుగా నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయి.

"ఒకానొక రోజున/ ఎడారి మా వూరొచ్చింది
విహరించి వెళ్ళిపోతూ/ నదిని తీసుకుపోయింది
ఇప్పుడు మా వూరే ఎడారైంది" అంటూ దిగులు స్వరంతో వ్యంగ్యపూరిత కవితాస్త్రాన్ని 'నదా - ఎడారా' కవితలో సంధిస్తారు కవి. ప్రపంచీకరణలో భాగంగా పల్లెలు విస్తరీకరణ జరిగి పట్టణీకరణగా రూపాంతరం చెందుతుంటే, పంటభూములు రియలెస్టేట్లు పేరుతో వ్యాపారమయమైపోతుంటే... కాలంతో వచ్చే మార్పులు పెను విధ్వంసాలకు దారితీస్తున్నాయి. తత్ఫలితంగా ఏర్పడే జల, వాయు కాలుష్యాల ప్రభావంతో ప్రకృతి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఋతుగమనంలో ఏర్పడుతున్న పరిస్థితులు కాలమాన స్థితిగతుల్ని తలకిందులు చేస్తున్నాయి. భూమిపై ఉష్ణతీవ్రత అధికమై, నీటివసతులు అంతరించి, నదులు ఇంకిపోయి నేల క్రమేపీ ఉష్ణ ప్రాంతంగా మారిపోతోంది. వూళ్ళకు వూళ్ళు ఎడారి మయమైపోతున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితులకు అద్దం పడుతూ నదులు ఎడారులుగా మారే సందర్భాన్ని కవితాత్మకంగా చిత్రీకరిస్తారు కవి.

'వెలుతురు పువ్వనై' కవితలో చిన్నారి పసికందులపై జరుపుతున్న అఘాయిత్యాలను వెల్లువెత్తిన నిరసనతో ప్రతిఘటిస్తారు. 'పెరట్లో విరబూసిన గన్నేరు పూవులా/ పాశ్చాత్య సంస్కృతీ సరాగాలు/ కామక్రీడలై కళ్ళముందే సెల్ ఫోన్‌లో కదలాడుతుంటే/ యవ్వనం నల్లత్రాచులా ఎగిసిపడి/ పసికందును కాటేసింది" అంటూ ఒక విషాద వాస్తవికతను కళ్లకు కడతారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎరగా వేసి పాశ్చాత్య సాంస్కృతిక పైశాచిక వికృత చేష్టల్ని తూర్పారబడతారు. పసితనం నీడలో విచ్చుకోవాల్సిన పిల్లమొగ్గలు చిరుప్రాయంలోనే బ్రహ్మజెముడు ముళ్ల కాటుకు బలైపోతుంటే ఈ దేశం భయం నిండిన మరో 'నిర్భయ' లోకంగా మారిపోతోంది. శోకతప్త హృదయంతో చలించిపోయి తీవ్ర ఆవేదనతో కలతకు గురవుతోంది.

ఆధునిక వచనశైలికి భిన్నంగా జీవం ఉట్టిపడే కవితా వాక్యాలు అక్కడక్కడా కొసమెరుపు ధ్వనితో సాహితీ ప్రియుల్ని అలరించి ఆకట్టుకుంటాయి. వీటిలో సజీవమైన

పుస్తకం

పంక్తుల్ని కొన్నింటిని రుచి చూద్దాం.

'కళ్లని కత్తులు చేసి/ నాగళ్ళతో యుద్ధం చెయ్యాల్సిందే', 'ఆకులు రాలిన ఒంటరి చెట్టు నీడ', 'రంగుల్లేని హరివిల్లై విరబూస్తాయి', 'పాడు కలలో/ నది ప్రవహిస్తున్నట్టు', 'నా దేహం/ వలస జీవుల ఆర్తనాదం', 'నాగలి పట్టిన చేతులు పిడికిళ్లు బిగించాయి', 'బెడ్డ దుక్కిలో పగిలిన పాదాలు సాక్షిగా', 'నారుమడుల్లో పోరు జెండాలై ఎగురుతాం', 'చీకటి లోకంలో సమాధైపోయాడు', 'శ్రమ సౌందర్యం విశ్వమంతా/ ఇంద్రధనుస్సై విరుస్తుంది', 'దోపిడీ శక్తుల రాజ్య కాంక్షకు/ యుద్ధం ఓ అనివార్య ఆయుధం', 'రాత్రి మరణించింది/ సూర్యుడు ప్రసవించాడు/ ఉదయం జన్మించింది', 'ఆకాశం గాఢనిద్రలో వుంది', 'దృశ్యాన్ని చిత్రీకరించే వేళ/ తాను అదృశ్యమైపోతాడు', 'పిడికెడు పొట్టలో ఆకలి రేపిన అలజడి/పేగుబంధాన్ని ఎగరేసుకుపోయింది', 'కాలం సిగలో ముడేసిన/ ఆకలి కూతలెన్నో', 'శాశ్వతంగా మూతపడ్డ ఆ కళ్లు/ అగ్నిశిలలై మండుతున్నాయి', 'ప్రకృతితో జరిగే యుద్ధంలో/ మరణం ఓ గొప్ప విజయమే', 'త్యాగాల సమాధులపై కడుతున్న/ సామ్రాజ్యాలు నిండా శవాల కంపే', 'మరణం మరోసారి మరణించింది', 'తానో చీకటిసూర్యుడై/ వెలుతురు కిరణాలు వెదజల్లుతాడు' వంటి అరుదైన వాక్యాలు కవిత్వాన్ని వచనం నుంచి వేరుచేసి కవితాత్మక స్పర్శను, గొప్ప ప్రేరణను అందిస్తాయి.

ఇలా అభ్యుదయ దృక్పథంతో వర్తమాన సమస్యల్ని లోతుగా మధించి అనుభవంతో అధ్యయనం చేసి రాసిన తీరు వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. ఈ సృజనాత్మక సాహిత్య ప్రయాణంలో కవి రెడ్డి శంకరరావు వేసిన జీవన తాత్త్విక ముద్ర అంతర్విశ్లేషణతో ఎప్పటికప్పుడు కొత్తపుంతలు తొక్కుతూ నిత్యనూతనంగా సాగిపోతుంది. ఈ కృషిలో భాగంగా కవి పడే తపనని, ఉద్యమ పోరాటాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిద్దాం.

- మానాపురం రాజా చంద్రశేఖర్
77940 39813

ప్రతిబింబం



పుట్టగానే పిల్లలేడుస్తారు
తర్వాత నవ్వుతారు నవ్విస్తారు
ఇంటిని దీపమై వెలిగిస్తారు
అప్పుడు
వాళ్ళ పెదాల్లో పూలుంటాయ్
హృదయాల్లో నదులుంటాయ్
లోకం తెలియని ప్రాణం
అందరికీ లోకమౌతుంది!

చీకటీ వెలుగు పరిచయం
అయ్యాక
పక్షులూ పాటలు దూరమౌతాయ్
చంద్రుణ్ణి పిలిచిన చేతులు
మాయమౌతాయ్
ఋతువులు వెళ్ళే కొద్దీ
మనుషులౌతారు
బొమ్మలతో క్రీడ ముగిసి
మనుషులతో ఆట మొదలౌతుంది!

బాధ, దుఃఖం, సంతోషం,
ధైర్యం, ప్రేమ
కోరిక, గాయం, క్రౌర్యం, హద్దు
చుట్టూ కంచెలు కడ్తాయ్
మనిషిలో ఉన్న
పక్షుల గుంపులులెగిరి పోతాయి
అల్లుకునే అరణ్యాలు
ఎండిపోతాయ్!
పలకరింపు కోసం వెన్నెల
ఎదురుచూస్తుంది
సముద్రం అల్లకల్లోలంగా
వినిపిస్తుంది
దీపం క్రమంగా కొడిగడుతుంది

మనిషంటే
మొలకెత్తే మట్టి, ప్రవహించే నీరు
ఊపిరి పోసే గాలి ,వెలుగిచ్చే అగ్ని
నిర్మలమైన ఆకాశమనే తెలిసే లోపే
మనిషి ఖాళీ అయిపోతాడు
తీరంలో ఒంటరిగా నిలబడ్డాక
ప్రపంచం ప్రతిబింబమని
తేలిపోతుంది!

- డాక్టర్ సుంకర గోపాలయ్య
85559 71630

29న అడిగోపుల సంస్మరణ సభ

ప్రముఖ కవి, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం గౌరవ సలహాదారులు అడిగోపుల వెంకటరత్నం సంస్మరణ సభ ఈ నెల 29 సాయంత్రం విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుంది. ఈ సభలో కవులు, రచయితలు, వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. అడిగోపులను అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని ఆయనకు ఘన నివాళి అర్పించాల్సిందిగా కోరుతున్నాం.

- ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

ఆచార్య వాసిరెడ్డి స్మారక పురస్కారానికి ఆహ్వానం

అరసం వరంగల్ వారు ప్రతి సంవత్సరం ప్రకటిస్తున్న ఆచార్య వాసిరెడ్డి భాస్కరరావు స్మారక సాహిత్య పురస్కారాన్ని 2024 సంవత్సరానికి గాను నవలలకు ఇవ్వాలని నిర్ణయించారు. 2020 జులై - 2024 జూన్ మధ్య ప్రచురితమైన నవలలను రచయితలు పంపించవొచ్చు. ఎంపికైన నవలాకర్తకు ఈ ఏడాది అక్టోబర్‌లో హనుమకొండలో జరుగు ప్రత్యేక కార్యక్రమంలో రూ.5000 నగదు, శాలువ, జ్ఞాపికతో పురస్కారం ప్రదానం ఉంటుంది. నాలుగు ప్రతులను 31 ఆగస్టు 2024 లోగా - నిధి, ఇంటి నెంబర్ : 2 - 4 - 1449 అశోక కాలని, హనుమకొండ-506001 (తెలంగాణ), ఫోను : 9701000306 కు పంపాలి.

మినీ కథల పోటీ

కీ.శే.భావరాజు సత్యనారాయణ మూర్తి గారి 89వ జన్మదిన సందర్భంగా వారి సతీమణి భావరాజు రాజ్యలక్ష్మి (విశాఖపట్నం) 'సాహితీ కిరణం' పత్రిక సౌజన్యంతో ఒక మినీ కథల పోటీ నిర్వహిస్తున్నారు. 3 ఉత్తమ కథలకు రు.1,116 చొప్పున నగదు బహుమతి ఉంటుంది. కథలు చక్కటి కుటుంబ నేపథ్యంతో తెలుగుదనం, మానవతా విలువలు ఉట్టిపడేలా 250 - 300 పదాల మధ్యలో ఉండాలి. ఒక్క కథకుడు ఒకే కథను పోస్ట్ లేదా కొరియర్ ద్వారా 31.08.2024లోగా పంపాలి. చిరునామా : ఎడిటర్, సాహితీకిరణం, ఇం.నెం.11-13-154, రోడ్ నెం.3, అలకాపురి, హైదరాబాద్-500102. సెల్ : 94907 51681.

దొంతం చరణ్‌కు కె.శివారెడ్డి కవిత్వ స్ఫూర్తి అవార్డు

'ఊహ చేద్దాం రండి' కవితాసంపుటి వెలువరించిన కవి దొంతం చరణ్ ... కె.శివారెడ్డి కవిత్వ స్ఫూర్తి అవార్డు 2023కు ఎంపికయ్యారు. 2024 ఆగస్టు 18, ఆదివారం ఖమ్మంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం ఉంటుంది. సభ వివరాలు త్వరలో ప్రకటిస్తామని ముచ్చర్ల జాస్తిపల్లి 1986 - 87 పదో తరగతి బృందం తరపున ఇబ్రహీం నిర్గుణ్ తెలిపారు.

4న 'సుబ్బమ్మ మెస్' కథల పరిచయ సభ

ప్రముఖ కథా రచయిత డాక్టర్ నక్కా విజయరామరాజు రచించిన సుబ్బమ్మ మెస్ - బహుమతి పొందిన కథలు పుస్తక పరిచయ సభ ఆగస్టు నాలుగో తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకి ఒంగోలు డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవన్లోని జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్, ఒంగోలు, సమావేశ మందిరంలో జరుగుతుంది. కథా రచయితలు మంచికంటి వెంకటేశ్వర రెడ్డి, శ్రీరామ కవచం సాగర్, నబీ కే ఖాన్, బా రహమతుల్లా లు ఈ కథలపై ప్రసంగిస్తారు.

కుక్కునూరు ఇళ్లల్లోకి వరద

- ముంపులోనే పోలవరం విలీన మండలాలు
- భయపెడుతున్న గోదావరి, శబరి
- పునరావాస కేంద్రాలకు బాధితులు

ప్రజాశక్తి- యంత్రాంగం

భద్రాచలం వద్ద గోదావరి వరద కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ పోలవరం విలీన మండలాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. ఏలూరు జిల్లా కుక్కునూరు మండల కేంద్రంలోని మసీద్ సెంటర్, రజక బజారు, రామాలయం కాలనీ, గణేష్ నగర్ కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. చీరవల్లి, వింజరం మధ్య ప్రధాన రహదారిపై రాకపోకలు స్తంభించాయి. బూర్గంపాడు-వేలేరు మధ్య, వేలేరు-వెంకటాపురం మధ్య ప్రధాన రహదారులపై చెత్తాచెదారం, ఒండ్రు పేరుకుపోవడంతో భద్రాచలం, కుక్కునూరుకు రాకపోకలు నిల్చిపోయాయి. గొమ్ముగూడెం, లచ్చిగూడెం, బెస్తగూడెం, వేలేరుపాడు మండలంలోని రేపాక కొమ్ము గ్రామాల వరద బాధితులు రావికుంట పునరావాస కేంద్రంలో, కుక్కునూరు ఏ బ్లాక్‌లోని వరద బాధితులు కివ్వాక పునరావాస కేంద్రంలో, కౌండిన్య ముక్తిబాపన గూడెం గ్రామాల వరద బాధితులు మద్రిపాడు పునరావాస కేంద్రంలో తలదాచుకున్నారు.

ఏలూరు జిల్లా కుక్కునూరులోని మసీద్ సెంటర్లో ఇళ్లల్లోకి చేరిన గోదావరి వరద

అల్లూరి జిల్లాలో ఆందోళనకరం

అల్లూరి జిల్లా విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాకల్లోని గ్రామాల్లో వరద పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. శబరి నదిలోకి ఎగువన ఉన్న డొంకరాయి జలాశయం నుంచి నాలుగు గేట్ల ద్వారా నీరు విడుదలవుతుండడంతో చింతూరు వద్ద ఆ నది నీటిమట్టం 42 అడుగులకు చేరుకుంది. ఎటపాక మండలంలోని నందిగామ, మురుమూరు, చలంపాలెం, ఎర్రగట్టు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి. విఆర్.పురం మండలం విఆర్.పురం, ముద్దులగూడెం, రాజుపేట, పెట్టవీధి ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. అన్నవరం-ఉమ్మడివరం మధ్యగల వాగు పొంగడంతో మునిగిపోయిన గ్రామాలను సిపిఎం నాయకులు ఆదివారం పరిశీలించారు.

ముంపు బాధితుల జలదీక్ష

అల్లూరి జిల్లా ఎటపాక మండలంలోని గన్నవరం, కృష్ణవరం పంచాయతీలను పోలవరం ముంపు ప్రాంతాల జాబితాలో చేర్చి పరిహారం, పునరావాసం అమలు జరపాలని కోరుతూ గన్నవరంలో మహిళలు, రైతులు జలదీక్ష చేశారు. 'పోలవరం పరిహారం ఇప్పించండి.. పునరావాసం కల్పించండి' అంటూ చింతూరు మండల కేంద్రంలో వరద బాధితులు రాస్తారోకో చేశారు. ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య అక్కడకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

గోదావరిలో పడవ బోల్తా :పంచాయతీ ఉద్యోగి గల్లంతు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఊడిమూడిలంక వద్ద గోదావరి నదీపాయలో ఆదివారం మంచినీటిని సరఫరా చేస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పంచాయతీ ఉద్యోగి ఒకరు గల్లంతయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఊడిమూడిలంక వరద బాధితులకు తాగునీటిని అందించేందుకు ఆరుగురు రెవెన్యూ, పంచాయతీ సిబ్బందితో ఒక బోటులో బయలుదేరి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురూ నదిలో పడిపోయారు. వీరిలో ఐదుగురు మూడు కిలోమీటర్ల దూరం కొట్టుకుపోయి చివరకు ఒడ్డుకు చేరారు. గంటిపెదపూడి పంచాయతీ ఉద్యోగి చదలవాడ విజయ్‌కుమార్ గల్లంతయ్యారు. కొత్తపేట ఆర్‌డిఒ, పి.గన్నవరం ఎంపిడిఒ, పోలీసులకు అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

ముంపులో 75 లంక గ్రామాలు

తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 75 లంక గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయి. బొబ్బల్లంక, ములకల్లంక, కంసాలిపాలెం, తాళ్లపాలెం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, పి.గన్నవరం, ఐ.పోలవరం, కె.గంగవరం, కాట్రేనికోన, మలికిపురం, రాజోలు, సఖినేటి పల్లి గ్రామాల్లోని లంకలకు చెందిన 1,500 కుటుంబాలు వరదలో చిక్కుకున్నాయి. డాబాలపైన, మెరక ప్రాంతంలో ఉన్న బంధువుల ఇంటి వద్ద వారు తలదాచుకుంటున్నారు. మామిడికుదురు మండలం బి.దొడ్డవరం, పెదపట్నంలంక, అప్పనపల్లి, పెదపట్నం, పాశర్లపూడిలో శ్రీరామపేట, పల్లవపాలెం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

మున్సిపల్ కార్మికులకు అన్యాయం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ రంగంలోని ఇంజినీరింగ్ విభాగంలో వివిధ కేటగిరీలకు రాష్ట్ర విభజన అనంతరం వేతనాల నిర్ణయంలో జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) విజ్ఞప్తి చేసింది. విజయవాడ బందరు రోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఓబుల్‌పతి అధ్యక్షతన మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల రాష్ట్ర విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో 8వ పిఆర్‌సి ప్రకారం రూ.3,900, 9వ పిఆర్‌సి ప్రకారం రూ.6,700 మున్సిపల్ రంగంలోని పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులందరికీ ఒకే విధంగా అమలు జరిగాయన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో పదో పిఆర్‌సి ఆలస్యం కావడంతో ఉద్యోగులందరికీ నాటి ప్రభుత్వం మధ్యంతర భృతి చెల్లించిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు జిఒ ఆర్‌టి నెంబరు 16, 15 ప్రకారం మధ్యంతర భృతి కింద రూ.1600 జీతాలు పెంచారని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం పారిశుధ్య కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికుల మధ్య విభజన తీసుకొస్తూ నాటి నుంచి ఇంజినీరింగ్ కార్మికులకు ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇంజినీరింగ్ యూనియన్ నాయకులు రామకృష్ణం రాజు, మల్లికార్జున, పి శ్రీనివాసరావు, ఎం రమేష్, జైపాల్, ఆంజనేయులు, జుబేదా, కృష్ణ పాల్గొన్నారు.

బిజెపితో స్నేహం చేసిన ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తు శూన్యం

(మొదటిపేజీ తరువాయి)

శిలాఫలకాన్ని వి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. మీటింగ్ హాలును సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఆఫీసు గదులను ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల పురిటి గడ్డ బాపట్లలో నిర్మించిన పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల భవనం ప్రజల సమస్యలపై విశాల ఉద్యమాలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. బిజెపితో స్నేహం చేసిన ప్రాంతీయ పార్టీలు బతికి బట్ట కట్టిన దాఖలాలు లేవని వివరించారు. కేంద్రం ప్రభుత్వం బడ్జెట్లో మన రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు గ్రాంట్‌గా కాకుండా వివిధ సంస్థల ద్వారా అప్పుగా మాత్రమే ఇప్పించనున్నట్లు తెలిపిందని గుర్తు చేశారు. తాము లేకపోతే మోడీ ప్రభుత్వమే లేదని గొప్పలు చెప్పుకునే నాయకులు అందరినీ కలుపుకొని రాష్టానికి నిధుల కోసం పోరాడాలని సూచించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపికి దేశ ప్రజలు మెజార్టీ ఇవ్వలేదని తెలిపారు. అయినా, బిజెపి విధానాల్లో మార్పులేదని, ప్రజల మధ్య మతం పేరుతో చీలికలు తేవాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరిస్తోందని, బిజెపికి అనుకూలంగాలేని రాష్టాలకు నిధులు తగ్గించిందని అన్నారు. డి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం పాత పద్ధతులే కొనసాగిస్తోందని విమర్శించారు. గత మద్యం పాలసీని వ్యాపారంగా మార్చుకుని అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు పెట్టిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని గతంలో టిడిపి నాయకులు చెప్పారని, అయితే, అధికారంలోకి వచ్చాక వారు ఇప్పుడు స్మార్ట్ మీటర్లు పెట్టడం అంటే ప్రజలను మోసగించడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కె.ధనలక్ష్మి మాట్లాడుతూ చిరుద్యోగులైన అంగన్‌వాడీలు, ఆశాలు, ఐకెపి, విఒఎ, మధ్యాహ్న భోజనం వంటి పథకాల్లో పనిచేస్తున్న కార్మికులను తొలగించేందుకు అధికార పార్టీ నాయకులు రకరకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. చిరుద్యోగులకు మద్దతుగా ఉంటామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పి, అధికారంలోకి వచ్చాక అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం తగదన్నారు. అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా సిఐటియు పోరాడుతోందని తెలిపారు. తొలుత ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బొనిగల సుబ్బారావు, ప్రజానాట్య మండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్, రైతు సంఘం నాయకులు రామారావు, వెంకటరామయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఇతర ప్రజాసంఘాలు నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, తిరుమలరెడ్డి, కె.శరత్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సియుఇటి-యుజి ఫలితాలు వెల్లడి

న్యూఢిల్లీ : కామన్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సియుఇటి) - యుజి ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆదివారం ప్రకటించింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం కావడానికి మార్గం సుగమమైంది. జూన్ 30న ఈ ఫలితాలు వెల్లడి కావాల్సి ఉండగా, సమాధానాల్లో తప్పులు, పరీక్ష నిర్వహణలో లోపాల కారణంగా జాప్యం జరిగింది. ఈ ఏడాది మే నెలలో 15 సబ్జెక్టులకు పెన్-పేపర్ విధానంలోనూ, మిగిలిన 48 సబ్జెక్టులకు సిబిటి విధానంలోనూ పరీక్షలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా హైబ్రిడ్ మోడ్‌లో ఈ పరీక్ష జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న 261 కేంద్ర, రాష్ట్ర, డీమ్డ్, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో యుజి కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహించారు. సుమారు 13.4 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆరు రాష్ట్రాల్లో అభ్యర్థులు ఎంపిక చేసుకోని భాషలో ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ నెల 7న తాత్కాలిక కీని విడుదల చేశారు. కొన్ని ప్రశ్నలు, సమాధానాలు తప్పుగా ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులను పరిశీలించిన తరువాత వెయ్యి కంటే ఎక్కువ మంది అభ్యర్థులకు ఈ నెల 19న మరోసారి పరీక్షను నిర్వహించారు.

అతి సంపన్నులపై అధిక పన్ను

- జి20 ఆర్థిక మంత్రుల సమావేశంలో అంగీకారం

రియో డి జెనీరో : అతి సంపన్నులపై అధిక పన్ను విధించే దిశగా కృషి చేయాలని జి 20 దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో అంగీకరించారు. ఈ విషయాన్ని సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు. బ్రెజిల్‌లోని రియో డి జెనీరో రెండు రోజుల పాటు ఈ సమావేశం జరిగింది. అతి సంపన్నులపై ఎంత పన్ను విధించాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదు. అతి ధనవంతులపై కనీసం 2 శాతం పన్ను విధించాలని బ్రెజిల్ ప్రతిపాదించింది. అధిక పన్ను విధించాలనే ప్రతిపాదనకు ఫ్రాన్స్, స్పెయిన్. దక్షిణాఫ్రికా మద్దతు ఇవ్వగా, అమెరికా, జర్మనీ వ్యతిరేకించాయి. బ్రెజిల్‌లోనే నవంబర్ 18, 19 తేదీల్లో జరిగే జి20 దేశాధ్యక్షుల సదస్సుకు సన్నాహకంగా ఈ మంత్రుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రపంచంలోని అత్యంత సంపన్నులు ఇప్పుడు కేవలం 0.3 శాతం మాత్రమే పన్నులు చెల్లిస్తున్నారని బ్రెజిల్‌చే నియమించబడిన గాబ్రియేల్ జుక్‌మాన్ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోని 3,000 మంది అతి సంపన్నులపై 2 శాతం పన్ను విధించినట్లయితే, సంవత్సరానికి 200 బిలియన్ డాలర్ల నుంచి 250 బిలియన్ డాలర్ల వరకూ సేకరించవచ్చునని తెలిపింది.

ప్రశాంతంగా వెనిజులా ఎన్నికలు

- ముందు రోజు రాత్రి నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద నిరీక్షణ

కారకస్: అంతర్జాతీయ పరిశీలకుల పర్యవేక్షణలో వెనిజులా అధ్యక్ష ఎన్నికలు ఆదివారం స్వేచ్ఛగా, న్యాయంగా జరిగాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఉదయం 6 గంటల నుంచి 12 గంటలపాటు పోలింగ్ నిరాఘాటంగా సాగింది. ఓటింగ్ మెషిన్లు మొరాయించడం కానీ, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు కానీ సమాచారం లేదని ఆ దేశ ఎన్నికల సంఘం అధ్యక్షుడు ఎల్విస్ అమోరసో తెలిపారు. 2.1 కోట్ల మంది అర్హులైన ఓటర్ల కోసం దేశ వ్యాపితంగా 15,767 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దయెత్తున బారులు తీరారు. కొందరైతే శనివారం రాత్రి నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద నిరీక్షించారు. అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌తో కలసి కారకస్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మదురో మూడవ సారి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు. 25 ఏళ్ల సోషలిస్టు పాలనను కూలదోసేందుకు పశ్చిమ దేశాలు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాయి. ఈ ఎన్నికల్లో పది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నప్పటికీ ప్రధాన పోటీ మదురో, మితవాద పార్టీకి చెందిన 74 ఏళ్ల వృద్ధ నేత ఎడ్మండో గొంజాలెజ్ మధ్యే ఉంది. మదురో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు, వాటి ఆధ్వర్యంలోని మీడియా బాకాలు ఒక పథకం ప్రకారం అసత్య ప్రచారం సాగిస్తున్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరిగితే గొంజాలెజే గెలుస్తాడనేది ఈ ప్రచారంలో భాగమే. నిజానికి గొంజాలెజ్ బూజుపట్టిన నిరంకుశ కులీన వర్గాల ప్రతినిధి. అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తుగా పేరొందాడు. మదురో లెఫ్ట్ పార్టీలు, సంస్థలతో కూడిన కూటమి గ్రేట్ పేట్రియాటిక్ పోల్ తరపున పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల బరిలో మరో ఎనిమిది మంది అభ్యర్థులు నిలిచారు. వారిలో ఎవాంజిల్ పాస్టర్ జేవియర్ బెర్టూచి, కమెడియన్ బెంజిమిన్ రూసో, మాజీ మేయర్లు డేనియల్ సెబాలో, క్లాడియా ఫెర్మిడ్, మాజీ కౌన్సిల్ సభ్యులు ఆంటోనియా ఎకాలి, శాసనకర్తలు లూయిస్ మార్టినెజ్, జోస్ బ్రిటా, ఎన్నికల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిక్ మార్కెజ్ ఉన్నారు. ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్ల కోసం 3,88,000 మంది బొలివేరియన్ జాతీయ సాయుధ గార్డులు, రాష్ట్రాల పోలీస్ సిబ్బందిని నియమించారు.

అథ్లెట్లను ఉత్సాహపరచండి

- మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ 'పారిస్ ఒలింపిక్స్'లో ఆడేందుకు వెళ్లిన అథ్లెట్లను ప్రజలంతా ఉత్సాహపరచాలని, అథ్లెట్లకు శుభాకాంక్షలు చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోరారు. ప్రధాని తన రేడియో షో 'మన్ కీ బాత్' 112వ ఎపిసోడ్‌లో ఆదివారం మాట్లాడారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గత ఏడాది మాదిరిగానే 'హర్ ఘర్ తిరంగా' ప్రచారాన్ని పునఃప్రారంభించాలని, త్రివర్ణ పతాకంతో ఉన్న తమ సెల్ఫీలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇటీవల యునెస్కో వరల్డ్ హెరిటేజ్ ప్రదేశంగా గుర్తింపు పొందిన అస్సాంలోని 'చరైడియో మైదాం' గురించి ప్రధాని మోడీ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ప్రదేశాన్ని తమ భవిష్యత్తు పర్యటన షెడ్యూల్‌లో ప్లాన్ చేసుకోవాలని ప్రజలను కోరారు. మరోవైపు అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో పాల్గొన్న వారితో ప్రధాన మంత్రి మాట్లాడారు. 'ఇంటర్నేషనల్ మేథమెటిక్స్ ఒలింపియాడ్‌లో వంద కంటే ఎక్కువ దేశాల నుంచి యువకులు పాల్గొంటారు. మన జట్టు విజయవంతంగా తొలి ఐదు స్థానాల్లో నిలిచింది' అని మోడీ ప్రశంసించారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఈ విద్యార్థుల పేర్లు పూణేకు చెందిన ఆదిత్య వెంకట్ గణేష్, సిద్ధార్థ్ చోప్రా, ఢిల్లీకి చెందిన అర్జున్ గుప్తా, గ్రేటర్ నోయిడాకు చెందిన కనవ్ తల్వార్, ముంబాయికి చెందిన రుషీల్ మాథుర్, గౌహతికి చెందిన ఆనందో భాదురిలను ప్రధాని మోడీ ప్రస్తావించారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు

- ప్రాంతీయ యుద్ధంగా మార్చొద్దు
- నెతన్యాహును హెచ్చరించిన ఈజిప్టు
- గోలన్ హైట్స్‌పై దాడితో సంబంధం లేదన్న హిజ్బుల్లా

బీరుట్: ఇజ్రాయిల్ తన దురాక్రమణ పూరిత దాడులను పశ్చిమాసియాలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తోంది. పాలస్తీనాను నాశనం చేసింది. ఇప్పుడు లెబనాన్‌పై పడింది. శనివారం గోలన్ హైట్స్‌లో 12 మంది మరణానికి కారణమైన రాకెట్ దాడికి హిజ్బుల్లాలను నిందిస్తూ దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణులతో విరుచుకుపడింది. మరో వైపు ఆ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని హిజ్బుల్లా సంస్థ స్పష్టం చేసింది .గాజాలోను, లెబనాన్‌లోను ఇజ్రాయిల్ గత 24 గంటల్లో సాగించిన దాష్టీకాలకు 66 మంది చనిపోయినట్లు గాజా పౌర రక్షణ విభాగం తెలిపింది.కొత్త భౌగోళిక ప్రాంతాలకు ఇజ్రాయిల్ దాడులను విస్తరిస్తుండడంతో ఇది ప్రాంతీయ యుద్ధానికి దారితీసే ప్రమాదముందని ఈజిప్టు విదేశాంగ శాఖ సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టింది. గాజాలో కాల్పులు విరమిం చాలని, అక్కడ నెలకొన్న అమానవీయ పరిస్థితులపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని కోరింది. గోలన్ హైట్స్ ప్రాంతాన్ని ఇజ్రాయిల్ 1967లో ఆరు రోజుల యుద్ధంలో సిరియా నుంచి ఆక్రమించుకుంది. ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం గోలన్ హైట్స్ ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంగానే ఉంది. ఈ ప్రాంతంలో అసలు అరబ్బులను మూలకు నెట్టేసి ఇజ్రాయిల్ యథేచ్ఛగా ఇజ్రాయిలీ నివాస కాలనీలను నిర్మించింది.

పాఠశాలపై బాంబుదాడి: 50కి చేరిన మృతుల సంఖ్య

సెంట్రల్ గాజాలో ఓ పాఠశాలపై ఇజ్రాయిల్ శనివారం జరిపిన బాంబుదాడిలో మృతుల సంఖ్య 50కి చేరింది. ఇల్లు సురక్షితం కాదని, ఐరాస సహాయక శిబిరాల్లో పాలస్తీనీయులు తలదాచుకుంటున్నారు. వాటిపైనా ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరుపుతోంది. పాఠశాలల్లో తలదాచుకుందామంటే వాటినీ వదిలిపెట్టడం లేదు. శనివారం ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడిలో పాఠశాల అంతర్ గోడలు కూలిపోయి పలువురు పిల్లలు చనిపోయారు. అంబులెన్సులు అందు బాటులో లేవు. దీంతో దుప్పట్లలో చుట్టి పిల్లల మృతదేహాలను తరలిస్తున్నారు. పాఠశాలపై దాడిని పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ప్రతినిధి ఖండించారు.

ఇటలీలో చర్చలు

గాజాలో సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఇటలీలో ఈజిప్టు, ఖతార్, అమెరికా తదితర దేశాల ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. కాల్పుల విరమణపై తమకు ఆసక్తి లేదని ఇజ్రాయిల్ పేర్కొంది.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి: ఎన్‌ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలపై సిఎం చంద్రబాబు దృష్టి సారించాలని ఎపి పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కోరింది. ఆదివారం ఎన్‌ఎంయు రాష్ట్ర కార్యవర్గ సమావేశం గూగుల్ మీట్ ద్వారా జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌ఎంయు రాష్ట్ర అధ్యక్షులు పివి రమణారెడ్డి, కార్యదర్శి వై శ్రీనివాసరావు మాట్లాడారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. టిడిపి ప్రభుత్వం గతంలో ఉద్యోగుల క్రమశిక్షణ చర్యల మీద కమిటీ వేసి రూపొందించిన మార్గదర్శకాలను అమలు చేయాలని కోరారు.

ప్రతిపక్ష ఎంపిలకు బెదిరింపులు : స్పీకర్‌కు గొగోయ్ లేఖ

న్యూఢిల్లీ : పార్లమెంట్ సాక్షిగా ప్రతిపక్ష ఎంపిలపై బెదిరింపులకు పాల్పడ్డ మంత్రులపై చర్యలు తీసుకోవాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ ఉప నాయకులు గౌరవ్ గొగోయ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాసారు. ఈ నెల 26న హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హూడాను బెదిరిస్తూ కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడారని విమర్శించారు. ఈ నెల 25న సోనియా గాంధీని ఉద్దేశించి మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని గుర్తు చేశారు. ఈ నెల 25న 'మతపరమైన భాష'ను ఉపయోగిస్తూ బిజెపి ఎంపి నిషికాంద్ దూబే ప్రసంగం చేశారని తెలిపారు.

రచయితల బకాయిలు ఇప్పించండి

- నారా లోకేష్‌కు సాహితీ స్రవంతి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీలలో పెట్టేందుకు రచయితల నుండి గ్రంథాలయ సంస్థ కొనుగోలు చేసిన పుస్తకాలకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని సాహితీ స్రవంతి కోరింది. ఈ మేరకు మానవవనరులశాఖ మంత్రి నారా లోకేష్‌కు సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యరంజన్ మెయిల్ ద్వారా ఆదివారం వినతిపత్రం పంపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల గ్రంథాలయ సంస్థలు రచయితల నుండి తక్కువ ధరకు పుస్తకాలను కొనుగోలు చేసిందని తెలిపారు. ఏళ్ళు గడుస్తున్నా రచయితలకు మాత్రం చెల్లింపులు జరగలేదన్నారు. రచయి తలకు సంబంధించిన బకాయిలను తక్షణం ఇప్పించాలని కోరారు.

IN THE COURT OF THE SMALL CAUSES COURT AT BENGALURU
(SCCH No. 21)
S.C. No. 15116/2024
Plaintiff : M/s. Jaideep Fabrics, No. 45, M.M. Lane, Nagarthpet, Bengaluru-560002.
Rep. by Prop. Deepchand Jain
V/s
Defendant : M/s. Devigrand, 5/1, Brodapet, Guntur .A.P.
Rep. By. Prop. SRINIVASA RAO Grandhi.
SUMMONS TO DEFENDANT BY WAY OF PAPER PUBLICATION
Whereas Plaintiff has instituted the about suit against you for recovery of Sum of Rs. 125000.00 including interest 24% P.A. You are hereby summoned to appear before commercial courts CCH No. 83 in person at 11 'o clock or by pleader on 14.08.2024 to answer the same. failing which the suit will be disposed exparte.
Given under my hand and seal of the court on this 25.07.2024.
By Order of the Court, Sheristedar, Court of Small Causes, Bangalore.
L. ASHOK KUMAR, Advocate
No. 11, Ranganatha Market, J.M. Road, Bengaluru-560002.
Mob : 9886098208

కోచింగ్ సెంటర్‌లో వరద

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రతిపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్ ఎదుట విద్యార్థులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు మరణించిన గదిని నిర్వాహకులు ప్లాన్‌లో స్టోర్ రూమ్‌గా పేర్కొన్నా, ఆ గదిని లైబ్రరీగా ఉపయోగిస్తున్నట్లు ఢిల్లీ మున్సిపల్ అధికారులు గుర్తించారు. వరదల సమయంలో ఈ గదిలో సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఈ ఘటనతో నగరంలో మిగిలిన కోచింగ్ సెంటర్లలో కూడా తనిఖీలు ప్రారంభించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని అధికారులు ఆదివారం వెల్లడించారు. ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లో అక్రమంగా లైబ్రరీ నిర్వహిస్తున్నారని తెలిపారు. బేస్‌మెంట్‌లో లైబ్రరీ లేదా ఎలాంటి ఏ ఇతర వాణిజ్య కార్యకలాపాలకు అనుమతి లేదని చెప్పారు. మూడు అంతస్తుల కోచింగ్ సెంటర్, దాని బిల్డింగ్ ప్లాన్‌కు 2021లో అనుమతిచ్చినట్లు తెలిపారు. సహాయక కార్యక్రమాలకు అనేక ఇబ్బందులు ఎదురైనట్లు అధికారులు వివరించారు. ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం గురించి తమకు స్థానిక మేజిస్ట్రేట్ నుంచి కాల్ వచ్చినట్లు ఢిల్లీ అగ్నిమాపక అధికారి అతుల్ గార్గ్ తెలిపారు. ఇది అగ్ని ప్రమాదానికి సంబంధించిన సంఘటన కాకపోయినా, మానవతా దృక్పథంతో ఐదు ఫైర్ ఇంజిన్లతో అక్కడకు చేరుకున్నామని తెలిపారు. బేస్‌మెంట్ నుంచి నీటిని బయటకు పంపడమే పెద్ద సవాల్‌గా నిలిచిందని అన్నారు. మా యంత్రాలతో నీటిని బయటకు పంపుతున్నా రోడ్లపై ఉన్న నీరు మళ్లీ లోపలకి వస్తోందని చెప్పారు. సుమారు ఏడుగంటపాటు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ విద్యార్థిని సోని తండ్రి విజయ్ కుమార్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు ఫోన్ చేసి పరామర్శించారు.

ఎఫ్ఐఆర్ నమోదు

ఈ ప్రమాదంపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విచారణ కోసం పలు బృందాలను ఏర్పాటు చేశారు. ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను ఢిల్లీ పోలీసులు చేశారు. వీరిపై హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్లు 105, 106(1), 115(2) కింద ఈ కేసు నమోదైంది.

ఐఎఎస్ స్టడీ సర్కిల్ వద్ద విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ, సిపిఎం నేతలు

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ఆందోళన పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రమాదానికి కోచింగ్ సెంటర్ యాజమాన్యం బాధ్యత వహించాలని, భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కోచింగ్ సెంటర్ ఎదుట భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. యాజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు. ముఖర్జీనగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని చెప్పారు. గతవారం పటేల్ నగర్‌లో రోడ్డుపై వర్షపు నీటి వల్ల విద్యుత్ షాక్‌కు గురై ఒక విద్యార్థి మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్లలో ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేవని విమర్శించారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థులను పోలీసులు చెదరగొట్టారు. పలువురిని అదుపులోకి తీసుకుని, బస్సులో తరలించారు. ఈ ఘటనను నిరసిస్తూ కరోల్‌బాగ్ మెట్రో స్టేషన్ వద్ద ఆందోళన చేసిన విద్యార్థులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

సంస్థల బాధ్యతారాహిత్యమే ప్రధాన కారణం : రాహుల్ గాంధీ

భవన నిర్మాణ ప్రణాళికలో లోపాలు, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని రాహుల్‌గాంధీ విమర్శించారు. 'సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు.

దోషులపై తక్షణమే చర్యలు : ఎస్ఎఫ్ఐ, సిపిఎం ఎంపిల డిమాండ్

ఢిల్లీలో రావు ఐఎఎస్ స్టడీ సర్కిల్ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, సిపిఎం ఎంపిలు డిమాండ్ చేశారు. రావు ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లో వరదల కారణంగా పాత రాజేంద్ర నగర్‌లో ముగ్గురు యుపిఎస్‌సి ఆశావహుల మరణంపై ఎస్ఎఫ్ఐ, సిపిఎం ఎంపిలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎంపి వి శివదాసన్, లోక్‌సభ ఎంపి కె రాధాకృష్ణన్‌తోపాటు ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి విపి సాను, మయూక్ బిశ్వాస్, నితీష్ నారాయణన్ (ఉపాధ్యక్షులు), ఐషే ఘోష్ (కేంద్ర కార్యవర్గ సభ్యులు)తో కూడిన ప్రతినిధి బృందం శనివారం అర్ధరాత్రి నుంచి ఆందోళన చేస్తున్న విద్యార్థులతో సమావేశమైంది. విద్యార్థుల మృతదేహాన్ని పెట్టిన ఆర్ఎంఎల్ ఆస్పత్రిని సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో, బంధువులతో మాట్లాడారు. పరీక్షల కేంద్రీకరణ కారణంగా కోచింగ్ పేరిట వ్యాపారం చేస్తున్నందు వల్లే ముగ్గురు విద్యార్థులూ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. అధికారులు, ప్రైవేట్ సంస్థల నిర్లక్ష్య వైఖరిని మరోసారి ప్రదర్శిస్తూ, ఈ ఇన్‌స్టిట్యూట్ బేస్‌మెంట్ లైబ్రరీలో ఇరుక్కుని ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. భారీ వర్షాల తరువాత అదే ప్రాంతంలో మరో విద్యార్థి విద్యుదాఘాతానికి గురైన కొద్ది రోజులకే ఈ ఘటన చోటు చేసుకుందని అన్నారు. జెఎన్‌యులో పిహెచ్‌డి చదువుతున్న కేరళకు చెందిన ఓ విద్యార్థి కూడా ఈ ఘటనతో మరణించారు. విద్యారంగానికి జరిగిన తీరని నష్టం గురించి ఎస్ఎఫ్ఐ పదేపదే ప్రభుత్వాన్ని హెచ్చరించిందని, ఈ షాకింగ్ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని నేతలు డిమాండ్ చేశారు. త్వరితగతిన విచారణ జరిపి, ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని కోరారు.

POWERGRID

ప్రకటన

1. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టర్మ్స్ & కండీషన్ ఆఫ్ టారిఫ్ రెగ్యులేషన్స్) 2019తో చదువబడే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (కండక్ట్ ఆఫ్ బిజినెస్) రెగ్యులేషన్స్, 2023 యొక్క రెగ్యులేషన్ 15(1)(ఎ) మరియు రెగ్యులేషన్ 23 క్రింద మరియు ఎలక్ట్రిసిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 79(1)(డి)తో చదువబడే సెక్షన్ 62 క్రింద సదరన్ రీజియన్ లో **" 2×500 మెగావాట్స్ నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ టిఎస్-1(రీప్లేస్‌మెంట్) (ఎన్ఎన్‌టిపిఎస్) నుండి ఇంధనం వినియోగించుట కొరకు ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ "** పరిధిలోని ఆస్తి కొరకు ట్రాన్స్‌మిషన్ టారిఫ్ నిర్ధారించుట కొరకు పిటీషన్.
2. పై పేర్కొన్న ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ యొక్క లబ్ధిదారులు: (ఎ) టాన్‌జెడ్కో, (బి) టిఎస్ఎన్‌పిడిసిఎల్, (సి)కెఎస్ఇబి, (డి) టిఎస్ఎస్‌పిడిసిఎల్, (ఇ) ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఆఫ్ గోవా, (ఎఫ్) ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ ఆఫ్ పాండిచ్చేరి, (జి) ఎపిఇడిసిఎల్, (హెచ్) ఎపిఎస్‌పిడిసిఎల్, (ఐ) సిఇఎస్‌సి, (జె) మెస్కాం, (కె) బెస్కాం, (ఐ) జెస్కాం, (ఎం) హెస్కాం, (ఎన్) ఎపిసిపిడిసిఎల్ & (ఒ) టన్‌ట్రాన్స్‌కో.
3. టారిఫ్ వివరాలు:

అసెట్ పేరు	ఎన్ఎన్‌టిపిఎస్ స్విచ్‌యార్డ్-అరియలూర్ (విల్లుపురం) 400 కెవి డి/సి లైన్ నిలిపివేయుట కొరకు అరియలూర్ ఎస్ఎస్ (టన్‌ట్రాన్స్‌కొ) వద్ద 400 కెవి లైన్ బేయ్స్ ల 2నం.లు
షెడ్యూలు డోకో (ఎఫ్ఆర్)	11.07.2019
డోకో (వాస్తవ)	10.02.2024
ఆర్‌సిఇ ఆమోదిత విలువ	3341.30
పూర్తిచేయు అంచనా విలువ **(రూ. లక్షల్లో)**	4208.81
సం॥నికి టారిఫ్ **(రూ. లక్షల్లో)**	
2023-24 (ప్రో-రాటా)	112.31

4. టారిఫ్ నిర్ధారణ కొరకు చేసుకొన్న దరఖాస్తు యొక్క ఒక కాపీని దరఖాస్తుదారు వెబ్‌సైట్ పై **www.powergrid.in.** వద్ద పోస్టుచేయబడినది.
5. లబ్దిదారులతోసహా ఏదేని వ్యక్తిచేత దాఖలుచేయబడు దరఖాస్తులో కలిగియున్న టారిఫ్ నిర్ధారణ కొరకు ఏవేని ప్రతిపాదనలపై సలహాలు & అభ్యంతరాలను, ఈ నోటీసు ప్రచురిత 30 రోజుల్లోగా దరఖాస్తుదారునికి దాని కార్పొరేట్ ఆఫీసు చిరునామా వద్ద ఒక కాపీతో, సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ & 8వ అంతస్తులు, టవర్-బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజి నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క వేరే వద్ద కలిగియున్న ఆఫీసు యొక్క ఇతర చిరునామాకు) దాఖలుచేయవచ్చును.

ప్రదేశం: గురుగ్రామ్
తేది: 23.07.2024

సం/-
జిజిఎం (కమర్షియల్/ఆర్‌సి)

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
కార్పొరేట్ ఆఫీసు: సౌదామిని, ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగ్రామ్-122001 (హర్యాన), టెలి: 0124-2571700-719.
రిజిస్టర్డు ఆఫీసు: బి-9, ఖుతబ్ ఇనిస్టిట్యూషనల్ ఏరియా, కట్వారియా సరాయి, న్యూఢిల్లీ-110016. టెలి: 011-26560112, 26560121.
www.powergrid.in, CIN : L40101DL1989GOI038121
ఒక మహారత్న పిఎస్‌యు

PG/CC/Notice-26/Advt-40/2024-25 airads

మీకోసం

టమాటాలను వంటలో ఉపయోగించే ముందు ఐదారు నిమిషాల పాటు వేడినీటిలో ఉంచితే కూర చాలా రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

ఏమీ లేనప్పుడు ఓపిక, అన్నీ ఉన్నప్పుడు ప్రవర్తన.. మనిషి వ్యక్తిత్వాన్ని పెంచుతాయి.

JEEVANA జీవన the family

కుక్క తగువు

ప్రార్థన అనంతరం పిల్లలంతా తరగతి గదిలోకి వెళ్ళారు. తరగతి ఉపాధ్యాయురాలు మంజరి వెళ్ళి పిల్లలకు హాజరు వేశారు. ఒక్క క్షణం గడవక ముందే 'టీచర్ నా పెన్సిల్ వినోద్ తీసుకున్నాడు' అని ఫిర్యాదు చేసింది పల్లవి. 'నేను తీసుకోలేదు టీచర్, ఈ పెన్సిల్ నాకు బయట దొరికింది. కావాలంటే ప్రశాంత్‌ని అడగండి' అన్నాడు వినోద్.

'అవును టీచర్.. ఆ పెన్సిల్ వాడిదే కావాలంటే చూడండి.. పెన్సిల్ మీద చిన్న గీత ఉంటుంది' అన్నాడు ప్రశాంత్.

'టీచర్ నా పెన్సిల్ మీద కూడా చిన్న గీత ఉంది. ఆ పెన్సిల్ నాదే' అంది పల్లవి.

'ఆ పెన్సిల్ అరిగిపోయి, తరిగిపోయి చిన్న ముక్క ఉంది. దానికోసం తగువు ఎందుకు? వెళ్ళి కూర్చోండి' అన్నారు మంజరి టీచర్.

'టీచర్ నా పేపరు చరణ్ తీసుకున్నాడు' అని ఫిర్యాదు చేసింది చాందిని. 'కుక్క బొమ్మ ఉన్న ఈ కాగితం నాదే టీచర్... కావాలంటే రాజుని అడగండి' అన్నాడు చరణ్.

'అబ్బబ్బ ఈ కుక్క తగువులు ఆపండి. ఎప్పుడూ చాడీలు చెప్పుకోవడమేనా? నేర్చుకోవడం ఏమైనా ఉందా' అని గట్టిగా అరచి మందలించడంతో తరగతి అంతా నిశ్శబ్దం ఆవరించింది.

ఇలా ఏడు పీరియడ్లు గడిచాయి. సాయంత్రం ఆఖరి పీరియడ్‌లో మళ్ళీ మంజరి టీచర్ ఆ తరగతికి వెళ్ళారు. పిల్లలంతా ఆమె చుట్టూ చేరి 'మేడం 'కుక్క తగువు' అంటే ఏమిటో చెప్పండి?' అన్నారు.

'అదా, మీ సందేహం. పనికిరాదని, అరిగిపోయిందని ఎవరో పారేసిన పెన్సిల్ గురించి, రోడ్డు మీద దొరికిన చిత్తు కాగితం గురించి మీరు గొడవలాడుకున్నారు. అందుకే అలా అన్నాను. అటువైపు చూస్తే మీకే అర్థమవుతుంది' అని క్రీడా మైదానం వైపు చూడమని పిల్లలకు చెప్పారు టీచర్.

మైదానంలో రెండు కుక్కలు పాత చెప్పు కోసం పరుగులు తీస్తున్నాయి. ఒకదాని నుంచి ఇంకొకటి లాక్కొంటున్నాయి. పనికి రాని చెప్పు కోసం గొడవలాడుకుంటున్నాయి. తీరా చూస్తే ఆ చెప్పు వాటికి ఎందుకూ ఉపయోగపడదు. కాసేపట్లో ఆ చెప్పుని రెండు కుక్కలూ వదిలేసి ఆ గొడవని మరిచిపోయి చెట్టు నీడన హాయిగా కూర్చున్నాయి.

"చూసారా పిల్లలూ, ప్రాధాన్యత లేని, అవసరం లేని వస్తువుల కోసం తగవులాడుకునే సందర్భంలో కుక్క తగువు అనే జాతీయం వాడుకలోకి వచ్చింది. ఇది చూశాక, మీక్కూడా అర్థమైంది కదా?' అడిగారు మంజరి టీచర్. 'ఓ అర్థమయ్యింది' అన్నారు పిల్లలు ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని నవ్వుకుంటూ.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.



లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మలో గ్రహాలను అంకెలుగా గణించి లెక్క చేశాం. మిగిలినవి మీరు చేయండి!

నేను గీసిన బొమ్మ

కె. సృజన్,
8వ తరగతి,
రాంపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విద్యా వైద్య రంగాల్లో 'మానవ సేవ'

'సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడవోయ్' అన్న మహాకవి గురజాడ మాటల స్ఫూర్తితో విద్యా వైద్యరంగాల్లో అవసరమైనవారికి సేవలు అందిస్తున్నారు వంగర సురేష్‌కుమార్. యువతకు ఉద్యోగావకాశాలను మెరుగుపర్చే శిక్షణ ఇవ్వడం; అవసరమైన పేదలకు వైద్య సేవలు అందించటం తన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నారు. గత 24 సంవత్సరాలుగా 'మానవసేవ' కొనసాగుతోంది.

గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన వంగర నాగేశ్వరరావు, సత్యవతిల కుమారుడు సురేష్‌కుమార్. తండ్రి వ్యవసాయం చేస్తూ, చదివించటంతో సురేష్ ఇంజనీరింగ్ పూర్తిచేసి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. ఆయన సతీమణి లత కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగే. ఆయన తండ్రి కూడా సేవాభావంతోనే ఉండేవారు. విద్య, వైద్యం విషయాల్లో సాటి వారికి సహాయం అందిస్తూ ఉండేవారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సురేష్‌కుమార్ భార్యా పిల్లల సహకారంతో 'మానవసేవ' పేరిట కార్యక్రమాలు చేపడుతున్నారు. మొదట్లో ఒకరిద్దరు డాక్టర్లను కలిసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా వారు అంగీకరించారు. అప్పటినుంచి కొంతమంది వైద్యుల తోడ్పాటుతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండుచోట్లా 1000 వరకూ ఉచిత వైత్యశిబిరాలు ఏర్పాటు చేసి, వేలాదిమందికి సేవలు, మందులూ అందించారు.

సామాజిక సేవ

హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో తన భార్య పిల్లలతో నివాసమంటున్న సురేష్‌కుమార్ ... తమ నెలవారీ సంపాదనలోనుంచి కొంత మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. దీనిని చూసిన స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు సహకారాన్ని అందిస్తుండటంతో– తమ సేవను విస్తృతం చేశారు. 2000 సంవత్సరంలో ఇద్దరితో ప్రారంభమైన మానవ సేవా సంస్థ ప్రస్తుతం 100 మందికిపైగా శాశ్వత సభ్యులతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలందిస్తోంది.

సురేష్ కుమార్ తన కాలేజీ రోజుల నుంచీ సామాజిక సేవలో ఉన్నారు. 1998లో మొదలైన ఆ ఒరవడిని కొనసాగిస్తూ... 2002లో 'మానవ సేవా సంస్థ'ను ఏర్పాటు చేశారు. మంగళగిరి, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలోని కార్యాలయాల ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ ఆంధ్రాలో 600, తెలంగాణాలో 400ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. 5000 మందికిపైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. 3500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 5000 మందికి పైగా ఉచిత విద్యను అందించారు. అల్లోపతి వైద్యంతో పాటు ఆయుర్వేదం, హోమియో వైద్యుల ద్వారా సేవలు అందిస్తున్నారు. దీనికి తన మిత్రుల నుంచి కూడా ప్రోత్సాహం అందుతోందని సురేష్ కుమార్ చెప్పారు.

పర్యావరణ పరిరక్షణలోనూ ...

పర్యావరణలో పరిరక్షణలో భాగంగా మానవ సేవా సంస్థ ఆధ్వర్యాన 200కుపైగా గ్రామాల్లో 20 వేలకుపైగా మొక్కలు నాటించారు. పాఠశాలలు, కళాశాలల్లో పర్యావరణంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. మానవాళికి తీవ్ర హాని కల్గించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీచేశారు. కొన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం జరిపారు. ఇంకా ట్రాఫిక్ నియమాలు పాటించాలనీ, హెల్మెట్ వినియోగం తదితర అంశాలపైన ప్లకార్డులతో ప్రదర్శనలు సైతం నిర్వహించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఫుడ్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. మరికొందరికి వేలాది రూపాయలు విలువ చేసే మందులను అందజేశారు. 50 వేల వరకూ మాస్కులను పంపిణీ చేశారు. 2000 మందికి ఆర్థిక సహాయం అందించారు.

ఉచితంగా సాఫ్ట్‌వేర్ శిక్షణ

"ఈ సమాజంలో మనం ఉన్నందుకు గానూ సమాజంలో ఉన్న తోటి అవసరార్థులకు వీలైనంత సహాయం అందించాలనేది తన తాపత్రయమని" సురేష్‌కుమార్ అంటున్నారు. డిగ్రీ చదివిన విద్యార్థుల కోసం ఉచితంగా సాప్ ఎస్‌డి సాఫ్ట్‌వేర్ కోర్సులో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 'ఏటా 5000 మంది విద్యార్థులకు ఈ శిక్షణ ఇస్తున్నాం. బయట ఈ కోర్సు చేయాలంటే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది. మేము ఉచితంగా నేర్పిస్తున్నాం. డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు. ఈ ఏడాది కొత్త బ్యాచ్ సెప్టెంబర్ 28న మొదలై 14 వారాల పాటు కొనసాగుతుంది. వివరాల కోసం మంగళగిరిలోని మా కార్యాలయంలో సంప్రదించవొచ్చు." అని ఆయన వివరించారు.

విద్య, వైద్యం, పర్యావరణ అవగాహన అంశాల్లో తనవంతుగా సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న సురేష్ కుమార్‌ని పలువురు అభినందిస్తున్నారు.

– యడవల్లి శ్రీనివాసరావు

పోషకాల గని.. సీతాఫలం

సీతాఫలం.. మధురమైన ఫలం. వర్షా శీతాకాలాల్లో విరివిగా లభించే మధుర ఫలాల్లో సీతాఫలం ఒకటి. దేశంలోని అనేక ప్రాంతాలతోపాటుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ పండ్లు విరివిగా లభిస్తాయి. సీతాఫలాన్ని రక రకలా పేర్లతో పిలుస్తుంటారు. కస్టర్డ్ ఆపిల్, షుగర్ ఆపిల్, స్వీట్ ఆపిల్, షరీఫా అని కూడా అంటారు. వృక్షశాస్త్రంలో సీతాఫలాన్ని 'అన్నోనా స్క్వామోసా'గా పిలుస్తారు. చూడటానికి నొక్కులు నొక్కులతో ఆకుపచ్చ రంగులో గుండ్రంగా ఉంటోంది. దీని లోపల నల్లని గింజలతో తెల్లగా ఉండే గుజ్జు ఎంతో మధురంగా ఉంటుంది. ఈ పండును తినడం వల్ల ఎన్నో అనారోగ్యాల్ని నయం చేస్తుంది. ఈ ఫలంలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు.. రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహకరిస్తాయి. కంటి ఆరోగ్యం మెరుగుదలకు దోహదపడుతుంది. ఈ పండులో కొవ్వులు, క్యాలరీలు చాలా తక్కువ. అధిక మొత్తంలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావన కలిగేలా చేస్తుంది. తద్వారా ఎక్కువ సమయం ఆహారం తీసుకోకుండా ఉండి క్రమంగా బరువు తగ్గచ్చు. సీతాఫలంలో ఉండే విటమిన్ బి6 కడుపుబ్బరం, అజీర్తి, అల్సర్లు వంటి సమస్యల నుంచి విముక్తి కలిగిస్తుంది. శరీరంలో మెగ్నీషియం లోపిస్తే గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మెగ్నీషియం నిండి ఉన్న సీతాఫలం ఆ సమస్యను నివారిస్తుంది. ఇక ఇందులో ఉండే ఇతర ఖనిజాలు, విటమిన్ 'సి' రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. పీసీఓఎస్ ఉన్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా అలసట, నీరసం, మూడ్ స్వింగ్స్, చికాకు వీటన్నింటికీ ఐరన్ విరుగుడుగా పనిచేస్తుంది. సీతాఫలంలో అది ఎక్కువగా లభిస్తుంది. సంతాన సాఫల్యతను సైతం పెంచుతుంది. ఈ పండులోని ఫైబర్– గర్భిణుల్లో మలబద్ధకాన్ని తగ్గించడంతో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు – వికారం, వాంతులు వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

ఏమంటే మస్తు .. లేకుంటే పస్తు ...

సినిమా కార్మికుల కష్టాలు

ఒక్క సినిమా రూపుదిద్దుకోవాలంటే కొన్ని వందల మంది శ్రమించాల్సివుంది. తెరముందు కనిపించేవారు కొందరైతే తెరవెనుక అహోరాత్రులు పరిశ్రమించే వారు గుర్తింపునకు నోచుకోనివారు మరికొందరు. వారంతా కలిసి కట్టుగా పనిచేస్తేనే మనం సినిమాను వెండితెరపై చూడొచ్చు. కానీ, వారందరికీ అన్ని రోజులూ పని దొరకదు. జూనియర్ ఆర్టిస్టులైనా, ఇతర పనులు చేసేవారైనా ఏ సినిమాకు ఆ సినిమాకు ఏ రోజుకు ఆరోజు ఎదురుచూపులే! పని వుంటే ఉపాధి దొరికినట్టు.. లేకుంటే లేనట్టు ..!

సినిమా కోసం కటిక పేదరికాన్ని అనుభవిస్తూ.. కన్నవారికి దూరంగా జీవిస్తూ ఉండే కళాకారులు ఎందరో ఉన్నారు. సినిమా ఫ్యాషన్‌తో పరిశ్రమలో ఉంటున్నా సక్సెస్ అయ్యే వారి సంఖ్య ఒక శాతం మాత్రమే. మిగతావారిది కన్నీటి గాథ. చేతిలో పని ఉండదు. జేబులో పది రూపాయలు ఉండవు. కడుపు కాలుతుంది. అయినా మైండ్‌లో ఉన్న సినిమా ప్రయత్నం ఫలిస్తే సక్సెస్ అయినట్లే. సక్సెస్ అయితే నిన్నటివరకూ టీ ఖర్చులకు డబ్బులు లేని వారు సైతం రూ. లక్షల్లో రెమ్యునరేషన్ పొందుతారు. 10 శాతం మంది చిన్నదో పెద్దదో వేషం దొరకబుచ్చుకొని, తమ కళాతపనను నెరవేర్చుకుంటారు. మిగిలిన 90 శాతం మంది ఛాన్సులు రాక... ఎదురు చూస్తూ ఉంటారు. గతంలో హైదరాబాదులోని కృష్ణానగరను జూనియర్ ఆర్టిస్టులు, కార్మికులు కొలువుండే చోటుగా చెప్పుకునే వారు. అక్కడ ఉండేవారిలో జూనియర్ ఆర్టిస్టులు, క్లీనర్లు, ప్రొడక్షన్ బాయ్స్, డ్రైవర్లు, లైట్ మ్యాన్, సెట్ బోయ్స్, ఆర్ట్ అసిస్టెంట్లు, ఫైటర్లు, డ్యాన్సర్లు.. మొత్తం 24 విభాగాల్లో పనిచేసే కార్మికులు ఉంటున్నారు. సినిమా తెరపై ప్రధానంగా కనిపించే క్యారెక్టర్ల సంఖ్య పదికి మించి ఉండదు. నేపథ్యంలో సహజత్వం కోసం వందలమంది జూనియర్ ఆర్టిస్టులు కనిపిస్తారు. షూటింగ్ సమయంలో టీ, కాఫీలు అందించడం నుంచి మేకప్ మ్యాన్‌ల వరకు తెరపై కనిపించని వందలమంది కార్మికులుంటారు. వీరంతా రోజువారీ వేతనంపై ఆధారపడి పనిచేసే కూలీలు. జూనియర్ ఆర్టిస్టులు ప్రతిరోజూ షూటింగులు జరిగే ప్రదేశాలకు తరలించబడుతుంటారు. చాలీచాలని వేతనాలతో, గంటల సమయం ప్రయాణాలతో ఇబ్బందులెదుర్కుంటున్నారు.



వెలుగు రేఖలు వికసించేనా?

మొదట్లో మద్రాస్‌లోని పాండీబజార్, వడపళని, టి.నగర్; హైదరాబాద్‌లో కృష్ణానగర్, ఇందిరానగర్, గణపతి కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ; ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా సినిమాల్లో పనిచేసే కార్మికులు ఉన్నారు. పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌ల పరిధిలో పనిచేసే కార్మికులు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల ప్రాంతాలకు చెందిన వారు సైతం ఉన్నారు. షూటింగ్‌లు ఉన్నప్పుడు వెళ్లటం, ఆ తర్వాత సొంత ప్రాంతాల్లో ఇతర పనుల్లో నిమగ్నమవుతుంటున్నారు.

ఏదైనా అయితే రక్షణ ఎలా?

టాలీవుడ్‌లోని సినిమా పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన ఆర్టిస్టులు, కార్మికుల కోసం పలు యూనియన్లు ఏర్పాటయ్యాయి. దర్శకులు, నిర్మాతలు, ఆర్టిస్టులతోపాటుగా డ్యాన్స్, ఫైట్‌మాస్టర్లు ఇలా రంగాల వారీగా యూనియన్లు ఏర్పాటయ్యాయి. ఏ విభాగానికి చెందిన వారు ఆయా విభాగాల్లో సభ్యత్వం పొందితే బీమా సదుపాయం ఏర్పాటు చేశారు. షూటింగ్ సమయంలో ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే బీమా పరిహారాన్ని అందిస్తారు. క్షతగాత్రునికి బీమా సొమ్ము సరిపోకపోతే సినిమా తీసే సదరు ప్రొడ్యూసర్ మిగతా మొత్తాన్ని భరిస్తారు. బీమా సొమ్మే సరిపోతే ప్రొడ్యూసర్ పట్టించుకోరు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల సినిమా కార్మికులు డిప్యూటీ సిఎం కె.పవన్‌కళ్యాణ్‌ను కలిసి తమ సంక్షేమం గురించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

చరిత్ర సృష్టించిన మను భాకర్

పారిస్ : మను భాకర్ (22) పతక చరిత్ర సృష్టించింది. విశ్వ క్రీడల్లో భారత్‌కు పతకం సాధించిన తొలి మహిళా షూటర్‌గా నిలిచింది. ఆదివారం నాడు పారిస్ 2024 ఒలింపిక్స్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం సాధించింది. శనివారం జరిగిన అర్హత రౌండ్‌లో మూడో స్థానంలో నిలిచిన మను భాకర్.. ఆదివారం జరిగిన ఫైనల్లో అద్భుత ప్రదర్శన చేసింది. తొలి దశలో (ఐదు రౌండ్లు) 50.4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. కాని, తర్వాతి దశలో ఆ స్థానాన్ని కోల్పోయింది. 221.7 పాయింట్లతో మను భాకర్ కాంస్య పతకం సాధించగా.. దక్షిణ కొరియాకు చెందిన షూటర్ యే జిన్ 243.2 పాయింట్లతో (ఒలింపిక్ రికార్డు) పసిడి పతకం సాధించగా.. కిమ్ యెజి 241.3 పాయింట్లతో రజత పతకం సొంతం చేసుకుంది. అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచిన మేజర్ వెరోనికా (హంగరీ) ఫైనల్లో తొలి రౌండ్లోనే పోటీ నుంచి నిష్క్రమించింది. విన్హ్ (వియత్నాం), లీ (చైనా), రాంక్జిన్ (చైనా), తర్హన్ (టర్కీ)లు టాప్–7లో నిలిచారు.

ఏకైక మహిళా షూటర్

ఒలింపిక్స్‌లో భారత షూటింగ్‌కు ఘనమైన రికార్డు ఉంది. 2004 ఏథేన్స్ ఒలింపిక్స్ నుంచి 2012 లండన్ ఒలింపిక్స్ వరకు భారత్ షూటింగ్‌లో పతకాలు సాధించింది. రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ 2004 ఏథేన్స్ ఒలింపిక్స్‌లో భారత్‌కు సిల్వర్ మెడల్ (డబుల్ ట్రాప్) సాధించాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో అభినవ్ బింద్రాకు ఏకంగా 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో పసిడి పతకం తీసుకొచ్చాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో గగన్ నారంగ్ (మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్), విజయ్ కుమార్ (మెన్స్ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్) వరుసగా సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. కాని ఆ తర్వాత వరుసగా 2016, 2020 ఒలింపిక్స్‌లో భారత్‌కు షూటింగ్‌లో పతకం దక్కలేదు. 12 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ మను భాకర్ పారిస్‌లో పతకం గురి పెట్టింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. గత 20 ఏళ్లలో ఒలింపిక్స్ షూటింగ్‌లో పతక రౌండ్‌కు చేరిన తొలి భారత మహిళా షూటర్‌గా నిలిచిన మను భాకర్.. తరువాత కొద్ది క్షణాల్లోనే పతకం సాధించిన ఏకైక షూటర్‌గా చరిత్ర పుటల్లో నిలిచింది.

శాయశక్తులూ ఒడ్డా

ఆఖరు క్షణం వరకు పతక రేసులో నిలిచేందుకు శాయశక్తులూ ఒడ్డాను. ఏ దశలోనూ కోల్పోకుండా నిబ్బరం కోల్పోకుండా లక్ష్యంపైనే గురిపెట్టాను. పతక పోరులో పోటీ నువ్వా.. నేనా అన్నట్టు సాగింది. 0.1 పాయింట్ వ్యత్యాసంతో సిల్వర్ మెడల్ చేజార్చుకున్నాను. కాంస్య పతకం సాధించి భారత్ గర్వపడేలా చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. 'టోక్యో ఒలింపిక్స్ అనంతరం ఎంతో నిరుత్సాహానికి గురయ్యాను. అయినా, బలంగా పుంజుకున్నాను. గతాన్ని గతంలోనే ఉండిపోని. పారిస్ ఒలింపిక్స్‌లో మెడల్ సాధించటం గర్వంగా ఉంది.

– మను భాకర్

సింధూ శుభారంభం

పారిస్ : భారత స్టార్ షట్లర్ పివి సింధు పారిస్ ఒలింపిక్స్‌ను విజయంతో ప్రారంభించింది. ఆదివారం తొలి మ్యాచ్‌లో మాల్దీవులకు చెందిన క్రీడాకారిణి అబ్దుల్ రజాక్‌పై అలవోకగా విజయం సాధించింది. సింధుకు రజాక్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. వరుస గేమ్‌ల్లో సింధు గెలిచింది. కేవలం 29 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌తో సింధు 21–9, 21–6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. గ్రూప్ స్టేజ్‌లో బుధవారం ఎస్తోనియా క్రీడాకారిణి క్రిస్టినా కూబాతో పివి సింధు తలపడనుంది.

రోయింగ్.. క్వార్టర్స్‌కు బాల్ రాజ్

రోయింగ్‌లోని రిపెచేజ్ విభాగంలో భారత అథ్లెట్ బాల్‌రాజ్ పన్వార్ సత్తా చాటాడు. రెండో రౌండ్‌లో అద్భుత ప్రదర్శనతో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాడు. మొనాకో అథ్లెట్ క్వింటిన్ ఆంటోగ్నెల్లి తొలి స్థానం సాధించగా.. రెండో స్థానంతో బాల్‌రాజ్ క్వార్టర్స్‌కు దూసుకుపోయాడు.

ఫైనల్‌కు దూసుకెళ్లిన రమిత

మహిళల 10 మీటర్ల రైఫిల్ షఉటింగ్ విభాగంలో భారత క్రీడాకారిణి రమిత ఫైనల్‌కు చేరుకుంది. మొత్తం 631.5 పాయింట్లు సాధించి 5వ స్థానంతో ఫైనల్‌కు దూసుకెళ్లింది.

టేబుల్ టెన్నిస్‌లో మిశ్రమ ఫలితాలు.. స్విమ్మింగ్‌లో నిరాశ

పారిస్ ఒలింపిక్స్‌లో టేబుల్ టెన్నిస్ విభాగంలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. మహిళల సింగిల్స్‌లో తెలుగమ్మాయి ఆకుల శ్రీజతో పాటు స్టార్ ప్లేయర్ మనిక బత్రా రౌండ్ ఆఫ్ 32కు దూసుకొచ్చారు. రౌండ్ ఆఫ్ 64లో మనిక 4–1 తేడాతో బ్రిటన్ క్రీడాకారిణి అన్నా హర్సీని ఓడించింది. శ్రీజ 4–0 తేడాతో క్రిస్టినా (స్వీడన్)ని మట్టికరిపించింది. మరోవైపు.. పురుషుల సింగిల్స్‌లో భారత్‌కు షాక్ తగిలింది. కెరీర్‌లో అయిదో ఒలింపిక్స్ ఆడుతున్న 41 ఏళ్ల శరత్ కమల్ రౌండ్ ఆఫ్ 64లోనే నిష్క్రమించాడు. శరత్ 2–4 తేడాతో డెని కొజుల్ (స్లోవేనియా) చేతిలో ఓటమి చవిచూశాడు. అయితే శరత్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ బరిలో ఉన్నాడు.

స్విమ్మింగ్‌లో ముగిసిన పోరాటం

స్విమ్మింగ్ పోటీల్లో భారత్ పోరాటం ముగిసింది. భారత తరఫున బరిలోకి శ్రీహరి నటరాజన్, దినిధి సెమీ ఫైనల్స్‌కు చేరుకోలేకపోయారు. పురుషుల 100మీ బ్యాక్‌స్ట్రోక్ హీట్–2లో 33వ స్థానంలో, దినిధి 200మీ ఫ్రీస్టైల్ హీట్–1లో 23వ స్థానంలో నిలిచారు. ఈ విభాగంలో టాప్–16లో నిలిచిన వారే ఫైనల్స్‌కు అర్హత సాధిస్తారు.

మహిళల ఆసియా కప్
విజేత శ్రీలంక

- ఫైనల్లో భారత్ ఓటమి

దంబుల్లా: మహిళల ఆసియా కప్‌లో శ్రీలంక క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివార ఫైనల్లో భారత్‌పై 8 వికెట్ల తేడాతో శ్రీలంక విజయం సాధించింది. దీంతో ఈ టోర్నిలో వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చి రికార్డు స్థాయిలో ఎనిమిదో సారి విజేతగా నిలవాలని చూసిన డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌కు నిరాశ తప్పలేదు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి ఎనిమిది బంతులు మిగిలుండగానే ఛేదించింది. చమరి ఆటపట్టు (61), హర్షిత సమర విక్రమ (69), కవిషా దిల్హారి (30) రాణించారు. భారత బ్యాటర్లలో ఓపెనర్ స్మృతి మంధాన (60 పరుగులు, 47 బంతుల్లో 10 ఫోర్లు) రాణించింది. జెమీమా రోడ్రిగ్స్ (29, 16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), రిచా ఘోష్ (23, 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. షఫాలీ వర్మ (16), ఉమా ఛెత్రి (9), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (11) నిరాశపర్చారు. శ్రీలంక బౌలర్లలో కవిషా 2, సచిని నిశంసల, చమరి ఆటపట్టు, ఉదేశిక ప్రబోధని ఒక్కో వికెట్ పడగొట్టారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68